ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

## OFFICIAL REPORT

గురువారము, ఫిబ్రవరి 23, 2006

12 వ శా. స. VI స. వాల్యూం -- II నంబరు --1

శక సంవత్సరము - 1927, ఫాల్గుణం - 4

## THURSDAY, THE 23rd FEBRUARY, 2006

**12 L.A. VI S. VOL-- II No. - 1**

**4 - Phalgun , 1927 - S.E.**

#

*శాసనసభ సచివాలయము*

*పబ్లిక్ గార్డెన్స్*

హైదరాబాదు - 500 004.


**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ కె. ఆర్. సురేష్‌రెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ యు . పురుషోత్తమ రెడ్డి<br>శ్రీ బి. వేదవ్యాస్<br>డా.(శ్రీమతి) కుతూహలమ్మ<br>శ్రీ నాదెండ్ల మనోహర్<br>శ్రీ డి. నరేంద్ర కుమార్<br>శ్రీ ఎ. గోవింద నాయక్ |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ ఎస్. వెంకటేష్<br>శ్రీ ఎస్. రాజ సదారామ్<br>శ్రీ యు. జగదీశ్వర్<br>శ్రీ ఎన్. అంజయ్య |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ డి.శివరావు<br>శ్రీ ఎం. పాండురంగాచార్య<br>శ్రీ ఎం.వి.వి.సత్యానందం<br>శ్రీ పి. సీతారాములు<br>శ్రీ కె.ఎ.నర్సింహరాజు<br>శ్రీ డి. నర్సింహులు<br>శ్రీ పి. సత్యనారాయణ<br>శ్రీ కె. తులసీరాం<br>శ్రీ డి. సత్యనారాయణ<br>శ్రీ ఎ. రామిరెడ్డి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీమతి వి. గిరిజా సుందరి |

--------

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
అధికార నివేదిక

( పన్నెండవ శాసనసభ)
( ఆరవ సమావేశము : ఏడవరోజు )
గురువారము, ఫిబ్రవరి **23, 2006**
సభ ఉ. గం. **8.30** లకు ప్రారంభమైనది
( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )

----------

## విషయ సూచిక

**1.** సభా కార్యక్రమము

వాయిదా తీర్మానముల గురించి

**2.** నక్షత్రపుగుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు(అనుబంధము -1)

**3.** ప్రకటన

శాసనసభ్యులు శ్రీ తోట నరసింహం అరెస్ట్ మరియు విడుదల గురించి

**4.** సభా సమక్షంలో ఉంచిన పత్రముల

**5.** సభా కార్యక్రమము

**6.** వివరణ

వ్యవసాయరంగానికి విద్యుచ్ఛక్తి సరఫరా గురించి

--------

## సభా కార్యక్రమము

### వాయిదా తీర్మానముల గురించి

MR. SPEAKER: The Adjournment Motion given notice of by Dr. G. Vijaya Rama Rao garu and others regarding continuance of Urban Land Ceiling Law to the advantage of well to do people and giving scope for corruption is disallowed.

The Adjournment Motion given notice of by Sri Nomula Narasimhaiah garu and others regarding implementation of Girglani Commission Report on GO Ms. No. 610 for the removal of regional disparities and to safeguard integrity of the State is disallowed.

The Adjournment Motion given notice of by Sri Chada Venkat Reddy garu and others regarding implementation of Girglani Commission Report on GO Ms. No. 610 for the removal of regional disparities is disallowed.

The Adjournment Motion given notice of by Sri G. Kishan Reddy garu regarding discrimination of the State in release of funds, sanction of irrigation projects and reduction in the quota of Kerosene and Cooking Gas by the Central Government is disallowed.

The Adjournment Motion given notice of by Sri Komireddi Ramulu garu regarding increasing the wages of Beedi Workers by constituting a high level committee is disallowed.

(అంతరాయం )

MR. SPEAKER: We are in the midst of the Budget discussion. ఈ అంశాలన్నీ కూడా బడ్జెట్‌లో మీరు లేవనెత్తడానికి మీకు అవకాశం ఉంది.

శ్రీ నోముల నర్సింహయ్య (నకిరేకల్): మంత్రివర్గంలో ఒక నిర్ణయం తీసుకున్నారు. క్యాబినెట్‌లో నిర్ణయం తీసుకున్నా కూడా ఆ పార్టీలో రకరకాల స్వరాలు వినిపిస్తున్నాయి. ఒకటి కాకి కూత అయితే, మరొకటి కోకిల కూత. అసలు గిర్‌గ్లానీ కమీషన్ రిపోర్టును ఏమి చేయబోతున్నారు? అసలు రిపోర్టు అమలు జరుగుతుందా లేదా స్పష్టంగా ఒక కటాఫ్ డేట్ చెప్పమనండి. గిర్‌గ్లానీ కమీషన్ రికమెండేషన్స్ మీద హౌజ్ కమిటీ రిపోర్టు కూడా ఇచ్చింది. దాన్ని ఏమి చేస్తున్నారో చెప్పమనండి.

MR. SPEAKER: On the Commission report you have option of taking it up. ఈ రోజు బడ్జెట్ పైన మీరు చర్చించబోతున్నారు. దాంట్లో definitely you can raise it.

శ్రీ నోముల నర్సింహయ్య : ముఖ్యమంత్రిగారిని ఒక స్టేట్‌మెంట్ ఇవ్వమనండి. ముఖ్యమంత్రిగారు క్యాబినెట్‌లో నిర్ణయం తీసుకున్నారు. దానిని అమలు చేస్తారా లేదా చెప్పమనండి.

డా.జి. విజయరామారావు (స్టేషన్ ఘనపూర్): పట్టణాల్లో నివసించే పేద వారికి స్థలాలు దొరకని పరిస్థితి వస్తోంది.

మిస్టర్ స్పీకర్ : మీరు ఇచ్చిన అడ్జర్న్‌మెంట్ మోషన్ డిస్అలౌ చేశాను. మీరు వినండి. You have to listen to what I am saying. ఈ రోజు బడ్జెట్ మీద మీరే మాట్లాడబోతున్నారు. You are aware of the opportunity and you can take up the matter.

శ్రీ నాయని నర్సింహారెడ్డి (ముషీరాబాద్) : బడ్జెట్ మీద మాట్లాడితే ఏమి జరుగుతుంది సార్? గవర్నమెంట్ స్టాండ్ ఏమిటో చెప్పమనండి.

మిస్టర్ స్పీకర్ : నర్సింహారెడ్డిగారూ, సభకు వచ్చేది మాట్లడటానికి, అల్లరి చేయడానికి కాదు. మాటల ద్వారా, చర్చల ద్వారానే సమస్యలు పరిష్కారమవుతాయి. ఆ చర్చించే అవకాశం ఈ రోజు మీకు రాబోతున్నది. దానిని మీరు ఉపయోగించుకోండి.

డా.జి.విజయరామారావు : సార్, పట్టణ ప్రాంతాల్లో ఉన్న పేద వాళ్లకు, బలహీనవర్గాలకు ఇండ్ల స్థలాలు దొరకని పరిస్థితి ఏర్పడుతున్నది.

శ్రీ నోముల నర్సింహయ్య : సార్, గిర్‌గ్లానీ కమీషన్ రిపోర్టును ఎప్పటిలోగా అమలు చేస్తారో చెప్పమనండి.

(సిపిఐ, సిపిఎం, టిఆర్ఎస్ పార్టీల నుండి అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : ఈరోజు బడ్జెట్‌పైన చర్చ కొనసాగుతుంది. దాంట్లో మీరు అడగండి. మినిస్టర్‌గారు రిప్లయ్ ఇస్తారు. In the reply you can take it up.

శ్రీ నోముల నర్సింహయ్య : ముఖ్యమంత్రిగారిని ఒక స్పష్టమైన మాట చెప్పి క్యాబినెట్‌లో నిర్ణయం తీసుకున్నారు. కాని వారి పార్టీలోనే నాలుగైదు పలుకులు వస్తున్నాయి. ఎప్పటిలోగా దానిని ఇంప్లిమెంట్ చేస్తారో చెప్పమనండి. లేకపోతే, గతంలో మాదిరిగానే ఉంటుందా?

శ్రీ చాడా వెంకట రెడ్డి (ఇందుర్తి): రాష్ట్రపతి ఉత్తర్వులకు విరుద్ధంగా మాట్లాడుతున్నారు అధ్యక్షా.

మిస్టర్ స్పీకర్ : అడ్జర్న్‌మెంట్ మోషన్స్ డిస్‌అలౌ చేయబడ్డాయి. ఈ అంశం గురించి మాట్లడటానికి మీకు ఈరోజు బడ్జెట్‌లో మాట్లడటానికి అవకాశం ఉంది. మీరు బడ్జెట్‌లో అడగండి.

శ్రీ చాడా వెంకట రెడ్డి : బడ్జెట్ రిప్లయ్‌లో ఆన్సర్ రాదు కదా సార్ అన్నింటికి.

మిస్టర్ స్పీకర్ : మీరు మాట్లాడక ముందే సమాధానం రాదు కదా ! బడ్జెట్ మీద సభ్యులందరూ మాట్లాడిన తరువాత గవర్నమెంట్ రిప్లయ్ ఉంటుంది.

శ్రీ చాడా వెంకట రెడ్డి : గవర్నమెంట్ యొక్క స్టాండ్ ఏమిటో చెప్పమనండి. మంత్రివర్గంలో నిర్ణయం తీసుకున్నారు.

SRI NOMULA NARASIMHAIAH: What is the stand of the Government?

MR. SPEAKER: If you want to know what is the Government stand on this and if you want to have a separate discussion you give me notice under different rule and it can be discussed. The Chair can help you by giving this option.

శ్రీ నోముల నర్సింహయ్య : ప్రెసిడెన్షియల్ ఆర్డర్ సార్ ఇది. ఎవరి దయాదాక్షిణ్యాలతోనో రాలేదు అది.

MR. SPEAKER: We are losing time. ఎందుకంటే బడ్జెట్‌పైన చాలా మంది సభ్యులు మాట్లాడవలసి ఉంది. మీరు ఆ అవకాశాన్ని ఉపయోగించుకోండి. It is not done. You can question the Government when the opportunity comes which you will get today, itself.

డా.జి. విజయరామారావు : 610 జి.ఓ. మీద అనేక అనుమానాలు రేకెత్తే విధంగా ప్రకటనలు వస్తున్నాయి సార్ ...

MR. SPEAKER: You can raise it during the Budget speech. ఈ రోజు క్వశ్చన్ అవర్ అయిన వెంటనే బడ్జెట్ పైన చర్చ ఉంది. కాబట్టి ఈ రోజు మీ మీ అభిప్రాయాలు తెల్పడానికి you have opportunity to raise it.

శ్రీ నోముల నర్సింహయ్య : మా అభిప్రాయాలు కాదు సార్, గవర్నమెంట్ అభిప్రాయాలు అడుగుతున్నాము.

మిస్టర్ స్పీకర్ : నర్సింహయ్యగారూ, వెంకటరెడ్డిగారు మీ యొక్క అడ్జర్న్‌మెంట్ మోషన్స్ డిస్‌అలౌ అయిన తరువాత, ఈ అంశాన్ని if you want to raise it you give me notice and that will be examined. Venkata Reddy garu, you meet me during Tea break in my chambers and I will find a way out. Now, let us begin the agenda with Q. No. 5301. ఎందుకంటే చర్చపైన ఫైనాన్స్ మినిస్టర్‌గారి రిప్లయ్ ఉంటుంది.

(అంతరాయం )

శ్రీ నాయని నర్సింహారెడ్డి : కాంగ్రెస్ పార్టీ వాళ్లే రకరకాలుగా మాట్లాడుతున్నారు సార్ ....

మిస్టర్ స్పీకర్ : దీనిపైన చర్చ జరగాలంటే, I request the Members who have given adjournment motions to meet me during question-hour and I will find a way out.

డా.జి. విజయరామారావు : అనుమానాలు రేకెత్తే విధంగా మాట్లాడుతున్నారు....

(అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : నర్సింహయ్యగారూ, వెంకటరెడ్డిగారూ, please meet me in my chambers and I will find a way out.

శ్రీ నోముల నర్సింహయ్య : ప్రభుత్వాన్ని ఒక మాట చెప్పమనండి సార్.

మిస్టర్ స్పీకర్ : ముందు మన అజెండా స్టార్ట్ కానీయండి. I will find a way out. You either take up in the budget speech or you meet me in my chambers and I will find a way out.

శ్రీ చాడా వెంకట రెడ్డి : మంత్రివర్గం నిర్ణయాన్ని కూడా వ్యతిరేకించే విధంగా మాట్లాడుతున్నారు.

మిస్టర్ స్పీకర్ : ఎస్ . క్వశ్చన్ నంబర్ 5201.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ : అధ్యక్షా, ఏ ప్రశ్నకు సమాధానం ........

(అంతరాయం )

శ్రీ నోముల నర్సింహయ్య : సార్, ఒక్క మాట చెప్పమనండి.

MR. SPEAKER: I have shown you the way out. You meet me in my chambers and I will find a way out.

శ్రీ నోముల నర్సింహయ్య : వారి స్టాండ్ ఏమిటో చెప్పమనండి. గాదె వెంకటరెడ్డి ఒకటి మాట్లాడుతుంటే, మరొకరు మరొక విధంగా మాట్లాడుతున్నారు. ఒక్కొక్కరు ఒక్కొక్క రకంగా మాట్లాడుతున్నారు.

మిస్టర్ స్పీకర్ : నర్సింహయ్యగారు, వెంకటరెడ్డిగారు, విజయరామారావుగారు You meet me in my chambers and I will find a way out.

(అంతరాయం )

శ్రీ నోముల నర్సింహయ్య : సార్, మినిస్టర్‌గారిని చెప్పమనండి

MR. SPEAKER: You have to come in the right form and then only the subject can be taken up and not in this way.

శ్రీ నోముల నర్సింహయ్య : మీ ఆజ్ఞ శిరసావహిస్తాను సార్. ముఖ్యమంత్రిగారు హౌజ్‌లో కాకుండా మంత్రి వర్గ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. కటాఫ్ డేట్ చెప్పమనండి.

మిస్టర్ స్పీకర్ : చర్చించడానికి మీకు అవకాశాలున్నాయి. అటువంటప్పుడు సభా సమయాన్ని ఈ విధంగా వృధా చేయడం బాగుండదు. ఏ విధంగా చర్చించాలో నేను మీకు మార్గాలు చూపించాను. Vijaya Rama Rao garu, I have made it very clear. That matter can be made clear in the budget speech. .మీక స్పెసిఫిక్‌గా కావాలంటే, during the Tea break you can meet me in my chambers and I will find a way out. ఆ విధంగా జరుగుతుంది. అయితే నేను అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చాను, హౌజ్‌లో ఒక మాట చెప్పమనండి అంటే ఎట్లా? అట్లయితే మీ సమస్యకు న్యాయం జరగదు.

శ్రీ నోముల నర్సింహయ్య : సార్, హౌజ్ కమిటీ కూడా వేయించాము. అప్పుడు మీరు కూడా ఇక్కడ ఉన్నారు.

MR. SPEAKER: I have made it very clear. ఈ రోజు సమయాన్ని పాటిస్తే, today itself, you will get the opportunity.

శ్రీ చాడా వెంకట రెడ్డి : 21 సంవత్సరాల నుండి ఈ సమస్య పక్కదారి పడుతోంది సార్.

MR. SPEAKER: If you stand like this I am sorry. I cannot help. మీకు బడ్జెట్‌లో అవకాశం ఇచ్చాను. In the budget speech you can raise the matter. మీకు opportunities ఉంటాయి. You give a notice and it can be examined. This is how the Chair helps you.
ఉ.8.40

తొలుత లిస్ట్ అయిన అజెండా పూర్తి చేద్దాం. దానికి మీరంతా సహకరించాలి. Now, you have to co-operate. You have brought it to the notice of the House and the House is seized of the matter. At an appropriate time you can and meet me in my chambers and I will find a way out. That is enough. We have already lost ten minutes. మీరు ఇలాగే మాట్లడుతుంటే సభా సమయం వృధా అవుతుంది. దయచేసి కూర్చోండి. I have made it very clear. The matter is not closed. The adjournment motion డిజ్ అలౌ అయినా వేరే వేరే రూపాల్లో చర్చించడానికి మీకు అవకాశాలు ఉన్నాయని స్పష్టంగా చెపుతున్నాను. దయచేసి సహకరించండి.

(అంతరాయం)

శ్రీ నోముల నర్సింహయ్య :- ప్రభుత్వ పాలకులు హక్కులను కాలరాశారు. జి.ఓ. 610 అమలుపై పత్రికల్లో అనేక స్టేట్‌మెంట్స్ వస్తున్నాయి.

MR. SPEAKER: You have to cooperate. Whether they are serious or not is not the question. The question is you have given adjournment motion and it has been disallowed. డిజ్ అలౌ చేసిన ఈ అంశాన్ని చర్చించడానికి వేరే విధంగా చర్చించడానికి అనేక అవకాశాలు ఉన్నాయి. I am not disputing it. If you are keen on the subject I have given the option of using and availing other rules. You come to my chambers and I will find a way out. I am sorry. Please do not waste the time of the House. I am telling you to come and meet me in my chambers and I will find a way out. What I will do? During Tea break I will call you and I will discuss with you. I will find a way out. Please co-operate.

MR. SPEAKER: You made your point clear. టీ బ్రేక్ సమయంలో మీరు రండి. మనం కూర్చొని మాట్లాడుకుందాము. This is question hour.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

### గిరిజన ప్రాంతాలలో రెసిడెన్షియల్ కళాశాలల ఏర్పాటు

ప్రశ్నసెం. 51(5301)

సర్వశ్రీ కె.లక్ష్మణమూర్తి (నాగూరు), సున్నం రాజయ్య (భద్రాచలం), నోముల నర్సింహయ్య, పాటూరు రామయ్య (నిడుమోలు), జె.రంగారెడ్డి (మిర్యాలగూడ), టి. వీరభద్రం ( ఖమ్మం), ఎం. నరసింహ (ఇబ్రహీంపట్నం), కె. వెంకటనర్సయ్య (మధిర), ఎమ్.ఏ. గఫూర్ (కర్నూలు) – గౌరవనీయులైన సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ః

అ) రాష్ట్రంలోని గిరిజన ప్రాంతాలలో డిగ్రీ కోర్సులు, వృత్తి పరమయిన/ఇంజనీరింగ్ కోర్సులు చదివేందుకు ప్రభుత్వ నైవాసిక కళాశాలలు లేని విషయం వాస్తవమేనా ?

ఆ) అయితే, రాష్ట్రంలో గిరిజన విద్యార్థులకు విద్య కిలపంచేందుకు గిరిజన ప్రాంతాలలో అట్టి కళాశాలలను ప్రారంభించడానికి తీసుకున్న, తీసుకోవాలనిప్రతిపాదించిన చర్యలేమిటి?

**సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి ( శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్):**

అ) అవునండి.

ఆ) షెడ్యూలు ప్రాంతాలలో నైవాసిక డిగ్రీ కళాశాలలు, వృత్తిపరమయిన కోర్సులను ఏర్పాటు చేసే అంశాన్ని ప్రభుత్వ గిరిజన సంక్షేమ శాఖ పరిశీలిస్తున్నది.

శ్రీ కె.లక్ష్మణమూర్తి :- అధ్యక్షా, మంత్రి గారి సమాధానం చాలా నిరాశ కలిగించింది. గిరిజనులపట్ల ప్రభుత్వం చిత్తశుద్ధిని శంకించే విధంగా ఉంది. రాష్ట్రంలోని 9 జిల్లాల్లో గిరిజనులు అధికంగా నివశిస్తున్నారు. ఆయా జిల్లాల్లో 9 ఐ.టి.డి.ఏ.లు ఉన్నాయి. ఈ 9 జిల్లాల్లో 30 లక్షల 47వేల మంది గిరిజనులు నివశిస్తున్నారు. మిగతా జిల్లాల్లో 19లక్షల77వేల మంది నివశిస్తున్నారు. రాష్ట్ర జనాభాలో 6.6శాతం ఉన్న గిరిజన జనాభాకి తగినట్లు విద్యను అందించడం లేదని తెలియజేస్తున్నాను. 9 ఐ.టి.డి.ఏ. జిల్లాల్లో అనేక ఆశ్రమ పాఠశాలలు ఏర్పాటు చేసి విద్యను అందిస్తున్నారు. అన్ని మండల కేంద్రాల్లో జూనియర్ కాలేజీల్లో చదువుతున్న గిరిజన విద్యార్థులకు ప్రత్యేక హాస్టల్ వసతులు లేవు. ఇంటర్మీడియట్‌తోనే వారు విద్యను మానేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 5 రెసిడెన్షియల్ జూనియర్ కాలేజీలు, 74 రెసిడెన్షియల్ పాఠశాలలు, 29 అప్‌గ్రేడెడ్ జూనియర్ కాలేజీలను ఏర్పాటు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 34 రెసిడెన్షియల్ జూనియర్ కాలేజీలు ఉన్నాయి. ఇవి ఏ మేరకు సరిపోవని తెలియజేస్తున్నాను. రంపచోడవరంలో ఒక డిగ్రీ కాలేజీ, ఖమ్మం జిల్లా భద్రాచలం ఒక డిగ్రీ కాలేజీ, పాడేరులో ఒక డిగ్రీ కాలేజీ మొత్తం మూడు డిగ్రీ కాలేజీలు ఉన్నాయి. ఐ.టి.డి.ఏ.ప్రాంతాల్లో ఇంటర్మీడియట్ చదివిన తరువాత, ఎక్కువగా డిగ్రీ కాలేజీలు లేకపోవడం వల్ల గిరిజనులు విద్యను మానేస్తున్నారు. నిరుద్యోగులుగా మారుతున్నారు. విజయనగరం జిల్లాలోని పార్వతీపురం ఐ.టి.డి.ఏ. పరిధిలోని మూడు గిరిజన నియోజకవర్గాల్లో దాదాపు 8 మండలాలు ఉన్నాయి. అక్కడ ఒక్క డిగ్రీ కాలేజీ కూడా లేని పరిస్థితి నెలకొని ఉంది. నాగూరు నియోజకవర్గంలో మొత్తం నాలుగు మండలాల్లో ఆరు జూనియర్ కాలేజీలు ఉన్నాయి. గుమ్మలక్ష్మీపురంలో ఏ.పి.ఆర్.జె.సి. లో213 మంది చదువుకొంటుంటే, రెండవసంవత్సరం 110 మంది చదువుతున్నారు. ఏ.పి. ఆర్.జె.సి. (బాలికలు) కి సంబంధించి 269 మంది విద్యార్థినులు చదువుతున్నారు. అందు 119 మంది ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం చదువుతున్నారు. కురుపాం గవర్నమెంట్ జూనియర్ కాలేజీలో 438 మందికి 230 మంది రెండవ సంవత్సరం ఇంటర్మీడియట్ చదువుతునానరు. చినమేరంగిలో 310 మంది సెకండ్ ఇయర్ చదువుతున్నారు. దాదాపు వెయ్యి మంది వరకు ఇంటర్మీడియట్ పాస్ అయిన తరువాత డిగ్రీ కి వెళ్లాల్సిన అవసరం ఉంది. కానీ అక్కడ డిగ్రీ కాలేజీలు లేవు.

మిస్టర్ స్పీకర్ :- ప్రశ్న అడగండి.

శ్రీ కె. లక్ష్మణమూర్తి :- డిగ్రీ కాలేజీలు లేకపోవడం వల్ల 50 నుండి 60 కి.మీ దూరంలో ఉన్న శ్రీకాకుళం వెళ్లి చదువుకోవాల్సి వస్తోంది. గుమ్మలక్ష్మీపురంలో డిగ్రీ కాలేజీ ఏర్పాటు చేయాలని ఆందోళన చేస్తున్నారు. డిగ్రీ కాలేజీ వెంటనే ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెపుతున్నాను. రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజీ, పాలిటెక్నిక్ కాలేజీ, ఇంజనీరింగ్ కాలేజీలను కూడా ఏర్పాటు చేయాలని కోరుతున్నాను.

శ్రీ జె.రంగారెడ్డి :- అధ్యక్షా, మా నల్గొండ జిల్లాలో నాలుగు లక్షల మంది గిరిజనులు ఉన్నారు. మా ప్రాంతంలో ఐ.టి.డి.ఏ. లేదు. మా ప్రాంతంలో రెసిడెన్షియల్ స్కూల్స్‌ని ఇంటర్మీడియట్ స్థాయి వరకు తీసుకురావాలని ప్రభుత్వాన్ని కోరడం జరుగుతోంది. మా దగ్గర 60,70 ఎకరాల స్థలం ఉంది. అక్కడ స్కూల్స్ ఉన్నాయి. ఈ ప్రదేశంలో ఇంటర్మీడియట్ కాలేజీని ఏర్పాటు చేయకపోవడం వల్ల గిరిజనులు ఇబ్బందులు పడుతున్నారు. మా జిల్లాలో నాలుగు లక్షల మంది గిరిజనులు ఉన్నారు.

మా జిల్లాలోని గిరిజనుల అభివృద్ధి నిమిత్తం జూనియర్ కాలేజీలను, డిగ్రీ కాలేజీలను ఏర్పాటు చేయాలి. మంత్రి గారు సమాధానం చెపుతూ పరిశీలిస్తున్నామని అన్నారు. పరిశీలించడం ఏమిటి. ప్రభుత్వానికి అన్ని విషయాలు తెలుసు. విద్యార్థులు ఎంత అవస్తపడుతున్నారో కూడా వారికి తెలుసు. మంత్రి గారు తప్పకుండా కాలేజీలను ఏర్పాటు చేస్తామనే సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

ఉ.8.50

శ్రీ ఎం .నరసింహ: అధ్యక్షా, రంగారెడ్డి జిల్లాలో దాదాపు 2 లక్షల మంది ఎస్.టి. జనాభా వున్నది. రాష్ట్ర వ్యాప్తంగా డిగ్రీకాలేజి లేనటువంటి జిల్లా రంగారెడ్డి జిల్లా. రంగారెడ్డి జిల్లాలో ఇబ్రహింపట్నం నియోజక వర్గంలో డిగ్రి కాలేజి ఏర్పాటు చేయాలని మంత్రిగారికి తెలియచేస్తున్నాను. మంచాల మండలంలో అత్యధికంగా ఎస్.టి.లు ఉన్నా రెసిడెన్షియల్ హాస్టల్ లేని అటువంటి పరిస్థితి వున్నది. ఇబ్రహింపట్నం నియోజకవర్గం రాష్ట్ర రాజధానికి దగ్గరగా ఉన్నది ఎస్.టి.లు చదువుకు ఆమడం దూరంలో ఉన్నారు. కాబట్టి రెసిడెన్షియల్ పాఠశాల ఏర్పాటు చేయాలని కోరుతున్నాను.

శ్రీ కె.అచ్చన్నాయుడు (హరిశ్చంద్రాపురం): అధ్యక్షా, కొత్త కాలేజిలు ఇస్తున్నారో లేదో కాని సీతంపేట ఐటిడిఎ పరిధిలో సీతంపేట లోని రెసిన్షియల్ జూనియర్ కాలేజి, పెద్దమెడలో జూనియర్కాలేజి, సీతంపేటలో ఒక స్కూలు, పెద్దమెడలో ఒక స్కూలు వున్నాయి. ఈ మధ్య కాలంలో ఆర్.సి. నెం .9183/ ACAD/3/2003 dated 7-11-2005, Member Secretary గురుకులం వారు జి.ఒ. ఇచ్చి రెండు కాలేజిలు కలిపి ఒకే కాలేజి చేయమని, రెండు స్కూల్సు కలిపి ఒకే స్కూలు చేయమని చెప్పి ఆదేశాలు ఇచ్చారు. ఇది చాలా దారుణం . మనం ఎక్కువ కాలేజిలు, స్కూల్సు గిరిజనుల కొరకు పెట్టి ఎక్కువగా విద్య అందించాలని అందరం ఆంధోళన చేస్తావుంటే ఉన్న దానిని మీరు తీయాలని చెప్పి ఆలోచన చేయడం భావ్యం కాదు. మొన్న జరిగిన ఐటిడిఎ సమావేశంలో అన్ని పార్టీల శాసన సభ్యులు, విద్యార్దులు అందరం కూడా ఒక రిజల్యూన్ పాస్ చేసి ప్రభుత్వానికి పంపించాము. ఈ అసెంబ్లీలో ఒక ప్రకటన చేసి ఉన్నవాటిని యధావిధిగా కొనసాగిస్తామని హామీ ఇచ్చి అక్కడ ఉన్న గిరిజనులకు న్యాయం చేయమని కోరుతూ ఈ రిజల్యూషన్ కాపీ మీ ద్వారా మంత్రిగారికి పంపిస్తున్నాను.

శ్రీ కరణం ధర్మశ్రీ (మాడుగుల): అధ్యక్షా, విశాఖపట్టణం జిల్లాలో ప్రధానంగా ట్రైబల్ ప్రాంతం చాలా ఎక్కువ. ట్రైబల్స్ ఇంచుమించు 5 లక్షల పైబడి ఉన్నారు. వారికి తప్పనిసరిగా రెసిడెన్షియల్ డిగ్రి కాలేజి, జూనియర్ కాలేజి పరిపూర్ణంగా అక్కడ అవసరం అయినాయి. పరిశీలిస్తున్నామని మంత్రిగారు అన్నారు. దానిని విశాఖపట్టణం జిల్లాలో ప్రధానంగా పాడేరు ప్రాంతానికి కేటాయించమని మనవిచేస్తున్నాను.

శ్రీ డి.ఎస్.రెడ్యానాయక్: అధ్యక్షా, అప్గ్రేడ్ చేసిన జూనియర్ కళాశాలలు 38 ఉన్నాయి. జూనియర్ కళాశాలలు 5 ఉన్నాయి. ప్రతిభా జూనియర్ కళాశాలలు 3 ఉన్నాయి. ఈ జూనియర్ కళాశాలల నుంచి ప్రతిసంవత్సరం సుమారు 4 వేల మంది విద్యార్దులు ఉత్తీర్ణులై బయటకు వస్తున్నారు. ఏజెన్సీ ప్రాంతంలో ప్రభుత్వ పరంగా కాని అన్ఎయిడెడ్ కాని ఇంకా 18 డిగ్రీ కళాశాలలు ఉన్నాయి. జూనియర్ కళాశాలల్లో ప్రయివేటు, ప్రభుత్వ కళాశాలలు ఉన్నాయి. 5 వేల మంది విద్యార్దులు ఇంటర్మీడియట్ పాసై వస్తున్నారు. మొత్తం సుమారు ఏజెన్సీ ప్రాంతంలో 9 వేల మంది విద్యార్దులు ఇంటర్మీడియట్ పాసై బయటకు వస్తున్నారు. రాష్ట్రం అంతటా కూడా ఇంటర్మీడియట్ పాసై బయటకు వస్తున్న విద్యార్దులకు డిగ్రీ కళాశాల్లో ఎక్కడికి పోవాలన్నా కూడా వాళ్ల అడ్మిషన్సు పొందడానికి కావలసిన సీట్లు అన్నీ కూడా ఉన్నాయి. సుమారు రాష్ట్రంలో డిగ్రీ కళాశాలలో లక్షా 50 వేల సీట్లు వుంటే అందులో సుమారు 10, 12వేల సీట్లు ఎస్.టి.లకు ప్రత్యేకించ బడ్డాయి. ఎక్కడికి పోయినా కూడా అడ్మిషన్సు డిలే చేయడం లేదు. డిగ్రీ చదువుతున్న, ఒకేషనల్ చదవుతున్నా ఇంజనీరింగ్ చదువుతున్న ఎస్.టి.పిల్లలందరికి పోస్టు మెట్రిక్ స్కాలర్షిప్పు ఇస్తున్నాము. వీటితోబాటు ఈసంవత్సరం కాలేజీ పిల్లల కొరకు 33 అనుబంధ హాస్టల్సును కూడా

ప్రారంభించడం జరిగింది. కాంగ్రేస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గత 50 సంవత్సరాల నుంచి 27 మాత్రమే వుంటే ఇప్పటికిప్పుడు 33 డిగ్రీ కళాశాలలు, హాస్టల్స్ వివిధ జిల్లాలో ఏర్పాటు చేయడం జరిగింది. పోస్టు మెట్రిక్ స్కాలర్‌షిప్పు కాని హాస్టల్ అడ్మిషన్సు కాని ఏది అడిగినా విద్యార్థులకు ఇస్తున్నాము. కాని ఇప్పుడు గౌరవ సభ్యులు అందరు డిగ్రీ కళాశాలలు ఏజెన్సీ ప్రాంతంలో ఉండాలని అన్నారు. రెసిడెన్షియల్ కళాశాలలు ఉండాలనే ఆలోచన గౌరవ సభ్యులకు వున్నది. దానితో ప్రభుత్వం ఏకీభవిస్తుంది. అందుకనే గౌరవ సభ్యులు ప్రభుత్వం దృష్టికి తీసుకొని రాకముందే ప్రభుత్వానికి ఆ ఆలోచన వున్నది. క్వాలిటి స్కూల్సు, జూనియర్ కళాశాలల్లో పాసై వచ్చిన తరువాత విద్యార్థులకు క్వాలిటి ఎడ్యుకేషన్ ఇవ్వాలి. కనుక వాళ్లకి మంచి డిగ్రీ కళాశాల ఉండాలి కాబట్టి రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చేస్తే బాగుంటుంది. అదే విధంగా ఒకేషనల్ ఇంజనీరింగ్ కాలేజి చేస్తే బాగుంటుందని ప్రభుత్వం ఆలోచిస్తుంది. తప్పక గౌరవ సభ్యుల ఆందోళన దృష్టిలో పెట్టుకొని వాటిని ఎగ్జామిన్ చేస్తున్నాము. దానికి కావలసిన నిధులు కానీయండీ, పోస్టుల శాంక్షన్ కానీయండి, ఇవి అన్నీ కూడా కావలసిన అవసరం వున్నది. ప్రభుత్వం ఇంతకుముందే ఈ యొక్క కార్యక్రమం తప్పనిసరిగా గౌరవ సభ్యులు చెప్పిన దాంట్లో దానిని పెట్టుకొని ఇవ్వడం జరుగుతుంది. గౌరవ సభ్యులు రంగారెడ్డిగారు రెసిడెన్షియల్ హైస్కూలు, జూనియర్ కళాశాలలు లేవు అన్నారు. మీరు రాసి ఇవ్వండి ఎక్కడ లేదో, తప్పకుండా అప్‌గ్రేడ్‌కు మేము ప్రయత్నం చేస్తాము. ఒకవేళ కొత్త డిగ్రీ కళాశాల కావాలంటే దీనిని మేము ఎగ్జామిన్ చేస్తాము. అవకాశం వుంటే మేము ఇచ్చే దానిని బట్టి ఏ ఏ జిల్లాలో పెట్టాలో చూస్తాము. ఐటిడిఏ పెట్టాలి కాబట్టి తప్పనిసరిగా దానిని దృష్టిలో పెట్టుకొని ఇస్తాము. గౌరవ సభ్యులు సూచించిన అంశాలు దృష్టిలో పెట్టుకుంటామని తెలియజేస్తున్నాను.

శ్రీ సున్నం రాజయ్య: అధ్యక్షా, మీద్వారా మంత్రిగారిని సూటిగా 3,4 ప్రశ్నలు అడుగుతున్నాను. భద్రాచలంలో గిరిజన విద్యార్థులు అత్యధికంగా పరిసర 3 జిల్లాల నుంచి వచ్చే విద్యార్థులు గణనీయంగా ఉన్నారు. డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తామని రాజవ్‌పల్లెబాలో వచ్చినప్పుడు ముఖ్యమంత్రిగారు హామీ ఇచ్చారు. కాకతీయ యూనివర్శిటీ అధికారులు, డిగ్రీ కళాశాలల కమీషనర్ వచ్చి ఆ ప్రదేశం చూసి వెళ్లారు. తక్షణమే డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. నా నియోజకవర్గంలో కూనవరంలో వెయ్యిమంది విద్యార్థినులకు ఎటువంటి రెసిడెన్షియల్ స్కూలు, కాలేజి లేదు. రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల కూనవరంలో తప్పకుండా ఏర్పాటు చేయాలని గతంలో అనేక సార్లు అనేక సందర్భాలలో ప్రభుత్వ దృష్టికి తీసుకొని వచ్చినా అది ఇంతవరకు కాలేదు. వెంకటాపురం, వాజేడు, చర్ల మండలాలలో అత్యధిక విద్యార్థులు ఉన్న ప్రాంతం అది. మొదటి నుంచి ఆ ప్రాంతం నుంచి గిరిజన విద్యార్థులకు ఎటువంటి కళాశాలలు కాని రెసిడెన్షియల్ స్కూలు కాని లేదు. అక్కడ పదవ తరగతి వరకు వెంకటాపురంలో రెసిడెన్షియల్ స్కూలు ఏర్పాటు చేయాలి, అక్కడ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్: రాజయ్యగారు మీరు మీ నియోజకవర్గంలో మూడు మండలాలలో జూనియర్ కాలేజి కావాలని అడుగుతున్నారు. మీరు రాసి పంపించండి, మంత్రిగారు కూడా చెప్పారు.

ఉ.9.00

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్: అధ్యక్షా, భద్రాచలంలో రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజ్ ఏర్పాటుచేస్తారా అని అడిగారు, పరిశీలనలో ఉన్నది. ప్రభుత్వం క్రొత్తగా రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజెస్ ఏర్పాటుచేసేప్పుడు తప్పకుండా దృష్టిలో పెట్టుకుంటాము. రెసిడెన్షియల్ జూనియర్ కాలేజెస్‌గురించి అడిగారు. వ్రాసి పంపిస్తే తప్పకుండా ఎగ్జామిన్ చేస్తాము. వెంకటాపురంగురించి అడిగారు, అది కూడా ఎగ్జామిన్ చేస్తాము. అచ్చంనాయుడుగారు మాట్లాడుతూ ఒక విషయం ప్రస్తావించారు, పరిశీలన చేస్తాము. నాకు తెలిసినంతవరకు ఒకే ప్రాంతంలో అప్‌గ్రేడెడ్ జూనియర్ కాలేజ్, జూనియర్ కాలేజ్‌లు ఒకే ప్రెమిసెస్‌లో ఉంటే ప్రభుత్వానికి అదనపు ఖర్చు ఉంటుంది కాబట్టే ఆ పిల్లలందరికీ అడ్మిషన్ ఇవ్వటం జరిగింద తప్ప వేరే కాదు. ఆ విషయం నేను పరిశీలించాను.

MR. SPEAKER : Question No.52(4659) has been postponed at the request of the Member.

## ఖాయిలా పడిన పరిశ్రమల పునరుద్ధరణ

ప్రశ్న నెం.53(5247)

Sri G. Kishan Reddy (Himayatnagar), Sri Akbaruddin Owaisi (Chandrayanagutta), Sri Mumtaz Ahmed Khan (Yakatpura), Md.Muqtada Khan (Karwan), Sri Syed Ahmed Pasha Quadri (Charminar) and Mohd.Moazam Khan (Asifnagar) - Will the Minister for Tourism, Sugar, Major Industries, Commerce and Export Promotion be pleased to state:

a) whether it is a fact that it was announced by the Government to revive sick industries in the State;
b) if so, the number of industries which have been identified as sick industries; the number of industries revived therein;
c) whether there is any comprehensive plan for the revival of sick industries; if so, the details thereon; and
d) whether it is a fact that new industrial estates and special economic zones are being established in many areas; if so, the basis on which they are being established without protecting the existing estates?

**MINISTER FOR TOURISM (DR.(MRS.) J. GEETHA REDDY) :**

a) Yes Sir.
b) 38,797 units have been reported closed as per Government of India census of 2001-2002. Survey conducted by professional agencies like APITCO etc., reveals that 278 units out of the above can be revived in the State.
c) Yes Sir. Government of Andhra Pradesh has introduced a scheme for revival of sick small scale industries and Non-BIFR units vide G.O.Ms.No.359, Industries & Commerce (IP) Department, dt.25-6-2001 which is under revision.
d) Yes Sir. It is a fact that new industrial estates are being established. It is also a fact that new Special Economic Zones are being established under the Government of India Special Economic Zone Act, 2005. The State Special Economic Zones Bill-2005 has been passed in the Assembly and awaits the assent of President of India for enactment of Andhra Pradesh Special Economic Zone Act, 2005. Industrial Estates are meant for domestic market, whereas the Special Economic Zones are established to facilitate exports. Since the Special Economic Zones are export Oriented Units, it does not adversely affect the industrial estates.

శ్రీ జి. కిషన్‌రెడ్డి: అధ్యక్షా, రాష్ట్రంలో వివిధ ప్రభుత్వ, ప్రైవేటు పరిశ్రమలు పెద్దయెత్తున గత దశాబ్దకాలంగా ఖాయిలాపడుతున్న విషయం మీద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాను. ఫలితంగా వేలాదిమంది కార్మికులు ఉపాధి కోల్పోతున్నారు. ప్రధాన కంపెనీలు మూతపడితే వాటికి అనుబంధంగా ఉన్నటువంటి వేలాది యాన్సిలరీ ఇండస్ట్రీస్ మూతపడుతున్నాయి. రాష్ట్రంలోని అనేక పారిశ్రామికవాడలలో ఎక్కడ చూసినా ఈనాడు స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ గేట్లకు తాళాలు కన్పిస్తున్నాయి. ఐ.డి.పి.ల్, ఆల్విన్ వాచెస్, ఆల్విన్ ఆటో, గుంతకల్లు స్పిన్నింగ్ మిల్లు, రాజమండ్రి స్పిన్నింగ్ మిల్లు, నంద్యాల స్పిన్నింగ్ మిల్లు, సత్తెనపల్లి స్పిన్నింగ్ మిల్లు, ఆదిలాబాద్ స్పిన్నింగ్ మిల్లు, రిపబ్లిక్ ఫోర్జ్ మొదలైన అనేక కంపెనీలు మూతపడ్డాయి. సెంట్రల్ గవర్నమెంట్ పబ్లిక్ సెక్టార్ అండర్‌టేకింగ్ అయినటువంటి హెచ్.సి.ఎల్. కూడా ఎప్పుడు మూతపడుతుందో తెలియని పరిస్థితిలో ఉన్నది. విశాఖపట్నంలోని బి.హెచ్.పి.వి. ఆర్డర్స్‌లేక భవిష్యత్తు ప్రశ్నార్థకంగా ఉన్నది. అదేవిధంగా హెచ్.ఎమ్.టి., ప్రాగాటూల్స్ కూడా ఈనాడు మూలధనంలేక సంక్షోభంలో ఉన్నటువంటి దుస్థితికి అనేక కారణాలు ఉన్నాయి. ఆయా పరిశ్రమల యజమానులు ఆయా పరిశ్రమలను మూసివేసి ఆ ల్యాండ్స్‌తో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసుకునే పరిస్థితి ఈనాడు రాష్ట్రవ్యాప్తంగా కన్పిస్తోంది. పరిశ్రమల యజమానులు రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసుకుంటున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోని దుస్థితి ఈనాడు

కన్పిస్తోంది. మన రాష్ట్రంలో గత దశాబ్దంగా పారిశ్రామిక ఉత్పత్తుల సాధారణ సూచి దేశస్థాయికి పోల్చి చూసినప్పుడు మన రాష్ట్రంలో 4.39% కాంపౌండ్ అభివృద్ధి రేటు మన రాష్ట్రంలో ఉంటే ఇదే సమయంలో దేశంలో 5.74% అభివృద్ధి రేటు కన్పిస్తోంది. మన రాష్ట్రం ఈవిధంగా వెనుకబడిపోతోంది. సెంట్రల్ గవర్నమెంట్ పబ్లిక్ సెక్టార్ అండర్‌టేకింగ్ ఐ.డి.పి.ఎల్. పరిశ్రమను తెరుస్తామని యు.పి.ఎ. గవర్నమెంట్ అధికారంలోకి వచ్చిన తరువాత చెప్పుకోవటం జరిగింది. రేపో, మాపో ఓపెన్ చేస్తామని చెప్పారు. ఖచ్చితంగా దానిని ఎప్పుడు ఓపెన్‌చేస్తారు? ఆల్విన్ పరిశ్రమ కార్మికులు వచ్చి కలిసినప్పుడు కూడా ముఖ్యమంత్రిగారు సానుభూతితో పరిశీలిస్తామని చెప్పారు. ఆల్విన్ పరిశ్రమ తెరుస్తారా, లేదా? 38,797 యూనిట్లు మూతపడ్డాయని మంత్రిగారు సమాధానంలో చెప్పారు. కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రంలో ఖాయిలాపడిన పరిశ్రమలపై కమిటి వేస్తున్నామని ఇండస్ట్రియల్ మినిస్టర్‌గారు చెప్పారు. ఆ కమిటి రాష్ట్రవ్యాప్తంగా పర్యటించి కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తుందని చెప్పారు. కమిటీని ఏర్పాటుచేశారా? ఏరకంగా చేశారు? పటాన్‌చెరువు ఇండస్ట్రియల్ ఎస్టేట్, బాలానగర్ ఇండస్ట్రియల్ ఎస్టేట్, కాటేదాన్ ఇండస్ట్రియల్ ఎస్టేట్, నాచారం ఇండస్ట్రియల్ ఎస్టేట్, ఉప్పల్ ఇండస్ట్రియల్ ఎస్టేట్, జీడిమెట్ల ఇండస్ట్రియల్ ఎస్టేట్, రేణిగుంట ఇండస్ట్రియల్ ఎస్టేట్, కుషాయిగూడ ఇండస్ట్రియల్ ఎస్టేట్ మొదలగు ఏ ఇండస్ట్రియల్ ఎస్టేట్ తీసుకుంటున్నప్పటికీ ఒక భూతకల కన్పిస్తోంది. కనీసం 10% ఇండస్ట్రీస్‌కు తగ్గకుండా మూతపడ్డాయి. కాంగ్రెస్‌పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో నష్టపోయాము కాబట్టి మూతపడిన పరిశ్రమలు అన్నింటినీ తెరిపించటానికి ప్రభుత్వం యాక్షన్ ప్లాన్ చేపడుతుందని కాంగ్రెస్‌పార్టీ చెప్పటం జరిగింది.

మిస్టర్ స్పీకర్: క్వశ్చన్ అవర్‌లో జనరలైజ్‌చేస్తే ఇబ్బంది అవుతుంది. ఇన్ని యూనిట్లు మూతపడ్డాయని గవర్నమెంటే చెప్పింది. దానిపైన స్పెసిఫిక్‌గా ఏదైనా క్వశ్చన్ చేయాలనుకుంటే అడగండి.

శ్రీ జి. కిషన్‌రెడ్డి: 38,797 పరిశ్రమలు మూతపడ్డాయని మంత్రిగారు చెప్పారు. సెంట్రల్ గవర్నమెంట్ రిపోర్ట్ ప్రకారం 278 యూనిట్లు పునరుద్ధరించటానికి అవకాశం ఉందని కూడా మంత్రిగారు చెప్పారు. ఈనాటివరకు నాన్ బి.ఐ.ఎఫ్.ఆర్. యూనిట్లు ఎన్ని పునరుద్ధరించారు? అదేవిధంగా మిగిలినవి కూడా ఎప్పటిలోగా రివైవ్ చేస్తారు?

శ్రీ ఎమ్.ఎ. గఫూర్: అధ్యక్షా, ఒక వాస్తవాన్ని అందరూ అంగీకరించాలి. దేశంలో సంస్కరణలు ప్రవేశపెట్టిన తరువాత భారతీయ పరిశ్రమలు చాలా కాంపిటీషన్‌ను ఎదుర్కొంటోంది. అందువలన అవి సిక్ అవుతున్నాయి. గత ప్రభుత్వ విధానం ఏమంటే వాటిని సహజ మరణానికి వదిలేద్దామనే వైఖరితో వాటిగురించి సరైన శ్రద్ధ తీసుకోలేదు. The worst sufferers are the workers. పాలసి మేకింగ్‌లో వారి పాత్ర ఉండదు. బోర్డ్‌లో యాజమాన్యం, బ్యాంక్‌లకు సంబంధించినవారందరూ ఉంటారు. ఇండస్ట్రీ సిక్ అయితే సఫర్ అయ్యేది మాత్రం వర్కర్స్. 2001 సంవత్సరంలో ఆనాటి ప్రభుత్వం నిర్ణయం చేసింది. 2004లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. సిక్ ఇండస్ట్రీస్‌కు పూర్వ వైభవం వస్తుందని జనం అనుకున్నారు. దానిని దృష్టిలో పెట్టుకుని కన్‌సెషన్స్ ఇస్తున్నారా, లేదా? దేవుడు వరమిచ్చినా పూజారి వరమివ్వడు. ముందు ఆ డిపార్ట్‌మెంట్‌ను సరిచేసుకోండని గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను. రెండు మాసాలక్రింద గౌరవ ముఖ్యమంత్రిగారు కొన్ని ఇండస్ట్రీస్ విషయమై ఆర్డర్స్ ఇచ్చారు. అది ఇంతవరకు జి.ఓ. రూపంలో రాలేదు. తెరుస్తామన్న ఇండస్ట్రీస్ విషయంలో కూడా డిపార్ట్‌మెంట్‌వారు నానా ఇబ్బందులుపెడుతున్నారు. కనుక ముందుగా డిపార్ట్‌మెంట్‌ను స్ట్రీమ్‌లైన్ చేసుకోవాలి. ఇండస్ట్రీస్ క్లోజ్ చేసినతరువాత కార్మికులు వీధినపడుతున్నారు. వారికి చట్ట ప్రకారం రావలసిన గ్రాట్యుటీని మేనేజ్‌మెంట్‌వారు ఎవాయిడ్ చేస్తున్నారు. వారికోసం ఏదైనా ఇన్సూరెన్స్ స్కీమ్ ఏదైనా పెడతారా? కనీసం గ్రాట్యుటీ అయినా ఇప్పించగలిగితే వారు వీధులపాలవ్వకుండా ఉంటారు. మా ఆదోని మిల్లు, కొఠారి స్పిన్నింగ్ మిల్లు, ఎ.టి.ఆర్. మిల్లువంటివి క్లోజ్ అయ్యాయి. ఎట్‌లీస్ట్ అటువంటి వాటిలో కార్మికుల గ్రాట్యుటీకి అయినా ప్రొటెక్షన్ ఇవ్వండి. వారికి సంబంధంలేని వ్యవహారాలవల్ల వారు చనిపోతున్నారు, ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. దీనిపై గవర్నమెంట్ రిప్లై ఇవ్వాలి.

డా. జె. గీతారెడ్డి: కిషన్‌రెడ్డి ఉపన్యాసం విన్నాము. బడ్జెట్ డిమాండ్స్‌మీద వారు మాట్లాడటానికి చాలా అవకాశాలు ఉన్నాయి. వారు చాలా చెప్పారు. I have provided all the information that I have on hand. IDPL is definitely under revival process· రివైవ్ చేయటానికి ఎక్కడైతే అవకాశం ఉందో అక్కడ తప్పకుండా ప్రభుత్వం స్పందిస్తుంది. The Industrial Policy of Andhra Pradesh which was formulated by our Chief Minister, Dr. Y.S. Rajasekhara Reddy is the best in the country. Most investor friendly policy అంటే మన ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ పాలసీనే అని అందరూ ఒప్పుకుంటున్నారు. మనం ఇచ్చే ఎలక్ట్రిసిటి రిబేటు 75 paise. అదేవిధంగా టెక్స్‌టైల్ అండ్ ఫుడ్ ఇండస్ట్రీస్‌కు మేము వన్ రూపీ రిబేటు ఇస్తున్నాము. స్టాంప్ డ్యూటి వేవర్, రిజిస్ట్రేషన్ ఫీ వేవర్ ఇస్తున్నాము. 25% వ్యాట్ కూడా వాపసు ఇస్తున్నాము.
ఉ.9.10

ఐ యాం కమింగ్ టు ది సిక్ ఇండస్ట్రీస్. 2001లో సిక్ ఇండస్ట్రీస్ రైవివల్ పాలసీకి సంబంధించి 359 జి ఒ వుంది. దానిని మళ్లీ పరిశీలిస్తాము. We want to make SSI units more stronger and beneicial. ఎలక్ట్రిసిటీ డిస్‌కనెక్ట్ అయిన వారికి ఎట్లాంటి హెల్ప్ చేయాలి. రెండు, మూడు ఇన్‌స్టాల్‌మెంట్స్ కట్టిన వారికి ఎట్లా సహాయం చేయాలి....... ఇవన్నీ కూడా ఆలోచిస్తున్నాము. This is the way we are going. A Committee has been constituted and it is looking into these aspects. It is headed by the Hon'ble Chief Minister. మాకు సమస్యలున్నాయి, మమ్మల్ని ఆదుకోమ్మని వారు చెపితే ముఖ్యమంత్రి గారు స్పందించి ఫతేనగర్‌లో కాని, బాలానగర్‌లో కాని వున్నటువంటి ఎస్ ఎస్ ఐ యూనిట్స్‌కు ఇంకొకచోట మూడు, నాలుగు, ఐదు వందల ఎకరాల స్థలం చూపిస్తామని చెప్పడం జరిగింది. దీనిని బట్టి ఎస్ ఎస్ ఐ యూనిట్స్‌ని మేము ఎట్లా ఆదుకుంటున్నామో అర్థం చేసుకోవలసిందిగా తెలియజేస్తున్నాను. ఇక కాటేదాన్ ఇండస్ట్రీస్ గురించిన విషయానికి వస్తే అక్కడ పొల్యూటింగ్ యూనిట్స్ కొన్ని వున్నాయి. దానిపై సుప్రీం కోర్టు ఏమి అన్నదో మీ అందరికీ తెలుసు. Supreme Court ruling is there ..దాని ప్రకారం ఏమి చేయాలో అది ఆలోచిస్తున్నాము. తప్పకుండా మేము ఆదుకుంటామని తెలియజేస్తున్నాను.

శ్రీ పి. జనార్ధన రెడ్డి (ఖైరతాబాద్): అధ్యక్షా, నిన్ననే మనం తెలుగును ప్రాచీన భాషగా చేయాలంటూ ఈ హౌస్‌లో ఒక రిజల్యూషన్ పాస్ చేయడం జరిగింది. రిజల్యూషన్ పాస్ చేసిన తరువాత కూడా మంత్రి గారు ఇంగ్లీష్‌లో జవాబు చెబుతున్నారు. దాని గురించి కొంచెం ఆలోచించాలి. దానిని శాసనసభలో మనమే అమలు చేయకపోతే వేరేవాళ్లు ఎట్లా అమలు చేస్తారండీ?

మిస్టర్ స్పీకర్: శాసనసభలో తెలుగు, ఇంగ్లీష్ అండ్ అదర్ లాంగ్వేజ్ అని వుంది. The rules are very clear on this.

శ్రీ పి. జనార్ధన రెడ్డి: సార్, ఇక్కడ జవాబులు వీలైనంతవరకు తెలుగులో ఇవ్వాలి కదండీ? మీరే ఆ విధంగా చెబితే ఎలాసార్? దానికి నేనేమి చెప్పగలను?

మిస్టర్ స్పీకర్: జనార్ధన రెడ్డి గారూ, నేను రూల్స్‌లో వున్న విషయం గురించి చెబుతున్నాను అంతే.

శ్రీ పి జనార్ధన రెడ్డి: అధ్యక్షా, సిక్ ఇండస్ట్రీస్ కొన్ని వున్నాయి. ఉదాహరణకు డి బి ఆర్ మిల్స్ వుంది. దానిని రియల్ ఎస్టేట్ వారికివ్వడం జరిగింది. ఆ ఇండస్ట్రీ మూత పడి ఇప్పటికి 20, 25 సంవత్సరాలైంది. నేను గత అసెంబ్లీలో కూడా రెయిజ్ చేశాను. అది గవర్నమెంట్ ల్యాండ్ అని కలెక్టర్ గారు పోయి అక్కడ బోర్డ్సు పెడితే రెండవ రోజున ఆ బోర్డ్సును తీసివేయడం జరిగింది. అక్కడి కార్మికులకు పి ఎఫ్, గ్రాట్యుటీ లాంటివి కట్ చేసినా వాటిని డిపాజిట్ చేయకుండా వుంచారు. అట్లాగే రిపబ్లిక్ ఫోర్జ్ కంపెనీ వుంది. దానిని కూడా ప్రైవేట్ రియల్ ఎస్టేట్ వారి చేతుల్లో పెట్టడం జరిగింది. మినిస్టర్ గారు 38 వేల797 యూనిట్స్

మూతపడ్డాయని చెప్పారు. అంటే వారు బ్యాంకులకు కాని, ఇండస్ట్రీస్ డిపార్ట్‌మెంటుకు కాని ఎంత బాకీ పడ్డారు? ఆ ఇండస్ట్రీలకు గవర్నమెంటు స్థలం ఇచ్చిందా? ఇచ్చినట్లయితే వారు సీలింగ్ ల్యాండ్స్‌ను అమ్ముకోవడానికి గవర్నమెంటు పర్మిషన్ కోసం అప్లై చేశారా? చేస్తే గవర్నమెంటు పర్మిషన్ ఇచ్చిందా? అలాంటి ఇండస్ట్రీస్ అన్నీ మూతపడుతున్నాయి. ఎందుకంటే ఈ రోజు సాఫ్ట్‌వేర్ ఇండస్ట్రీస్ అంటున్నారు. హార్డ్‌వేర్ ఇండస్ట్రీస్ అంటున్నారు. దాని కోసం ప్రభుత్వం ఆకలి చావులకు గురవుతున్న రైతుల దగ్గర తక్కువ ధరలకు భూములు కొనుగోలు చేసి వేల కోట్ల రూపాయల విలువైన భూములను వారికి కట్టబెడుతున్నారు. ఆ యూనిట్స్ పెట్టిన తరువాత కొన్ని రోజులు నడిపించి ఆ భూములను రియల్ ఎస్టేట్ క్రింద చేసి అమ్ముకుంటే ఎవరు బాధ్యులు సార్? అట్లా చేయకుండా ఏదైనా చట్టం తీసుకొస్తారా? ఆ విధంగా ఇండస్ట్రీస్ పెట్టుకోవడానికి గవర్నమెంట్ భూములు ఇచ్చినప్పుడు లోకల్ వారికిఉద్యోగాల్లో రిజర్వేషన్స్ ఇవ్వాలని కూడా ఏదైనా చట్టం తీసుకొస్తారా?

మిస్టర్ స్పీకర్ః సిక్ యూనిట్స్‌పైన ప్రశ్న ఇది.......

శ్రీ పి. జనార్ధన రెడ్డిః రేపు అవన్నీ కూడా సిక్ యూనిట్స్‌గా మారవన్న గ్యారంటీ ఏమిటి సార్? అందుకే ఈ విధంగా అడగడం జరుగుతున్నది. వేల కోట్ల రూపాయల భూములు ఇచ్చినప్పుడు వారికి కావలసిన ఉద్యోగులను బయటి రాష్ట్రాల నుండి తెచ్చుకోవడం జరుగుతున్నది. అట్లా జరగకుంగా లోకల్ వాళ్లకే ఉద్యోగాలిచ్చేటట్లు ఒక రిజర్వేషన్ చట్టం తీసుకురావాల్సిన అవసరముంది సార్.......

మిస్టర్ స్పీకర్ః మీరు ఏది అడిగినా మీకు సమాధానం రాదు. ఎందుకుంటే ప్రశ్నకు ఇది రిలేటెడ్ కాదు కాబట్టి .. I sorry, I am not allowing you. మీరు సిక్ ఇండస్ట్రీస్ పైన అడిగారు. మినిస్టర్ గారు జవాబు చెపుతారు.

శ్రీ పి. జనార్ధన రెడ్డిః సిక్ యూనిట్స్ గురించి సరియైన సమాధానం రాకపోతే ఎట్లా సార్? ఇండస్ట్రీస్ విషయంలో కోట్ల రూపాయల విలువైన భూములు ఇచ్చినప్పుడు నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు వస్తాయా అంటే దానికి సమాధానం రాకపోతే ఎట్లా సార్? సమాధానం రాదని మీరే చెబితే మినిస్టర్ గారు ఎట్లా సమాధానం ఇస్తారు సార్? మాకు క్వశ్చన్ అవర్‌లో సరియైన సమాధానాలు ఇప్పించడంలో మీరు సహకరించాలి సార్... 38 వేల సిక్ ఇండస్ట్రీస్ బ్యాంకులకు ఎంత బాకీ వున్నారు? గవర్నమెంటుకు ఎంత బాకీ వున్నారు? ప్రైవేట్ వారికి ఎంత బాకీ వున్నారు? గవర్నమెంట్ అలాట్ చేసిన ల్యాండ్‌లో సీలింగ్ పోను ఎంత ల్యాండ్‌ను అమ్ముకోవడానికి పర్మిషన్ కోసం అప్లై చేశారు? ఎవరెవరు చేశారు? ఎక్కడెక్కడ అప్లై చేశారు. ఈ విషయాలన్నీ తెలియజేయాలని మంత్రి గారికి మనవి చేస్తున్నాను. అట్లాగే సాఫ్ట్‌వేర్ మరియు హార్డ్‌వేర్ ఇండస్ట్రీస్ గురించి కూడా చెప్పమనండి సార్......

جناب سید احمد پاشاہ قادری۔ یہ ایک اہم مسئلہ ہے۔ خاص بات یہ ہیکہ کانگریس پارٹی کے انتخابی منشور میں وعدہ گیا تھا کہ جو بھی صنعتیں بند ہو گئیں ہیں انہیں دوبارہ شروع کیا جائے گا ۔ سب سے زیادہ صنعتیں شہر حیدرآباد میں ہیں ۔ زیادہ سے زیادہ جو صنعتیں بند ہو گئیں ہیں وہ شہر حیدرآباد میں ہیں ۔ اسکے بعد ملگنڈہ' نیلور اور کھمم کے علاوہ تمام اضلاع میں بھی صنعتیں بند ہو گئیں ہیں۔ نئی حکومت تشکیل پاکر دو سال کر عرصہ ہوچکا ہے لیکن صرف 49 صنعتوں ہی کو دوبارہ شروع کیا گیا ہے ۔ ابھی تقریباً 40 ہزار صنعتیں بند ہیں ۔ اگر اس رفتار سے کام ہوگا تو' میں سمجھتا ہوں کہ کئی سال لگ جائیں گے ۔ میں پوچھنا چاہتا ہوں کہ کانگریس پارٹی اپنے انتخابی منشور میں جو وعدے کئے تھے اسمیں کوئی پیش رفت نہیں ہوئی ہے ۔ اپنے منشور میں کہا تھا کہ بند صنعتوں کو دوبارہ شروع کردیا جائے گا لیکن آج تک اس میں کوئی پیش رفت نہیں ہوئی ہے ۔ اضلاع کے علاوہ شہر حیدرآباد میں زیادہ تر صنعتیں بند ہیں ۔ شہر حیدرآباد میں جملہ 8,810 صنعتیں درج رجسٹرڈ ہیں اسمیں سے 3,000 ہزار صنعتیں بند ہیں اِن صنعتوں کو دوبارہ شروع کرنے کیلئے کوئی بجٹ نہیں رکھاگیا۔ اگر دو سال میں بند ہوئی صنعتوں کو دوبارہ شروع کرنے کا یہ حال ہےتو پانچ سال میں صنعتوں کو دوبارہ شروع کرنے کی جو پالیسی ہے وہ مکمل فیل ہو جائے گی ۔

---

డా. జె.గీతా రెడ్డిః అధ్యక్షా, గౌరవ సభ్యులు గఫూర్ గారు పిఎఫ్, గ్రాట్యూటీ గురించి అడిగారు. అవి లేబర్ డిపార్ట్ మెంట్ కిందికి వస్తాయి.

శ్రీ ఎమ్. ఎ గఫూర్ః ఏమి ఆన్సర్ సార్ ఇది? Sir, the Minister is misleading the House.

MR. SPEAKER The question is related to revival of sick units.

డా. జె. గీతా రెడ్డిః వారు పి ఎఫ్ , అంట్ గ్రాట్యుటీ గురించి అడిగినందున దే కమ్ అండర్ లేబర్ లాస్ అండ్ ఐ డి యాక్ట్ అని చెబుతున్నాను. This is under the consideration of Labour Department. తరువాత డి బి ఆర్ మిల్స్ గురించి అడిగారు. దానికి సంబంధించిన ల్యాండ్ ఇస్యూ సుప్రీం కోర్టులో వుంది. It is being looked after by the Revenue Department. ఇక రిపబ్లిక్ ఫోర్జ్ కంపెనీ గురించి చెప్పారు. అది క్లోజ్ అయ్యింది. The High Court has appointed the Liquidator and assets were sold by the Liquidator ఇక గఫూర్ గారు రాయలసీమ పేపర్ మిల్లు గురించి కూడా మాట్లాడారు.

ఉ.9.20

గఫూర్‌గారికి గుర్తు చేయవలసిందేమంటే, రాయలసీమ పేపర్ మిల్లును తెరిపించాం, దాంట్లో వారి ఇన్వాల్వ్‌మెంటు కూడా వుంది. దీనికి సంబంధించి జీ.ఓ. ఇష్యూ అవుతోంది.

మిస్టర్ స్పీకర్ ః గఫూర్‌గారూ, లేబర్ కాంపోనెంట్ గురించి అడిగితే మంత్రిగారు ఏమి చెబుతారు, it falls under Labour Ministry. Even then she is telling that it is under consideration. Concerned Minister will give you answer on the Labour component.

డా. జె. గీతారెడ్డి : పి. జనార్ధన్‌రెడ్డి గారు మాట్లాడుతూ, డిబిఆర్ మిల్స్ గురించి అడిగారు. It is still being looked after, we will give him specific answer. రివైవల్‌కు సంబంధించి State Industries Promotional Board ఒకటి వుంటుంది. దీంట్లో ఏవైతే రివైవల్‌కు వస్తాయో వాటి గురించి తర్వాత డెసిషన్ తీసుకుంటాం .

MR. SPEAKER : Last supplementary from Kishan Reddy

శ్రీ జి. కిషన్ రెడ్డి : అధ్యక్షా, నేను చాలా స్పెసిఫిక్‌గా ప్రశ్న అడిగాను. ఖాయిలా పడిన పరిశ్రమల పునరుద్ధరణకు సమగ్ర మైన ప్రణాళిక ఏదైనా వుందా? వుంటే అదేమిటి అని అడిగాను. ఈ గవర్నమెంటు వచ్చి రెండు సంవత్సరాలు పూర్తి అయింది, మరి ఈ రెండు సంవత్సరాలలో మీరు ఎన్ని పరిశ్రమలను పునరుద్ధరించారు. ఇంకా మూడు సంవత్సరాలే మిగిలింది, కాబట్టి ఇప్పటి వరకు ఎన్ని ఇండస్ట్రీస్‌ను పునరుద్ధరించారు? ఖాయిలా పడిన ఓల్డ్ ఇండస్ట్రీస్‌ను, ఇండస్ట్రియల్ ఎస్టేట్స్‌ను పునరుద్ధరించ కుండా కొత్త ఇండస్ట్రీస్‌ను ఏర్పాటు చేస్తున్నారు. It is not adversely affecting the industries అని నేను అన్నట్లుగా చెప్పారు, నేను ఆ రకంగా అనలేదు. మంత్రిగారు ఇచ్చిన జవాబులో నే తప్పుగా ఇచ్చారు. Adverse affect ఉంటుందని నేను అనలేదు. పాత పరిశ్రమలను రివైవ్ చేయకుండా కొత్త వాటిని ప్రారంభిస్తే, పాత వాళ్లు రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తారు, అదే విధంగా కొత్త వాళ్లు కూడా రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తారు . కాబట్టి కార్మికుల గోడు వినండని నేను చెబితే అది వారికి ఉప న్యాసమనిపిస్తోంది. నిన్న మీరు కొంత సమాచారాన్ని ప్లానింగ్ డిపార్టుమెంటు నుంచి ఈ అసెంబ్లీలో ఇచ్చారు. గత పదేళ్ల కాలంలో కార్మికులకు అతి తక్కువ ఉపాధి దొరికిన కాలం ఈ రెండు సంవత్సరాలే. 2003-04 లో 3464 మందికి ఉపాధి దొరి కింది, ఇది గవర్నమెంటు వారికి ఎకనామిక్ సర్వే . 2004-05 లో 6852 మంది ఉంటే, 1975 నుంచి ఇంతవరకు కార్మికులకు తక్కువ ఉపాధి దొరికిన సంవత్సరాలు ఈ రెండు సంవత్సరాల్లోనే. వీళ్లేమో కొత్త పరిశ్రమలను ఏర్పాటు చేస్తామంటున్నారు, చూస్తూ చూస్తూ రెండు సంవత్సరాలు అయిపోయింది, ఎప్పటిలోగా ఖాయిలా పడిన పరిశ్రమలను పునరుద్ధరిస్తారో చెప్పాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ఎం .ఎ. గఫూర్ : అధ్యక్షా, స్పెసిఫిక్‌గా ప్రభుత్వాన్ని నేను ఒకటే అడుగుతున్నాను. ఇది కొత్తగా వచ్చిన సమస్య కాదు, పరిశ్రమల మూసివేతన్నది రాష్ట్రంలో వారసత్వంగా వస్తోంది. సెంట్రల్ గవర్నమెంటు చెప్పిందని రాష్ట్రంలో చాలా పెద్ద ఎత్తున 38797 ఇండస్ట్రీస్‌ను మూసేశామని మంత్రిగారు చెప్పారు. వీటికి చెందిన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అంతా వృధా అవుతోంది. వేల కోట్ల పెట్టుబడులు పోతున్నాయి, పైగా దీంట్లో worst sufferers కార్మికులే. లేబర్‌కు సంబంధించిన విషయంపై ముఖ్యమంత్రిగారిని స్పందించమని చెప్పండి, ఎందుకంటె ఇది గవర్నమెంటు జాయింట్ రెస్పాన్సిబిలిటీ. పరిశ్రమలు మూతపడడం వల్ల కార్మికులు ఆకలితో చచ్చిపోతున్నారు. వారికి చట్టబద్దంగా రావలసినవి కూడా రావడం లేదు. కాబట్టి ఏదైనా ఇన్సూరెన్స్ స్కీము పెట్టి వర్క ర్స్‌కు రిలీఫ్ ఇస్తారా లేదా? సెంట్రల్ గవర్నమెంటులో నేషనల్ రెన్యువల్ ఫండ్ వుంది, అలాంటి ఫండ్‌ను క్రియేట్ చేయండి, కార్మి కులను ఆదుకోండి. సెంట్రల్‌లో వున్న ఎన్.ఆర్.ఎఫ్ లాగా ఇక్కడ కూడా అలాంటి ఫండ్ ను క్రియేట్ చేసి కార్మికులను ఆదుకోవా లని ఈసందర్భంగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ చాడ వెంకటరెడ్డి : అధ్యక్షా, రాష్ట్రంలో 38697 యూనిట్లను మూసేశారు. 278 యూనిట్లను తెరవడానికి ఆలోచిస్తు న్నట్లు చెప్పారు. తెరవడం కాదు, వేలాది పరిశ్రమలు మూసివేసినపుడు అందులో పని చేసే లక్షలాది కార్మికుల కుటుంబాలు బజా రున పడుతున్నాయి. వారి రిలీఫ్‌కు సంబంధించి ప్రభుత్వం ఇప్పటి వరకు స్పష్టమైన వైఖరిని ఆలోచించడం లేదు. దానికి సంబంధించి మంత్రిగారు ఇచ్చిన సమాధానం సరైన పద్ధతిలో లేదు. అంతర్గాం స్పిన్నింగ్ మిల్లు గాని, ఇతరత్రా వాటిల్లో పని చేసే కార్మికులు ఇప్పటికీ ఆకలి చావుల్లో వున్నారు. పత్రికలలో చూస్తున్నాం, ఆ విషయం మీకు కూడా తెలుసు . 278 యూనిట్లను తెరుస్తున్నట్లుగా చెప్పారు కదా, అవి ఏమిటి, వాటిని ఎక్కడ తెరుస్తున్నారు? సిక్ ఇండ్రస్ట్రీస్ గురించి చెప్పమంటే, బ్రహ్మాండంగా

పాలసీ ఉందని చెప్పడంలో అర్థం లేదు. మూసేసిన పరిశ్రమలకు సంబంధించి ప్రభుత్వ వైఖరేమిటి? ఆకలి చావులతో అలమటిస్తూ బజారున పడిన కార్మికులను ఎలా ఆదుకుంటారో స్పష్టంగా చెప్పాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

SRI AKBARUDDIN OWIAISI : Sir, I would like to raise two questions. One is, with regard to the budget allocation earmarked for the revival of sick units, because the Government have made no allocations during the last two years for the revival of sick units. But I am surprised to see that Rs.3.00 crores have been earmarked in the previous budgets for the so-called study of SSI sick units. But I do not know as to what is that so-called study and the Minister would kindly explain me about the same. I want to know as to what was the study made by them and what was the report submitted by them?

Sir, in the economic survey, it was mentioned about the revival of certain SSI units. The Hon'ble Minister has to say as to whether the statement was right or wrong. It says that " 59 cases have been considered for relief and concession of sick units with a view to revive them. "

Sir, pace in which revival exercise is going on in our State is very slow. It is an irony that out of 40,000 sick units, so far only 59 have been taken up for revival. Sir, at this rate it would take another one hundred years to revive the all-40,000 units. Sir, I would like to have a specific answer on this from the Government.

MR. SPEAKER : Owaisi Saab, here are two things. The question is with regard to revival of sick units. But there one other component is involved in this, namely, the welfare of the labour working in such units. That should be looked after by another department. Here, the question is related to the industrial aspect. As far as labour welfare is concerned, the Ministry of Labour will look into that. Here, whatever information is available with regard to sick industries, the Government is ready to furnish the same to the House.

శ్రీ వై. రామకృష్ణుడు (తుని) ః అధ్యక్షా, మంత్రిగారు స్పెసిఫిక్‌గా సమాధానం చెప్పకుండా ఒకదానికొకటి లింకు పెట్టి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు. క్వశ్చన్ చాలా క్లియర్‌గా వుంది. కాంగ్రెస్ పార్టీ వాళ్లు తమ ఎన్నికల మేనిఫెస్టోలో చాలా సుస్పష్టంగా చెప్పారు, మేము అధికారంలోకి వచ్చిన మొదటి రోజునుంచే రాష్ట్రంలో ఉన్న అన్ని సిక్ ఇండస్ట్రీస్‌ను రివైవ్ చేస్తామని చాలా స్పెసిఫిక్‌గా చెప్పారు. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇప్పటి వరకు మూడు బడ్జెట్లు ప్రవేశపెట్టారు. మూడు బడ్జెట్లలో కూడా ఇండస్ట్రీస్‌కు చేసిన ఎలోకేషన్స్ చూస్తే చాలా తక్కువగా చేశారు.
ఉ.9.30

ఈ రోజు ఉన్న ముఖ్యమంత్రిగారు ఎన్నికల ముందు తెలుగుదేశం హయాంలో ఉన్న సిక్ యూనిట్సును మేము అధికారంలోకి వస్తే రివైవ్ చేస్తామని హామీ ఇచ్చారు. ఆ విధంగా వాగ్దానం చేశారు. మొత్తం ఎన్ని స్మాల్ స్కేల్ యూనిట్సున్నాయి? వాటిలో ఎన్ని సిక్ అయ్యాయి? ఎన్నింటిని రివైవ్ చేయడానికి ప్రయత్నం చేశారు? వాటికి ఎంత డబ్బు ఎలకేట్ చేశారు? డీటెయిల్డ్‌గా చెప్పాలి. లేబర్ డిపార్ట్‌మెంట్ వేరు, లేబర్ మినిస్టర్ వేరు. The labour is connected with the sick units. వాటిని రివైవ్ చేయలేకపోయారు. మూసివేసిన సిక్ యూనిట్సులో ఎంతమంది లేబర్ ఎఫెక్ట్ అయినట్టు కనిపిస్తుంది? ఎకనామిక్ సర్వే, అలకేట్ చేసిన బడ్జెట్ కాని చూస్తే ఒక సిక్ యూనిట్ కూడా రివైవ్ చేయడానికి ప్రయత్నం చేయలేదు అనేది కనిపిస్తుంది. దానికి సమాధానం చెప్పండి. దాటవేసే పద్ధతి మంచిది కాదు. ఇండస్ట్రియల్ పాలసీ తయారు చేశామని మంత్రిగారు చెప్పారు. మంత్రిగారు వచ్చేటప్పటికి అంతకుముందున్న ఇండస్ట్రియల్ పాలసీని మార్చారా లేక దానినే కంటిన్యూ చేశారా?

(అంతరాయం)

శ్రీ నాయిని నర్సింహారెడ్డిః అధ్యక్షా, వారికి అవకాశం ఇచ్చి, మాకెందుకు అవకాశం ఇవ్వరు?

డా.జి.విజయరామారావు: అధ్యక్షా, అన్ని పార్టీలకు ఇచ్చి మాకు ఎందుకు ఇవ్వరు?

(టిఆర్ఎస్ పార్టీ సభ్యులు శ్రీ నాయని నర్సింహారెడ్డి వెల్ వద్దకు వచ్చి ఎందుకింత పక్షపాతం? అని స్పీకర్‌ను ఉద్దేశించి అన్నారు.)

శ్రీ కె.రోశయ్య: నర్సింహారెడ్డిగారూ, మీ కోపాన్ని ప్రదర్శించడానికి ఛెయిర్‌ను ఉద్దేశించి అలా పక్షపాతంగా ఉంటున్నారంటే ఎలా? ఆ మాటను ఉపసంహరించుకోండి. మీరు టైమ్ అడగండి. టైమ్ లభ్యం కాకపోతే ఛెయిర్‌కు ఆపాదిస్తారా? మర్యాద కాదు. మీరు శాసనసభకు కొత్తగా వచ్చిన వారు కాదు. మనందరం సభాపతిని గౌరవించాలి.

MR. SPEAKER: Please resume your seats. You will not be given opportunity because your names are not listed in the question. క్వశ్చన్స్ అడిగేటప్పుడు వీలైనంత వరకు అందరికీ అవకాశంఇవ్వడానికిప్రయత్నిస్తాము. మాకు మైకు ఇస్తేనే న్యాయం జరిగినట్లు, మైకు రాకపోతే న్యాయం జరగలేదనడం బాగుండదు. ఈ ప్రశ్న పైన సభ్యులు వారి అభిప్రాయం చెప్పే ప్రయత్నం చేస్తున్నారు. ఒక సమయంలో మీకు అవకాశం రావచ్చు. ఒక సమయంలో వారికి అవకాశం రావచ్చు. దీనిలో మీ పేరు లేదు. ఇన్‌స్పైట్ ఆఫ్ దట్ , నేను ప్రయత్నం చేస్తున్నాను. ప్రతి ప్రశ్నపై అన్ని రాజకీయ పార్టీల వారూ అడగాలని ఏ రూల్ లేదు. ఏ ప్రశ్న ఎవరు వేస్తే వారికి మొదట అవకాశం వస్తుంది. టైముంటే మిగతా వారికి ఇవ్వడానికి ప్రయత్నంచేస్తాము. కొన్ని సందర్భాలలో అటు సైడు వారికి, కొన్ని సందర్భాలలో ఇటు సైడు వారికి ఇస్తాము. But the tone and tenor, with which he is talking, he needs to be disciplined. ఇది శాసనసభ. It is not something else. We are bound and guided by certain rules and regulations. రూల్సు రెగ్యులేషన్స్‌కు లోబడి నడుపుకంటాము. మీరు ఫ్లోర్ లీడర్ యు హావ్ టు అడ్వయిజ్ యువర్ మెంబర్స్.

శ్రీమతి జె.గీతారెడ్డి: అధ్యక్షా, అక్బర్ చెప్పినట్లుగా తప్పనిసరిగా డిస్ట్రిక్ వైజ్ లిస్టు పంపిస్తాను. I hope that he will accept it. So far only fifty nine cases - అన్ని కేసులలో ఇది చాలావరకు ప్రయివేటు యూనిట్సు. We are offering them help. ఆ హెల్ప్ ఎంతమంది తీసుకుంటారో ప్రయివేటు ఓనర్ పైన డిపెండ్ అయి ఉంటుంది. రామకృష్ణుడుగారు చెప్పినట్లుగా we have a State Level Inter Institutional Bankers Committee.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్: కైండ్లీ అడ్వయిజ్ యువర్ మెంబర్ వారికి ఏమైనా అభ్యంతరాలుంటే సందర్భాన్ని బట్టి అవకాశం వచ్చినపుడు అడగాలి. What is that behaviour? I have already advised him and he just cannot go on like this.

DR. J. GEETHA REDDY: There is a State Level Inter Institutional Bankers Committee consisting of the representatives of Reserve Bank of India and it is chaired by the Secretary, Industries Department. వీళ్లు సిక్ యూనిట్సును కన్‌సిడర్ చేస్తారు. వారిని ఆంధ్రప్రదేశ్‌లో ఎలా రిహాబిలిటేట్ చేయాలని చూస్తారు. డిస్ట్రిక్ట్ లెవెల్‌లో డిఎల్‌సిలు సబ్‌స్టిట్యూట్ అయి ఉన్నాయి. డిస్ట్రిక్ కలెక్టర్ ఛైర్మన్‌గా ఉంటారు. ఇందాక చెప్పాను. We have had a policy in G.O.Ms.No.359 that was issued in the year 2001. దానిని ఇంకా బలపరుస్తూ సహకరించాలని ముందుకు వస్తున్నాము. I will come back to the policy again. As far as the fund is concerned ఇప్పటి వరకు రు.3 కోట్లు 48 ఎపి స్మాల్ స్కేల్ సిక్ యూనిట్స్ రివైవల్ ఫండ్ అని ఉంది. మేము ఇంకా రు.20 కోట్లు అడుగుతున్నాము. రివైవల్

అండ్ రిహాబిలిటేషన్ ఫండ్ పాలసీ గురించి మాట్లాడితే ఎగ్జిస్టింగ్ పాలసీ. దానిని టోటల్‌గా చేయలేదు. అందులో 359 పాలసీకి యుఎల్‌సి యాక్ట్ కంటిన్యూ చేస్తున్నాము. సెకండ్ దానికి డేట్ ఇవ్వలేదు. At that time no interest rebate was given in the policy. ఇప్పుడు మేము 6 శాతం అడిషనల్ ఫైనాన్షియల్ ప్యాకేజ్ క్రింద రిబేట్ ఇస్తున్నాము. If there is 13% or 11% interest then the Government will bear 6% interest. ఈ విధంగా పెద్ద ఫైనాన్షియల్ హెల్ప్ ఇచ్చినట్లు అవుతుంది. కమర్షియల్ ట్యాక్సెస్ దానిని మెరుగుపరిచాము. ముందు it can be deferred for two years. Any arrears in the commercial taxes could be deferred for two years. ఆ తరువాత ఇన్‌స్టాల్‌మెంట్సులో కట్టినప్పుడు నాలుగు ఇన్‌స్టాల్‌మెంట్సులో కట్టిచ్చేదిగా జి.ఒ.359 ఉండేది. And the recovery will be made in six half-yearly instalments. రెండు నుండి మూడు సంవత్సరాల వరకు ఇస్తున్నాము. ఆ విధంగా మేము వారికి సహాయ సహకారాలు అందిస్తున్నాము. బ్యాంకర్సుతో అందరూ మాట్లాడడం జరిగింది. The banks will definitely come and identify the eligibility and feasibility. ఎల్జిబిలిటీ, ఫీజిబిలిటీ చూసి కమీషనర్ ఆఫ్ ఇండస్ట్రీస్‌కు పంపిస్తే స్టేట్ సిక్ ఇండస్ట్రీస్ రివైవల్ అండ్ రిహాబిలిటేషన్ ప్యాకేజి అందిస్తాము. And a board is constituted under the chairmanship of Hon'ble Chief Minister. కరెంటు విషయంలో ముందున్న రాయితీల కంటే ఇప్పుడు వి ఆర్ ఆస్కింగ్ ఫర్ వన్ టైమ్ సెటిల్‌మెంట్ చేస్తే రు.5 లక్షలు ఇస్తాము. మూడు, నాలుగు ఇన్‌స్టాల్‌మెంట్సు చేస్తే రు.3లక్షల చొప్పున రు.9 లక్షలకు ఇచ్చే విధంగా సహకారం చేస్తున్నాము. దిస్ గవర్నమెంట్ ఈజ్ టోటల్లీ ప్రో ఇండస్ట్రీ.

శ్రీ కె. రోశయ్యః వన్స్ అగైన్ ఐరెక్వెస్ట్ నర్సింహారెడ్డి. వారు ఆ వర్డ్‌ను విత్‌డ్రా చేసుకుంటే గౌరవ ప్రదంగా ఉంటుంది. ఛెయిర్‌కుఅప్పీల్‌చేస్తున్నాను ఆవర్డ్‌ను ఎక్స్‌పెంజ్ చేయండి

ఉ. 9.40

శ్రీ నాయని నరసింహారెడ్డి: సస్పెండ్ చెయ్యండి, ఏమైనా చెయ్యండి. నాకు ఏమి పరవాలేదు. నాకు నా ప్రజలు ఉన్నారు.

శ్రీ కె. రోశయ్య: విజయరామారావు గారు! మీరైనా చెప్పండి. నేను సస్పెండ్ చేస్తానని అన్నానా? వారు చాలా ఆవేశంతో ఊగిపోతూ మాట్లాడుతున్నారు.

MR. SPEAKER: The attitude of the Member is not in good taste. The way he came, the way he behaved is not good.

డా.జి. విజయరామా రావు : అధ్యక్షా, అధ్యక్షా, we were expressing our anger, we were agitating but we did not use any unparliamentary language.

శ్రీ కె. రోశయ్య : మైక్ ఇవ్వకుండానే వారు మాట్లాడినటువంటి మాటలు గౌరవప్రదంగా లేవు.

MR. SPEAKER: Requesting for an opportunity is one aspect. You are denied opportunity because your names are not listed in the question. I have been telling the same repeatedly.

డా. జి. విజయరామా రావు: అధ్యక్షా, మా సభ్యులు అన్‌పార్లమెంటరీగా వాడరాని పదాలేవి వాడలేదు. కాకపోతే ఆయన టోన్ చాలా గట్టిగా ఉంది. మామూలుగా మాట్లాడినదానిని ఇంకొక రకంగా అర్థం చేసుకుంటే ఎట్లా సార్? పలానా వార్డ్ అన్‌పార్లమెంటరీ అని చెప్పండి.

MR. SPEAKER: Vijayarama Rao garu, his attitude will only lower the dignity of the House. I know how to discipline the Members. But this is not proper.

DR.G. VIJAYARAMA RAO: He was only expressing his protest, sir.

శ్రీ నాయని నరసింహారెడ్డి: మాకు ఛాన్స్ ఇవ్వమని అడిగాను.

MR. SPEAKER: Requesting for an opportunity is one aspect but మీ పేరు క్వశ్చన్ లిస్ట్‌లో లేదు. సభా సమయాన్ని చూసి అందరికి అవకాశం ఇచ్చే ప్రయత్నం చేస్తున్నాను. ఛైర్ నుండి repeatedly I told the samething. పది ప్రశ్నలు లిస్ట్ అయి ఉంటాయి. పది ప్రశ్నల పైన అన్ని రాజకీయ పార్టీల నుండి మాట్లాడించాలనే సాంప్రదాయం లేదు. పరిస్థితులను బట్టి, అవకాశాలను బట్టి వీలైనంత మందికి మాట్లాడే అవకాశం ఇస్తున్నాము. దానిని అందరూ గమనించాలి. ఏదైతే నరసింహారెడ్డి గారు మాట్లాడారో, ఆయన బిహేవియర్ ఏదైతే ఈ హౌస్‌లో ఉందో this will only lower the dignity of the House. In future, he should be advised to restrain himself. In case, he continues to do so, the chair will be compelled to name him.

డా.జి. విజయరామా రావు: మాకు రోజు అవకాశం ఇవ్వడం లేదు.

శ్రీ నాయని నరసింహారెడ్డి: నేను ఏమి మాట్లాడాను సార్, నాకు అవకాశం ఇవ్వమని అడిగాను అంతే.

మిస్టర్ స్పీకర్: మాట్లాడే పద్ధతులుంటాయి. ఈ విధంగా చేయడం బాగుండదు. సభా గౌరవాన్ని కాపాడే బాధ్యత మనందరి పైన ఉంటుంది.

డా.జి. విజయరామా రావు: ఈ హౌస్‌లో ...

(INTERRUPTIONS)

మిస్టర్ స్పీకర్: గవర్నమెంట్ రిప్లై ఇచ్చింది. Now, the issue is closed. I am going to the next question. ......

శ్రీ జి. కిషన్ రెడ్డి: అధ్యక్షా, కార్మికులలో ....

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి తీవ్ర అంతరాయం)

MR. SPEAKER: I will come to you. ప్రొటెస్ట్ అంటేనే ఆయనకు అవకాశం ఇచ్చాను. ప్రొటెస్ట్ అని చెప్పారు, I will come to you అని చెప్పాను. లీడర్ అఫ్ ది అపోజిషన్ నుండి ప్రొటెస్ట్ అని వినిపించింది.

శ్రీ పై. రామకృష్ణుడు: అధ్యక్షా, లీడర్ అఫ్ ది అపోజిషన్‌కి ఛాన్స్ ఇవ్వండి.

MR. SPEAKER: If Leader of the Opposition wants, he will get a chance.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు (కుప్పం ): అధ్యక్షా, మీ ద్వారా మంత్రి గారికి ఒకసారి రిమైండ్ చేస్తున్నాను. ఒకసారి మీ ఎలక్షన్ మ్యానిఫెస్టో చదువుకుంటే బాగుంటుంది. ఎన్నికలు ముందు ఏమి చెప్పి ఇప్పుడు ఏమి చేస్తున్నారో ప్రజలకు తెలియజేయవలసిన అవసరం ఉంది.

(అధికార పక్షానికి చెందిన శ్రీ పి. జనార్ధన రెడ్డిచే అంతరాయం)

మిస్టర్ స్పీకర్: చంద్రబాబు నాయుడు గారు మీరు కంప్లీట్ చెయ్యండి.

(అంతరాయం)

MR. SPEAKER: Please resume your seats.

(అంతరాయం)

SRI P. KESAV: (Addressing Sri Kanna Lakshminarayana) Is it the way to behave? ఏ విధంగా ఉండాలో మంత్రులకు చెప్పండి, మాకు చెబుతారేమిటి?

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: ఎన్నికల మ్యానిఫెస్టో ఒకసారి చూస్తే, పేజి నెం. 11లో కొత్త వ్యూహాలు రచించడం ద్వారా మూత పడిన పరిశ్రమలను మళ్లీ ప్రారంభించడానికి కాంగ్రెస్ పార్టీ అత్యధిక ప్రాధాన్యతనిస్తుంది, గత పదేళ్ల కాలంలో అనేక చిన్నతరహా, కుటీర పరిశ్రమలు మూసివేయడం, అనేక మంది పారిశ్రామిక కార్మికులకు ఉద్యోగాలు లేకుండా చేసారు, ఈ రెండు రకాల పరిశ్రమలలో తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఉపాధి అవకాశాలు కల్పించవచ్చు, దానికి తోడు ప్రభుత్వ ఆదాయవనరులు కూడా పెరుగుతాయి. సరళీకృత ఆర్థిక విధానాలు ప్రారంభం అయిన తరువాత ప్రభుత్వ రంగం, వెనుకబడిన దిశలో గ్రామీణ పట్టణ ప్రాంతాలలో యువజన ఉపాధి అవకాశాలు పెంపొందించుకోవడానికి ఈ రెండు రంగాలు బాగా ఉపకరిస్తాయని చెప్పారు. ఇరవై లక్షల రూపాయల వరకు చిన్నతరహా, కుటీర పరిశ్రమలకు ఇవ్వాలని కేంద్రప్రభుత్వం పెట్టుబడి పెట్టిందని చెప్పి ......

మిస్టర్ స్పీకర్: ప్రశ్నలు అడగండి.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను తప్పకుండా నిలదీయవచ్చు. తప్పులేదు.

(అంతరాయం)

అపోజిషన్ పార్టీ అంత గట్టిగా మాట్లాడితే మీరు కాదంటున్నారు.

MR. SPEAKER: I will advise everybody.

SRI N. CHANDRABABU NAIDU: సమాధానం చూస్తే, 'B' చూస్తే, If so, the number of industries which have been identified as sick industries; the number of industries revived therein; అంటే దానికి సమాధానం చెప్పారు. (c) చూస్తే, whether there is any comprehensive plan for the revival of sick industries; if so, the details thereon; అంటే, యస్, సార్ అన్నారు. Government of Andhra Pradesh has introduced a scheme for revival of sick small-scale industries and Non-BIFR units vide G.O.Ms.No.359, Industries & Commerce (IP) Department, dated 25-067-2001, which is under revision. మూడవ బడ్జెట్‌కు మనం వచ్చాము. మూడు కోట్లే మేము రివైవల్‌కి పెట్టామంటున్నారు. ఒక్క పైసా కూడా ఖర్చు పెట్టలేదు. తెలుగుదేశం పార్టీ ఇచ్చిన జి.ఒను పెట్టుకొని మాట్లాడుతున్నారు తప్ప మరొకటి కాదు. ఒక్క చర్య కూడా తీసుకోలేదు. ఇంత వరకు ఏమి చేసారు, ఎంత మందికి ఉపాధి కల్పించారు, ఎన్ని ఇండస్ట్రీస్‌ని రివైవ్ చేసారని స్పష్టంగా అడుగుతున్నాను. అవి చెబితే, దాని పైన ఏమి చెయ్యాలో మేము ఆలోచిస్తాము.

డా.జె.గీతారెడ్డి: సార్, the Government is a continuous process. వారు స్టార్ట్ చేసిన జి.ఒ. 359ని స్ట్రెంగ్తెన్ చేస్తూ, యాడ్ చేస్తామని ఇందాక నేను చదివాను. అప్పుడు వారు హౌస్‌లో లేరనుకుంట. Every Government will perform its job. And if the next Government comes then it will continue the same. దానిని ఒప్పుకోవాలి. అంతా మేమే చేసామంటే - that is not the way ...

(అంతరాయం)

MR. SPEAKER: How can all of you register your protest at a time?

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, ఇది చాలా దారుణం. నిన్న ఫ్యాబ్ సిటీ వస్తే , మా ఘనత అంటున్నారు. ఇక్కడ సిక్ ఇండస్ట్రీస్ అన్నీ రివైవ్ చేస్తామని స్పెసిఫిక్‌గా హామి ఇచ్చారు. ఆ ఆలోచన చేయడం లేదు. రివైవ్ చేయబోతున్నామని ఒకటి, రెండు సార్లు ముఖ్యమంత్రి గారు స్టేట్‌మెంట్ కూడా ఇచ్చారు. ఇంతవరకూ ఏమి చెయ్యలేదు. ఫిబ్రవరి, 7, 2005 న నాచారం పారిశ్రామిక వాడలో ముఖ్యమంత్రి గారు స్టేట్‌మెంట్ ఇచ్చారు. ఈరోజు 38 వేల ఇండస్ట్రీస్ అన్నీ సిక్ అయ్యాయి, రెండు లక్షల మంది ఉద్యోగాలు పోయాయి, వీటిని రివైవ్ చేస్తామని చెప్పారు. ఇప్పుడు రివైవ్ చేసే పరిస్థితులలో లేరు.

ఉ 9.50

ఇంతకు ముందు మిత్రులు ఒకటి అడిగారు. ఇండస్ట్రియల్ ఎస్టేట్స్ అన్నీ కూడా రియల్ ఎస్టేట్స్‌గా చేసుకుంటున్నారు. దానికి కూడా స్పష్టమైన సమాధానం చెప్పమంటే చెప్పే పరిస్థితి లేదు. గవర్నమెంట్ ల్యాండ్ ఇచ్చినప్పుడు మళ్లీ ఆ ల్యాండ్ వాళ్లు రియల్ ఎస్టేట్ గా చేసుకుంటే దానికి తప్పకుండా రిస్ట్రిక్ట్ చేయవలసిన అవసరం ఉంది. దానికి కూడా మీరు సమాధానం చెప్పే పరిస్థితిలో లేరు. ఏదైతే ఎన్నికలలో హామీ ఇచ్చారో ఆ హామీకి విరుద్ధంగా ఈ రెండు సంవత్సరాలలో మీరు ఒక్క ఇండస్ట్రీ కూడా రివైవ్ చేయలేకపోయారు. ఒక్క ఉద్యోగం కూడా సిక్ ఇండస్ట్రీలో ప్రొవైడ్ చేయలేకపోయారు. దానికి మా పార్టీ పూర్తిగా నిరశన తెలయజేస్తు మేము వాకౌట్ చేస్తున్నాము.

(తెలుగు దేశం పార్టీ శాసన సభ్యులు వాకౌట్ చేశారు)

**డా.జి.** విజయరామా రావు:- రాష్ట్ర వ్యాప్తంగా 38797 పరిశ్రమలు మూత పడ్డాయి. ఖాయిలా పడిన పరిశ్రమలను పునరుద్ధరించడానికి తీవ్రమైన కృషి కానీ, ప్రయత్నం కానీ ప్రభుత్వం పక్షాన స్పష్టంగా ఎక్కడా కూడా లేదు. ఇందులో లక్షలాదిమంది కార్మికులు రోడ్డున పడ్డారు. బయటకు వచ్చారు. మూతపడిన పరిశ్రమలు అలాగే కొనసాగుతుండడం వల్ల ఈ ప్రశ్న పైన మా పార్టీ వైఖరి తెలియజేయడానికి కానీ, మాలో ఏ ఒక్క సభ్యునికి గానీ మాట్లాడడానికి అవకాశం ఇవ్వలేదు. ప్రశ్నకు సరైన సమాధానం ప్రభుత్వ పరంగా రానందుకు టిఆర్ఎస్ పక్షాన మేమంతా వాకౌట్ చేస్తున్నాము.

(టిఆర్ఎస్ శాసన సభ్యులు వాకౌట్ చేశారు)

శ్రీ నోముల నర్సింహయ్య:- Sir the question is very clear. మంత్రి గారు వారి ప్రశ్నకు సంబంధించి whether there is any comprehensive plan for the revival of sick industries if so, the details thereon అంటే మంత్రి గారి సమాధానం ఇప్పుడే ఒక మెంబర్ అటునుంచి అరిచి అన్నారు. సి ప్రశ్నకు సమాధానం చూస్తే జి.ఒ.ఎమ్.ఎస్ నెంబరు 359, తేది 25.6.2001 – మేము అనేది కాంప్రెహెన్సివ్ ప్లాన్ ఎందుకు ఉంది దీని ఉద్దేశ్యం ఏమిటి అంటే ఇండస్ట్రీ మూత పడిన తరువాత constitutional guarantee యజమాని గ్యారంటీ చేసిన గ్రాట్యుయిటీ కానీ కనీసం లేబర్‌కు ఇవ్వడానికి, వర్కర్స్‌కు ఇవ్వడానికి వీలు పడేలా చేయాలి. కాంప్రహెన్సివ్ ప్లాన్ అన్నది ఇంతకు ముందు ఉన్నది సరిపోదు. ఆ రకమైన ఇన్‌జస్టిస్ తొలగించగలుగుతారా? మేము ఎందుకు అంటున్నామంటే దీని విషయంలో – పెడతాము అంటే ఆశ, కొడతాము అంటే భయం సర్. మీరు ఎన్నికలలో వాగ్ధానం చేశారు. మీ మ్యానిఫెస్టోలో పెట్టారు. ఆ రకమైన బోర్డును ఏర్పాటు చేస్తాము రివైవ్ చేస్తాము అన్నారు. అందుకని మేము అడుగుతున్నాము. పి.వి. నరసింహా రావుగారు సరళీకృత విధానంలో మాత్ర పాపం వారు వేశారు కానీ ఇవన్నీ మూత పడ్డాయి. వారి చేతి మాత్ర వీరు వేశారు వైకుంఠ జాతర చేసే పరిస్థితులలో ఉన్నారు. మీరు ఎన్నికల వాగ్ధానాలలో చెప్పారు. ప్రజలు మిమ్ములను నమ్మారు. అధికారం ఇచ్చారు. కానీ మీరు తెలుగు దేశం పార్టీ వారు చేసిందే మేము చేస్తాము అంటే ఎలా? అది కరక్టు కాదు. అందుకని మేము అడుగుతున్నాము. దానిలో స్పష్టత ఉండాలి. 2001 లో ఇచ్చిన జి.ఓతో కాంప్రెహెన్సివ్ విధానం వస్తుంది అని భావిస్తున్నారు. దాని వల్ల వర్కర్‌కు కూడా గ్యారంటీ ఉంటుందని భావిస్తున్నారు. ఈ రోజు వర్కర్ బయటపడితే కనీసం అయిదు పైసలు ఇచ్చే పరిస్థితి లేదు. కోట్ల రూపాయలు ఉన్నాయి. మినిస్టర్ గారికి మా అపీల్ ఏమంటే, మా ప్రొటెస్ట్ ఎందుకంటే అమ్మా వారు ఇవ్వడానికి కేపబిలిటీ ఉంది. అయినా పైసా ఇవ్వడం లేదు. గవర్నమెంట్ ఇంటర్‌వెన్షన్ లేదు. అంటే రాజ్యం ఉన్నదా, లేదా? ఇప్పుడు వారు చెబుతున్న దానిలో యజమానికి సంబంధించి అన్ని విషయాలను ఆలోచించకుండా పరిశ్రమలకు మేము ముందుకు పోతున్నాము, ముందుకు పోతున్నాము అంటే వచ్చిన పరిశ్రమ లేదు. విజన్ 2020 అయింది. మీరు ఎటు పోతున్నారు?

మిస్టర్ స్పీకర్:- అన్ని ఇష్యూస్ వచ్చాయి. మీ ప్రొటెస్ట్ గురించి చెప్పండి.

శ్రీ నోముల నర్సింహయ్య:- ఇది చాలా ప్రధానమైన అంశం. ప్రధానమైన అంశంలో ప్రపంచీకరణ లో పరిశ్రమలు మూతపడుతున్న దానికి ప్రత్యామ్నాయం ఆలోచించకుండా, కాంప్రెహెన్సివ్ ప్లాన్ లేకుండా మంత్రి గారు దాటవేసే పద్ధతిలో మిగిలిన సభ్యులను అదరగొట్టే పరిస్థితిలో ఉండడం అత్యంత బాధాకరమైన విషయం. వారు ఎన్నికలలో చేసిన దానికి సంబంధించి మాటలకు, చేతలకు పొంతన లేదు. దానికి నిరసనగా మా సిపిఎమ్ పార్టీ ప్రొటెస్ట్ చేస్తూ వాకౌట్ చేస్తున్నాము.

(సిపిఎమ్ పార్టీ శాసన సభ్యులు వాకౌట్ చేశారు)

శ్రీ చాడా వెంకట రెడ్డి:- అధ్యక్షా,

మిస్టర్ స్పీకర్:- ఎవరైనా నిరశన తెలపాలంటే మాట్లాడండి. Those who want to make a protest, they should only speak.

శ్రీ చాడా వెంకట రెడ్డి:- మీరు చెప్పే దానిలో మీరు ఫోర్స్ చేస్తున్నారా, లేదా అన్నది వేరే విషయం.

మిస్టర్ స్పీకర్:- సాధారణంగా నిరశన తెలియజేయడానికి అవకాశం ఉంటుంది. వరుసగా లైన్‌లో నిరశన తెలియజేయడం అని కాదు. I am not forcing all of you to protest.

శ్రీ చాడా వెంకట రెడ్డి:- నిరసన తెలియజేయమంటారా, వద్దా?

MR. SPEAKER; I leave it to you. మీ అభిప్రాయం పైన ఆధారపడి ఉంటుంది.

శ్రీ చాడా వెంకట రెడ్డి:- అధ్యక్షా, ఈ రోజు చాలా బాధాకరమైన సన్నివేశం ఇది. ఏది ఏమైనా, వేలాది మంది పని చేసే కార్మికులు పరిశ్రమలలో ఉన్నారు. 38797 పరిశ్రమలు మూసివేయబడ్డాయి. తెరవబడే పరిశ్రమల పరిస్థితి చూస్తే 278 పరిశ్రమలు తెరిపించడానికి ప్రయత్నం చేస్తున్నామని మంత్రి గారు సమాధానం ఇచ్చారు. అవి కూడా తెరవడం లేదు. అవి పరిశీలనలో ఉన్నాయి. అందువల్ల ఈ పరిశ్రమలు మూసివేసినందు వల్ల కార్మికులు అంతా కూడా బజారున పడ్డ విషయం నేను ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరం లేదు. ఇదంతా ఎందుకు వచ్చిందంటే ప్రపంచీకరణ, సరళీకృత విధానం, ప్రైవేటైజేషన్ వచ్చిన తరువాత చిన్న చిన్న పరిశ్రమలు మూసివేసే ప్రక్రియ ఆరంభమైంది. భారత దేశం సుడిగుండంలో పడే పరిస్థితి ఏర్పడింది. అందువల్ల ఇదంతా ఈ ప్రభుత్వంలో వచ్చిందని నేను చెప్పడం లేదు. గత తెలుగుదేశం ప్రభుత్వం కాలం నుంచీ ఈ సుడిగుండం చుట్టుకుంది. ఈ సుడిగుండంలో ఉన్న పరిస్థితులలో లక్షలాదిమంది కార్మికులు బజారున పడ్డారు. మా కరీంనగర్ జిల్లా సిరిసిల్లలో కానీ, అంతర్గామ్ లో కానీ నిరశన తెలుపుతున్నారు. వారు ఇంకో పద్ధతిలో రాష్ట్ర వ్యాప్తంగా బజారున పడే పరిస్థితి ఉంది. అందువల్ల ఈ ప్రభుత్వం కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో రీహేబిలిటేషన్ బోర్డు ఏర్పాటు చేస్తాము అన్నారు. ఇప్పుడు చూస్తే రు. 3.00 కోట్లు మాత్రం అందులో కేటాయింపు చేశామని చెప్పారు. ఒక్క పైసా కూడా ఖర్చు పెట్టలేదు. గత తెలుగు దేశం ప్రభుత్వం జి.ఒ ఇచ్చేసి చేతులు దులుపుకుంది. ఇప్పుడు కూడా ఈ ప్రభుత్వం చేతలలో చూపెట్టడం లేదు. మాటలు మాత్రం చెబుతున్నది. ఆకలితో అలమటిస్తున్న వారికి తిండి పెట్టే పరిస్థితి లేదు. సమస్య పరిష్కారం కావడం లేదు. అందు వల్ల రీహేబిలిటేషన్ లేక కార్మికులు నిరాశ నిస్పృ హలతో బజారున పడి ఆవేదన చెందుతున్నారు. అందువల్ల తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. మంత్రి గారి సమాధానం సంతృప్తికరంగా లేదు. గంటసేపటి నుంచి మీరు కూడా ఎంతో ఓపికగా చాలామంది సభ్యులకు అవకాశం ఇచ్చారు. మంత్రి గారు సంతృప్తికరమైన సమాధానం ఇవ్వనందుకు సిపిఐ పార్టీ తరఫున మేము ప్రొటెస్ట్ తెలియజేస్తూ వాకౌట్ చేస్తున్నాము.

**(సిపిఐ పార్టీ శాసన సభ్యులు సభ నుంచి నిష్క్రమించిరి)**

SRI ASADUDDIN OWAISI: Mr.Speaker, Sir, the way the Hon'ble Minister for Tourism & Industry has given reply has failed to satisfy the House. It is also against the promises made by the Congress Party during pre-election period to the people of the State. Due to the wrong industrial policy of the Telugu Desham Party Government, many an industry in the State have become sick. As the Government did not take any initiation, many industries have turned into industrial graves throwing lakhs of industrial employees out of employment. In page 22 of its manifesto, the Congress Party had assured to constitute Industrial Rehabilitation Board for the purpose of revival of all the sick industries thereby creating employment opportunities without much further investment. Out of a total of 40,000 sick units in the state, only 59 units have been taken care and the Minister has replied that they have

set apart Rs. 3.00 crores for their revival. In this connection, Mr. Speaker, Sir, I want to go on record that the State Government has sanctioned Rs. 3.00 crores only to study the reasons for their sickness and it is not serious enough about rehabilitating the workers who have lost their jobs due to industrial sickness. Therefore, our MIM Party is making its protest and walking out.

**(Members of MIM Party staged a walk-out)**

ఉ. 10.00

శ్రీ జి. కిషన్ రెడ్డి: అధ్యక్షా, మేము చాలా స్పష్టంగా ప్రశ్న అడిగాము. ఎన్ని పరిశ్రమలను పునరుద్ధరించారు? అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలైనా ఒక్కటీ పునరుద్ధరించినట్లు మంత్రిగారు చెప్పలేదు. ఏమి చర్యలు తీసుకుంటున్నారు అని అడిగితే ఓల్డ్ జీవో గురించి చెబుతున్నారు. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఖాయిలాపడిన పరిశ్రమలను పునరుద్ధరిస్తాము అని 2004 నవంబర్‌లో ఇండస్ట్రీస్ మినిస్టర్ గారు చెప్పారు. కానీ యింతవరకు ఏమీ చేయలేదు. ఏమి చేశారంటే జీరో. ఎన్ని పరిశ్రమలను తెప్పించారంటే జీరో. ఎప్పటిలోగా తెప్పిస్తారు అంటే ' చేస్తాము, చూస్తాము ' అంటారు. ఎన్నికలకు ముందు ఓట్ల కోసం కార్మికులలో ఆశలు రేకెత్తించి, అధికారంలోకి వచ్చిన తరువాత యిచ్చిన హామీలను తుంగలో తొక్కి కార్మికులకు మొండిచెయ్యి చూపిస్తున్నందుకు, కాంగ్రెస్ పార్టీ యొక్క మోసపూరిత చర్యలకు నిరసనగా భారతీయ జనతాపార్టీ తీవ్ర నిరసన తెలియజేస్తూ, కార్మిక సంక్షేమం దృష్ట్యా, ప్రజల సంక్షేమం దృష్ట్యా, పారిశ్రామిక వాడల పునరుద్ధరణ దృష్ట్యా, భారతీయ జనతాపార్టీ నిరసన తెలియజేస్తూ వాకౌట్ చేస్తున్నది.

( భారతీయ జనతాపార్టీ సభ్యులు సభ నుండి వాకౌట్ చేశారు )

శ్రీమతి జె. గీతారెడ్డి: అధ్యక్షా, ఇంత యింపార్టెంట్ యిస్యూ పైన వారందరూ వాకౌట్ చేయడం బట్టి చూస్తే వర్కర్స్ పైన వారికి ఎంత చిత్తశుద్ధి వుందో అర్థం అవుతోంది సర్. సమాధానం చెబుతూ వుంటే వారికి సంతృప్తి చెందాలని లేదు. వారు వన్ పాయింటెడ్ వ్యూతో వచ్చారు. 40 వేల పరిశ్రమలు ఖాయిలా పడ్డాయంటే కారకులు ఎవరు సర్? కొత్తగా వచ్చిన మేము కారణం కాదు. అంత దాకా పరిపాలించిన పాలకులే కారకులు. రెండు సంవత్సరాలు కూడా పూర్తి కాలేదు మేము వచ్చి. అందుకు కారకులైన వారే మాపై నిందారోపణలు చేయడం విచిత్రంగా, విడ్డూరంగా వుంది. అప్పుడు సియల్‌పి లీడర్‌గా వుండిన యిప్పటి ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి గారు కాంగ్రెస్ మేనిఫెస్టోలో చెప్పిన విధంగానే ఆంధ్రప్రదేశ్ స్మాల్ స్కేల్ రిహాబిలిటేషన్ స్కీమ్‌ను తీసుకురావడం జరిగింది. మేము అధికారంలోకి వచ్చిన తరువాత రాయలసీమ పేపర్ మిల్స్ రివైవ్ అయింది. ఐడిపియల్ రివైవల్ స్కీమ్ వచ్చింది. చంద్రబాబు నాయుడు గారు హౌస్‌లో లేరు. నేను ఆన్ రికార్డ్ తెలుసుకున్నాను. షుగర్ ఫ్యాక్టరీలను ప్రైవెటీకరణ చేసింది ఎవరు? మంచిగా నడిచే షుగర్ ఫ్యాక్టరీలను ఖాయిలా చేయించి , ప్రైవెటీకరణ చేయించింది ఎవరు? 1/4 శాతం ఎమవుంట్ కట్టడానికి కూడా వారు ముందుకు వచ్చారు. ఎలక్షన్స్‌కు ముందు మాట యిచ్చిన విధంగా రాజశేఖర రెడ్డి గారు షుగర్ ఫ్యాక్టరీలను రివైవ్ చేశారు. ఈ ఘనత కాంగ్రెస్ పార్టీకి కాక మరెవరికి వుంది సర్? చెరకు రైతులను ఆదుకుంటూ , ఈ ఫ్యాక్టరీస్ విషయంలో గవర్నమెంట్ ఆఫ్ ఇండియా దగ్గరకు కూడా వెళ్లి వందల కోట్ల రూపాయలు డబ్బు తెచ్చి రివైవల్ చేస్తున్నాము సర్. ఈనాడు ఎన్ని ఫ్యాక్టరీస్ రావడం లేదు? యస్‌యస్‌ఐ ఫ్యాక్టరీస్ వారిని పిలిపించి అడగండి. సమయస్ఫూర్తితో వారిని ఆదుకుంటున్నాము. రివైవల్ గురించి వారు మాట్లాడుతున్నారు. మేము రివైవ్ చేస్తున్నాము. యస్‌ఐబిబిలో పెట్టి వారి సమస్యలు తీర్చే ప్రయత్నం చేస్తున్నాము. ఫ్యాకోర్స్ ప్యాకర్స్‌కి రు. 25 కోట్లు బడ్జెట్‌లో ఎలకేషన్ అయింది. ఆవిధంగా వారిని ఆదుకుంటున్నాము. రు. 50 కోట్లు యిన్వెస్ట్‌మెంట్ సబ్సిడీలు మేము యిచ్చాము. ఇవన్నీ చేస్తూ వున్నట్లుగా నేను చెబుతూ వుంటే 359 జీవో మేము చేశామని అంటారు. జీవోలు చేయకుండా గవర్నమెంట్ ఎలా నడుస్తుంది? జీవో ఏమిటో మేము చెప్పాము. ఆ జీవోను ఎందుకు బలపరుస్తున్నామో చెప్పాను. ఆషామాషీగా ఈ గవర్నమెంట్ నడవడం లేదు. మేము అన్నీ ఆచి తూచి చేస్తాము. వారికి యుసియల్ కంటిన్యూ చేస్తున్నాము. ఇంటరెస్టులో ఆరు శాతం రిబేట్ యిస్తున్నాము. వారు యిచ్చారా ఎప్పుడైనా? వారిని అన్ని విధాలా ఆదుకుంటున్నాము. ప్రస్తుత సమస్యల విషయంలో వన్ యియర్ సెటిల్‌మెంట్‌కు సంబంధించి

రు.5 లక్షలు వారికి యివ్వడం, మూడు యిన్‌స్టాల్‌మెంట్స్‌లో రు. 9 లక్షలు వారికి యివ్వడం, బ్యాంకర్స్‌తో మా సెక్రటరీస్, మేము, ముఖ్యమంత్రిగారు మాట్లాడి వారికి హెల్ప్ చేయాలి అని చెబుతూ వుంటే , ఎన్ని యిండస్ట్రీస్ ముందుకు రావడం లేదు సర్? ఈరోజు దాదాపు రు. 1400 కోట్ల యిన్వెస్ట్‌మెంట్స్ యిండస్ట్రీస్‌లో వచ్చాయి. కొన్ని యిండస్ట్రీస్ క్లోజ్ అయినాయంటే అవన్నీ ప్రైవేట్‌వి, చిన్న చిన్న యిండస్ట్రీస్. వారిని ఆదుకునే ప్రయత్నం మన గవర్నమెంట్ చేస్తుందని గట్టిగా, ఘంటాపథంగా చెప్పగలుగుతున్నాను. I want to go on record. We have state level investment committee constituted under the aegis of the Reserve Bank of India under the Chairmanship of the Secretary to Government, Industries Dept. At the district level, we have the DLCs chaired by the District Collectors. ఈ సిక్ యూనిట్స్‌కు ఏయే సమస్యలు వున్నాయో, ఎట్లా రిహాబిలిటేట్ చేయాలో ఆ విధంగా యిది చేస్తుంది. సిమిలర్‌గా డిస్ట్రిక్ట్ లెవెల్‌లో డియలొసిస్ పెట్టాము కలెక్టర్స్ యొక్క ఛైర్మన్‌షిప్‌లో. ఇటువంటివి పెడుతూ we have given them subsidy who have crossed Rs. 5.00 lakhs. రు. 5 లక్షల ఎలిజిబిలిటీ ప్యాకేజెస్ పెట్టాము. ఇవన్నీ చేస్తున్నందువల్ల మా గవర్నమెంట్‌ను వేలెత్తి చూపే అవకాశం, అవసరం వారికి లేదు. మా ప్రయత్నాలను ముమ్మరంగా సాగిస్తున్నాము. The whole country is looking towards Andhra Pradesh. ఈరోజు ప్రతి ఒక్కరి దృష్టిని ఆంధ్రప్రదేశ్‌పై సారించారు. ఎక్కడా లేని విధంగా గత పది సంవత్సరాల్లో ఏ యిండస్ట్రీ అయినా వచ్చిందా అని మిమ్ములను అడుగుతున్నాను. ఆ ప్రభుత్వం వున్న పది సంవత్సరాల్లో ఏమీ చేయలేదు. మేము వచ్చిన 20 మాసాల కాలంలో రు. 1400 కోట్ల పెట్టుబడితో యిండస్ట్రీస్ వచ్చాయి. రానున్న రోజుల్లో రు. 10,000 కోట్ల పెట్టుబడితో రెండు సంవత్సరాల్లో పరిశ్రమలు రానున్నాయి. రాబోయే రోజుల్లో రు. 15,000 కోట్ల పెట్టుబడితో రాబోయే యిండస్ట్రీస్ లిస్ట్ మా దగ్గర వుంది. స్మాల్ స్కేల్ యిండస్ట్రీస్‌ను మేము ఆదుకుంటున్నాము. యస్‌యఫ్‌సి ద్వారా రు. 50 కోట్లు యిచ్చి వారిని ఆదుకుంటున్నాము. యస్‌యస్‌ఐ వారు తాము లో లెవెల్‌లో ఫతేనగర్‌లో, బాలా నగర్‌లో వున్నామని చెబితే , ల్యాండ్ యివ్వండని కోరితే 500 ఎకరాల ఆల్టర్‌నేటివ్ ల్యాండ్ రాజశేఖర రెడ్డి గారి ఆధ్వర్యంలో ఈ ప్రభుత్వం యస్‌యస్‌ఐకి యిప్పిస్తున్నది. ఇది వారు కాదంటారా సర్? వారికి ఆధునికంగా అన్ని వసతులు సమకూరుస్తూ ల్యాండ్ చూస్తున్నాము. కాటేదాన్ ఏరియాలో పొల్యూటెడ్ యిండస్ట్రీస్ వుంటే అక్కడ పొల్యూటెడ్ యిండస్ట్రీస్ వుండకూడదని చెప్పి సుప్రీంకోర్ట్ మానిటరింగ్ కమిటీని పెడితే ఎక్కడికి షిఫ్ట్ చేయాలా అని ఆలోచిస్తూ వున్నాము. ప్రతి ఒక్కరిని మా గవర్నమెంట్ ఆదుకుంటోంది. రు. 3 కోట్లు కాదు అంటున్నారు. రు. 3 కోట్లతో రివైవల్ యిచ్చాము. We are asking for anojther 20 Crores for revival of small scale sick industries. ఈరోజు ' ఆదిదాస్' ఎలా వచ్చింది? It is one of the major shoe making industries. ఈరోజు మనల్ని కోరి వచ్చింది. వచ్చే 25వ తేదీ సియం గారు ఫౌండేషన్ స్టోన్ వేయబోతున్నారు. It is a Company which manufactures shoes. రు. 500 కోట్ల పెట్టుబడితో 30 వేలమంది ప్రజలకు, ముఖ్యంగా 20 వేల మంది మహిళలకు ఎంప్లాయ్‌మెంట్ యిచ్చే యూనిట్ వచ్చిందంటే ఎందుకు వచ్చింది? మాయొక్క ఫ్రెండ్లీ న్యూ యిన్వెస్ట్‌మెంట్ పాలసీ వల్ల వచ్చింది. ఇన్ని రాయితీలు ఎవరు యిస్తారు? ఫ్యాబ్ సిటీ విషయంలో మేము గర్విస్తున్నాము. ఒయన్‌జిసి వస్తున్నది. So many other SEZs are coming in. గత 9 సంవత్సరాల్లో యస్ఇజడ్ గురించి ఆలోచించారా వారు? యస్ఇజడ్ గురించి బిల్ పాస్ చేశాము. రెసిడెన్షియల్ ఎసెంట్ గురించి కూడా అది వెయిట్ చేస్తుంది. That is the major achievement of this Government. అదేవిధంగా నాలుగైదు యస్ఇజడ్‌లు మాకు వస్తున్నాయి. గంగవరం పోర్ట్, కృష్ణపట్నం పోర్ట్ వస్తున్నాయి. వర్కర్స్ విషయంలో వీరంతా మొసలి కన్నీరు కారుస్తూ వాకౌట్ చేస్తున్నారు. గత 9 సంవత్సరాలుగా ఏమీ చేయకుండా , యిప్పుడు వాకౌట్ చేసినందుకు నాకు చాలా బాధగా వుంది. ఈ ప్రభుత్వం చేసినంత వర్కర్స్‌కు గాని, యస్‌యస్ఐస్‌కు గాని, మేజర్ యిండస్ట్రీస్‌కు గాని ఇంకే ప్రభుత్వం చేయలేదని ఘంటాపథంగా చెబుతూ సెలవు తీసుకుంటున్నాను.

ఉ.10.10

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డిః అధ్యక్షా, ఇష్యూ బాగా హీట్‌గా డైవర్ట్ అయింది. ఎక్కువగా ఇష్యూలో హీట్ డైవర్ట్ కావచ్చు, but the way, the Member has justiculated the Chair straight away, is not correct. He needs to be corrected himself. ఇప్పటికి మంత్రిగారు చాలా విషయాలు చెప్పారు. అన్నిటి కన్నా ప్రధానంగా ఒకవేళ కమ్యూనిస్ట్ సభ్యులు,

టిఆర్ఎస్ సభ్యులు వాకౌట్ చేసినా నేను అర్థం చేసుకుంటాను. తెలుగుదేశం పార్టీకి సంబంధించి ప్రతిపక్షనాయకుడి ఆధ్వర్యంలో ఈ వాకౌట్ జరగడం ఏ మాత్రమూ నా దృష్టిలో సబబు కాదని అనుకుంటున్నాను. కారణం ఏమంటే, మొత్తం భారతదేశంలో ఇంతకుముందు ఎప్పుడూలేని విధంగా వారు అధికారంలో ఉన్న 9 సంవత్సరాలు విపరీతంగా మూలన పడేశారు. మూత పడ్డాయి ఫ్యాక్టరీలు ముఖ్యంగా కొన్ని చోట్ల కావాలనే ప్రభుత్వానికి సంబంధించి కోఆపరేటివ్ వ్యవస్థకి సంబంధించి చక్కెర ఫ్యాక్టరీ, స్పిన్నింగ్ మిల్స్ "Call the dog back before the tune" అన్నట్లుగా, వాటికి ఏ విధంగా అంటే ఆ విధంగా ప్రోత్సహకాలు ఇవ్వకుంటే, సరైన మెసేజ్ మేనేజ్‌మెంట్ ఇప్పించకుంటే అవి పూర్తిగా సిక్ కావడానికి ఇంతకుముందు అధికారంలో ఉన్న తెలుగుదేశం ప్రభుత్వం నూటికి నూటాయాభై పాళ్లు కారణం. మేము ఎన్నికల మ్యానిఫెస్టోలో మాట చెప్పాము. మేము అధికారంలోకి వచ్చిన తరువాత మూత పడ్డ పరిశ్రమలను తెరవడానికి గట్టిగా ప్రయత్నాలు చేస్తామన్నాము. ఏదైనప్పటికీ మేము గౌరవంగా చెప్పదలచుకున్నాము. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకుండా ఉంటే కనీసం 8 చక్కెర ఫ్యాక్టరీలు, 20 నెలల క్రితం ప్రైవేటీకరణలో అమ్ముకునే కార్యక్రమంలో ఆ ప్రభుత్వం ఉంది. కేవలం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ఆ 8 చక్కెర ఫ్యాక్టరీలను మళ్లీ నిలబెట్టాయి లక్షలాది రైతులు అవి మా ఫ్యాక్టరీలను అనుకుంటున్నారు. కేవలం ప్రైవేట్ వ్యక్తులు వారి ఆదాయాలు వారికి బాగా ఎక్కువ పెట్టే విషయం మనకు తెలియనిది కాదు. కోఆపరేటివ్ చెక్కెర ఫ్యాక్టరీ విషయం రు.200 కోట్లకు కేంద్ర ప్రభుత్వం నుండి మనం గ్యారెంటి ఇచ్చి అప్పు తీసుకువచ్చి ఇవన్నీ నిలబెట్టే కార్యక్రమాలు చేస్తున్నాము.

టెక్నలాజికల్ చేంజెస్ జరుగుతూ ఉన్నాయి. ఇంతకుముందు వట్టి చక్కెర ఫ్యాక్టరీ అయితే వయబుల్ కాదనీ, ఇప్పుడంటే చక్కెర రేటు బాగా ఉంది కాబట్టి ఫరవాలేదు. కానీ ఎప్పుడైనా ఇబ్బంది వచ్చినప్పుడు చక్కెర ఫ్యాక్టరీ వయబుల్ కాదని అందులో బగాసి ద్వారా అంటే, చెరకు పిప్పి ద్వారా వచ్చే కోజనరేషన్ ఏర్పాటు చేస్తే, ఎప్పుడైనా ఒకవేళ చక్కెరకి ధర తగ్గినా, కో జనరేషన్ ద్వారా అధిక లాభాలు వచ్చి ఫ్యూచర్‌లో సిక్ కాకుండా ఉంటే, పెట్టుబడి పెట్టేఏర్పాటు చేస్తున్నాము. పి.వి. నరసింహారావుగారు ప్రధాన మంత్రిగా ఉన్నప్పుడు the country had embarked on the liberalisation. 1991 నుండి మాట్లాడుతున్నాను. లిబరలైజేషన్ ఎంబార్క్ అయిన తరువాత మొదటి 5 సంవత్సరాలో 1991 నుండి 1995 వరకూ పెట్టుబడులు ఈరాష్ట్రంలో దాదాపు నాకు సరైన ఫిగర్స్ లేవు. దాదాపు రు.6,000 కోట్ల ఉన్నాయి. 1995 నుండి 2000 వరకూ చంద్రబాబునాయుడుగారు అధికారంలో వచ్చిన తరువాత ఈ రు.6,000 కోట్లలో దాదాపు రు.13,000 కోట్లయ్యాయి. ఇది చంద్రబాబునాయుడుగారి గొప్పా లేకుంటే ఇంతకుముందు 1991 నుండి 95 వరకూ కొన్ని ప్రీ యాక్టివ్ మెషర్స్ తీసుకువచ్చిన కార్యక్రమాల్లో పెట్టుబడులు వచ్చే కార్యక్రమం జరిగింది. మా మంత్రిగారు చెప్పారు. Government is a continuous process . still the period is to be devided. చేయక తప్పదు. చంద్రబాబునాయుడు అధికారంలోకి వచ్చాక అంతకుముందు 5 సంవత్సరాల్లో రు.6,000 కోట్ల పెట్టుబడి పెడితే వీరు అధికారంలోకి వచ్చిన తదరువాత అది రు.13,000 కోట్లు అయింది. దీనికి ఘనత చంద్రబాబునాయుడుగారికే ఇద్దాము. నిజంగా ఈ ఘనత ఆయనది అయితే 2001-04 వరకు ఆయన అధికారంలో ఉన్నారు. ఈ నాలుగు సంవత్సరాల్లో అంతకుముందు రు.13,000 కోట్ల పెట్టుబడులు వస్తే , ఈ నాలుగు సంవత్సరాలో రు.4,000 కోట్ల పెట్టుబడులు రాలేదు. దీనికి కారణం ఎవరు? తాను అధికారంలో ఉన్నప్పుడు విపరీతంగా ఎక్కడపడితే అక్కడ అర డజను, ఒక డజనుసార్లు విదేశాలకు వెళ్లి వచ్చారు. ప్రతి సంవత్సరం డావోస్‌కి, స్విడ్జర్లాండ్‌కి వెళ్లే కార్యక్రమాలు చేశారు. ఎప్పుడు వచ్చినా వేల కోట్ల రూపాయలు పెట్టుబడులు వస్తున్నాయనే వారు. పార్ట్‌నర్‌షిప్ సమిట్ లకు నాలుగైదు సార్లు కోట్లాది రూపాయలు ఖర్చు పెట్టారు. అయినా కూడా 1996 నుండి 2000 వరకూ రు.13,000 కోట్ల పెట్టుబడులు వచ్చాయంటే, సంవత్సరానికి సగటున రు.2,600 కోట్ల పెట్టుబడులు అప్పుడు వచ్చాయి. 2001-04 వరకూ సగటున రు.1000 కోట్ల పెట్టుబడులు వచ్చాయంటే ఇది తిరోగమనం కాదాఅని అడుగుతున్నాను. విపరీతంగా ఉద్యోగావకాశాలు పడిపోయాయి. ఫ్యాక్టరీలన్నీ తీవ్రంగా లెఫ్ట్ , రైట్ సెంటర్స్ మూత పడ్డాయి. పెట్టుబడులు రావాలని కాకినాడలో ఎల్ అండ్ టి అన్నారు. రు.25,000 కోట్ల పెట్టుబడి అన్నారు. ఆకాశంలోకానీ, భూమిలోకానీ అది కనబడలేదు. ప్రతీ విషయంలోనూ ఈ విధంగా చేస్తున్నారు. మేము అధికారంలోకి వచ్చి 21 నెలలు అయింది.

మేము చేసిన కార్యక్రమాల వల్ల ఇప్పటికీ ఫ్యాక్టరీలు పూర్తయి ప్రొడక్షన్‌లో రావడానికి సమయం పడుతుంది. వారు చేసిన మంచి కార్యక్రమాల వల్ల ఇండస్ట్రియల్ పాలసీ సరైన పాలసీ లేక ఒక కొత్త ఇండస్ట్రీ కూడా రాలేదు. మేము అవతల కూర్చొని చాలాసార్లు చెప్పాము. మన రాష్ట్రానికి చెందిన పారిశ్రామిక వేత్తలు ఇతర రాష్ట్రాలకు వెళుతున్నారు, మన రాష్ట్రంలో కరెంటు ఛార్జీలు ఎక్కువగా ఉన్నాయి, సరైన వాతావరణం లేదు. ప్రాపర్‌గా ఇన్‌సెంటివ్స్ ఇవ్వలేదని అన్నాము. అంతకుముందు తెలుగుదేశం పార్టీ సంకల్పించిన వ్యాట్‌ను మేము అధికారంలోకి వచ్చాక తీసుకురావడం జరిగింది. వ్యాట్ వచ్చిన తరువాత సేల్స్ ట్యాక్స్ రెమిషన్ కట్టకుండా పోయే పరిస్థితి రాదు. ప్రతీ ఇండస్ట్రీ సేల్స్ ట్యాక్స్ కట్టాలి. కాబట్టి కొత్తగా వచ్చే ఇండస్ట్రీకి రెమిషన్స్ ఇవ్వడానికి వీలు లేదు. కట్టిన సేల్స్‌ట్యాక్స్‌లో వ్యాట్ ద్వారా కట్టిన సేల్స్ ట్యాక్స్‌లో 25 శాతం మళ్లీ వెనక్కి ఇచ్చే కార్యక్రమం చేశారు. ఈ విధంగా ఇండస్ట్రీస్‌ని ఆదుకునే కార్యక్రమం చేశాము. పోయిన సంవత్సరం చేశాము, ఈ సంవత్సరం చేశాము. ప్రతి సంవత్సరం నాలుగు శాతం ఇండస్ట్రియల్ పవర్ టారిఫ్ తగ్గిస్తూ వచ్చాము. ఒకవైపు డొమెస్టిక్ టారిఫ్ పెంచడం లేదు. వ్యవసాయదార్లకు పూర్తిగా ఉచితంగా కరెంటు ఇస్తున్నాము. అయినా కూడా ఇండస్ట్రియల్ టారిఫ్ తగ్గిస్తున్నామంటే కొత్త పరిశ్రమలను ఆకర్షించడానికి. it is just because of efficiency. అంతేకాదు, కేంద్ర ప్రభుత్వం నుండి ఇంతకు ముందు తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉండగా పబ్లిక్ సెక్టార్ ఇన్వెస్ట్‌మెంట్స్ గురించి పూర్తిగా మరచిపోయారు. పబ్లిక్ సెక్టార్ అంటే, అంటరానిదిగా చూశారు. ఇంతకుముందు ఆంధ్రప్రదేశ్ చరిత్రలో, భారతదేశ చరిత్రలో ఎప్పుడయినా పబ్లిక్ సెక్టార్ ఇన్వెస్ట్‌మెంట్ బాగా జరిగితే దానితోబాటు పబ్లిక్ సెక్టార్ ఇన్వెస్ట్‌మెంట్ వచ్చే అలవాటు, ఆనవాయితీ ఉంది.
ఉ.10.20

మేము పబ్లిక్ సెక్టార్ ఇన్వెస్ట్‌మెంట్ రావాలని విశాఖ పట్టణం స్టీల్ ప్లాంట్ ఎక్స్‌పాన్షన్ కావాలని ఒకటికి నాలుగు సార్లు వెళ్లి కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి దానిని ఫలప్రదం చేసుకున్నాము. వచ్చే నెలలో విశాఖపట్టణానికి సంబంధించి దాదాపు రు.9,000 కోట్ల పెట్టుబడులకు సంబంధించిన కార్యక్రమానికి భారత ప్రధాని స్వయంగా పునాదిరాయి వేయడానికి వస్తున్నారు. అదే విధంగా ఓఎన్‌జిసి., పెద్ద రిఫైనరి కాకినాడలో వస్తోంది. దానికి దాదాపు రు.6,000 కోట్లకు పైబడి పెట్టుబడి అవుతుంది. హెచ్.పి.సి.ఎల్‌అని విశాఖపట్టణంలో మరొక రిఫైనరి వస్తోంది. రు.7,000 కోట్లతో రాబోతోంది. గీతారెడ్డిగారు ఎస్.ఇ.జడ్ విషయం గురించి చెప్పారు. మళ్లీ అదే చెబితే బాగుండదు. దాని జోలికి పోకుండా ఫార్మాసిటికి సంబంధించి టోటల్‌గా ఒకే ఒక చోట ఒక ఇండస్ట్రీ ఎస్టేట్‌కి ఎన్విరాన్‌మెంట్ క్లియరెన్స్ తెచ్చాము. అదీకాకుండా, కొత్తగా వచ్చే ఇండస్ట్రీకి మరో ముఖ్యమైన విషయం ఏమిటంటే, 75 పైసల పవర్ సబ్సిడీ ఇస్తున్నాము. గడచిన సంవత్సరం ఈ సంవత్సరం తగ్గించినా, .this can be compared with globally not only with the state of Andhra Pradesh. ఎగ్జిస్టింగ్ ఇండస్ట్రీస్‌కి పవర్ టారిఫ్ తగ్గించకుండా కొత్తగా వచ్చే ఇండస్ట్రీస్‌కి 75 పైసల కన్సెషన్ ఇస్తున్నాము. కొత్తగా ఇండస్ట్రీస్ రావాలనే ప్రయత్నం గట్టిగా చేస్తున్నాము. ఫుడ్ ప్రాసెస్‌లోనూ, గార్మెంట్స్ మ్యానుఫ్యాక్చరింగ్‌లోనూ మరొక 25 పైసలు అడిషనల్‌గా కన్సెషన్ ఇస్తున్నాము. ఈ రాష్ట్రానికి సబంధించిన ఇండస్ట్రియల్ పవర్ టారిఫ్ దాదాపు రు.3.60 పైసలు అవుతుంది. ఈ 75 పైసలు, మరొక 25 పైసల కన్సెషన్ తీసుకుంటే, అది దాదాపు రు.2.60 పైసలు లేదా రు.2.70 పైసలు అవుతుంది. ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ క్రియేట్ చేయడానికి డబ్బు ఇచ్చే కార్యక్రమాలు చేస్తున్నాము.

కొత్తగా ఫ్యాక్టరీలు కట్టుకునేటప్పుడు వారికి డోర్ స్టెప్‌కి పవర్, వాటర్ తీసుకువెళుతున్నాము. రోడ్ల వంటి సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నాము. Ours is the best industrial policy and I am quite sure that industrialists not only within the country but also from various other countries will look at us for their investments. Brandixకి సంబంధించి విశాఖపట్టణానికి ఒక సెపరేట్ ఎస్.ఇ.జడ్., వారికి ఇవ్వడం జరిగింది. మ్యానుఫ్యాక్చరింగ్‌లోకి రావడానికి కొన్ని కార్యక్రమాలు మొదలయ్యాయి. మరొక రెండు సంవత్సరాలో, దాదాపు 60 వేల మందికి ఉద్యోగావకాశాలు కల్పించాలని

చూస్తున్నాము. ఇందులో ముఖ్యంగా పాడేరు మొదలైన ప్రాంతాల్లో షెడ్యూల్డ్ ట్రైబ్స్ వారున్నారు. ప్రత్యేకంగా వారికి ట్రైనింగ్ ఇప్పించి ఎస్.టి రిమోట్ ఏరియాస్‌లో వారు తీవ్రవాదం వైపు అట్రాక్ట్ కాకుండా ఉండేటట్లుగా, ముఖ్యంగా ఆడపిల్లలు కూడా ఈ ట్రైనింగ్ కార్యక్రమాల్లోకి పాల్గొనేలా చేస్తాము. వారికి కూడా అవకాశాలు ఉంటాయి. వీరందరికి ప్రత్యేకమైన ట్రైనింగ్ ఇప్పించి ఈ విధంగా గార్మెంట్ మ్యానుఫ్యాక్చరింగ్‌లో ముందుకి పంపితే దాదాపు వారికి నెలకు రు.3,000, రు.4,000 వచ్చే అవకాశం ఉంటుంది. నేనేమీ నెలకు లక్ష రూపాయలు జీతం అని అనడం లేదు. కానీ మంచి అవకాశం Adidasకి సంబంధించి 'తడ' గురించి చెప్పారు. నేను 25వ తేదీన పునాదిరాయి వేయబోతున్నాను. ఫస్ట్ స్టేజ్‌కి సంబంధించి 20,000, సెకండ్ స్టేజ్‌కి సంబంధించి 30,000 ఉద్యోగాలు ఇవ్వబోతున్నాము.

హైదరాబాదు చుట్టూ అంటే, దేశంలో ఉన్న పెద్ద పెద్ద గార్మెంట్స్, టెక్స్‌టైల్ మ్యానుఫ్యాక్చరర్స్‌ని ఐదారు మందిని తీసుకువస్తున్నాము. వారికి భూములు ఇస్తున్నాము. వారి ద్వారా ఎంప్లాయిమెంట్ ఇన్ అండ్ అరౌండ్ రాష్ట్రంలో ప్రయత్నం చేస్తున్నాము. ఇంతేకాకుండా, మెగా ప్రాజెక్టులకి సంబంధించి రు.100 కోట్లకి సంబంధించి పెట్టుబడి ఉంటే, వాటికి సంబంధించి అడిషనల్‌గా ఇవ్వమంటే కూడా వెనుకాడము. ఆ విధంగా చేస్తున్నాము కాబట్టి ఫ్యాబ్ సిటి మాకు వచ్చింది. దానికి తానే కారణమని చంద్రబాబునాయుడుగారు చెప్పారు. ఆయన కారణం అవునో, కాదో నేను చెప్పలేను. ఫ్యాబ్ సిటి ఆంధ్రప్రదేశ్‌కి రావడానికి కారణం వీరేనని కేంద్రానికి చెందిన ఐ.టి., మినిస్టర్ మారన్‌గారు చెప్పారు. దాని గురించి ప్రయత్నం చేసి, దానిని సాధించుకోలేని కర్ణాటక కొత్త ముఖ్యమంత్రి కుమారస్వామిగారు ఈ ఫ్యాబ్ సిటి రావడానికి ఎవరు కారకులో చెప్పారు. చంద్రబాబునాయుడుగారు కారకులని వారు భావించారు. అది మనందరిని నమ్మమంటారు. నమ్మాలో లేదో చూద్దాము. మనకున్న బీచ్ స్యాండ్‌లో విశాఖపట్టణం నుండి శ్రీకాకుళం వరికూ ఉన్న దానిలో ఈ టైటానియం అనే మెటల్ రావడానికి అవకాశం ఉంది. దానివల్ల పెద్ద ఎత్తున ఉద్యోగావకాశాలు వచ్చే అవకాశం ఉంది. విపరీతమైన డిమాండ్ ఉంది. టైటానియం అనే మెటల్‌ని ఎయిర్ క్రాఫ్ట్స్ మ్యానుఫ్యాక్చరింగ్‌లో వాడతారు.

పాడేరు ప్రాంతంలో ట్రైబల్ ల్యాండ్స్‌లో పెద్ద ఎత్తున బాక్సైట్ నిక్షేపాలు ఉన్నాయి. దానిని వెలికి తీసే కార్యక్రమం ట్రైబల్ ఏరియాలలో ఉంది కాబట్టి .only tribles can do or the State Government can do. Andhra Pradesh Mineral Development Corporation తో ఈ మైనింగ్ సప్లై చేసే కార్యక్రమం చేస్తున్నాము. ట్రైబల్స్‌ని ఒప్పించే ప్రయత్నం చేస్తున్నాము. వారికి ఎంప్లాయిమెంట్ వచ్చే కార్యక్రమం బాగా ఉంది. ఇప్పటికే ట్రైబల్స్ ఏరియాలో ఇండస్ట్రీస్ వచ్చి అక్కడ ట్రైబల్స్ ఏ విధంగా బాగు పడ్డారో వారి ఆర్థిక స్థితిగతులు చూడడానికిగాను అటువంటి కార్యక్రమాలు జరిగేచోట్లకు అంటే ఛత్తీస్‌గడ్, జార్కండ్ మొదలైన ప్రాంతాలకు వారిని తీసుకువెళుతున్నాము. ఆ ఇండస్ట్రీ వచ్చేసరికి ఏ.పి. మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆ ట్రైబల్ ఏరియాలో కార్యక్రమాలు చేసి, దానికి సంబంధించిన ఎంప్లాయిమెంట్ వారికి ఇవ్వాలనే ఉద్దేశ్యంతో ఇప్పటికే వారిని తీసుకువెళ్లి ఎన్ఎండిసి., ప్రోక్లైన్ ఆపరేటర్స్ ట్రైనింగ్, మైన్స్ మేట్స్‌గా ట్రైనింగ్ ఇచ్చే కార్యక్రమాలు బాగా చేస్తున్నాము.

మేము చేసే ప్రతీ ప్రయత్నం వల్ల వీలయినంత ఎక్కువ సంఖ్యలో ఎంప్లాయిమెంట్ క్రియేట్ చేసే కార్యక్రమాలు ఉన్నాయి.

9 సంవత్సరాల తెలుగుదేశ ప్రభుత్వ హయాంలో ఇండస్ట్రియల్ ఎంప్లాయిమెంట్ బాగా తగ్గిపోయింది. 2.1 శాతం నుండి 1.1 శాతానికి పడిపోయింది. ఇప్పుడు మేము 1.1 శాతం నుండి మొదలు పెడుతున్నాము. అక్కడి నుండి మళ్లీ పెంచే కార్యక్రమం చేస్తున్నాము. వారు నిన్న కూడా అన్నారు. వారు రు.100 పని చేసి రు.1000 పని చేసినట్లుగా నమ్మించే ప్రయత్నం చేస్తున్నారు. మేము రు.100 పని చేసి రు.10 పని చేసినట్లు చెబుతున్నాము. అలా చేయడానికి మాకు చేత కావడం లేదు. వారిని చూసి మేము నేర్చుకునే విషయాలు చాలా ఉన్నాయి. ప్రయత్నం చేస్తాము. 2003వ సంవత్సరంలో గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థ పబ్లికేషన్‌లో 2002-03 భాగస్వామ్య సదస్సుకు సంతకాలు జరిగిన సంధర్భంగా మొత్తం

సంతకాలు అయిన ఒప్పందాలు రు.16,562 కోట్లు . ఇందులో వచ్చింది ఎంత? అందులో రు.12,000 కోట్లతో ట్రాన్స్ వరల్డ్ రిఫైనరీ అనే ఇండస్ట్రీ అన్నారు. అది ఎక్కడికి పోయిందో ఇంతవరకూ తెలియదు. దాని అతీగతీ లేదు. ఈ విధంగా వారు చెప్పారు. ప్రైవేట్ ఇండస్ట్రీస్ విపరీతంగా వస్తున్నాయి రాష్ట్రంలోఅని స్వప్నాలను సృష్టించారు. ఆ స్వప్నాలన్నీ ఏమయ్యాయో ఆంధ్ర రాష్ట్ర ప్రజలందరిని అడిగితే తెలుస్తుంది. ఇప్పటికయినా రాష్ట్రంలో వారు అధికారం పోగొట్టుకోవడానికి కారణం వారు చేసిన తప్పిదాలేనని ఇంతవరకూ వారికి ఆలోచన రాలేదు. రాష్ట్ర ప్రజలు తప్పు చేశారని అనుకుంటున్నారు. ఇప్పటికయినా దీని నుండి బయట పడి రియాలిటీలోకి వస్తే బాగుంటుందని ప్రత్యేకంగా తెలుగుదేశం పార్టీ వారికి మనవిచేస్తున్నాను.

ఉ. 10 . 30

మిస్టర్ స్పీకర్ ః ప్రశ్న నెం . 4987, కోపరేషన్, ట్రాన్స్‌పోర్ట్ మంత్రిగారు

( తెలుగుదేశం పార్టీ గౌరవసభ్యులంతా ఒక్కసారిగా హౌస్‌లో ప్రవేశించి అభ్యంతరం తెలుపసాగారు )

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ ః మొదటి ప్రశ్నకు సమాధానం లేదండీ, నష్టాలలో నడుస్తున్న రీజియన్లలోని ................

( తెలుగుదేశం పార్టీ గౌరవసభ్యుల నుండి తీవ్ర అభ్యంతరం )

శ్రీ కన్నా లక్ష్మీ నారాయణ ః సార్, ఒకప్రశ్నకు రెండు గంటలు మాట్లాడి బయటకు వెళ్లారు . వెళ్లిన తరువాత ఇదేమి పాలసీ ? బయటకు పోయినవారు అట్లాగే ఉంటే హౌస్ ప్రశాంతంగా ఉండేది కదా .

( అంతరాయం )

మిస్టర్ స్పీకర్ ః ఇందులో డైరెక్షన్స్ చాలా స్పష్టంగా ఉన్నాయి . ఒక ప్రశ్నపై చర్చ జరిగిన తరువాత, you should allow the Chair to enlighten you. I am sorry. I cannot help you. If you are aware of it, take your seats.

( అంతరాయం )

When a question is taken up, మీరు వినండి . ప్రశ్నోత్తరాల సమయంలో ఒక ప్రశ్నకు సమాధానం ఇచ్చిన తరువాత you please listen to me, I am trying to enlighten you the rule position.

( అంతరాయం )

SRI AKBARUDDIN OWAISI : It is a very unhealthy sign.

MR. SPEAKER : Mr. Owaisi, I am only trying to tell you that on the question when there is a walk out మీరు నిరసన తెలిపి వాకౌట్ చేసిన తరువాత, the Minister and the Government have a right to clarify their stand. It has been a practice which is being followed. It is very clear now.

(అంతరాయం )

SRI AKBARUDDIN OWAISI : It is a very unhealthy sign, Speaker Sir. When the entire Opposition has staged a walked out .........

MR. SPEAKER : It is the practice. It is a Ruling. It is a direction from the Chair. It is very clear. ఇప్పుడు నిరసన తెలిపి వెళ్లిన తరువాత ఒక అంశం పైన దానికి సమాధానం ఇచ్చే అధికారం ప్రభుత్వానికి ఇవ్వడం అనేది ఛైర్

నుండి రూలింగ్ ఇవ్వడం జరిగింది . మీరు నిరసన తెలిపిన తరువాత రిప్లయి ఇచ్చే హక్కు వారికి ఉంది . There is no ambiguity in it. Let us go to the next question. This has been a practice and it is being followed.

( అంతరాయం )

It is very clear. There is no ambiguity in it. I am sorry. Some may like it. Some may not like it. But this is the practice. This is a Ruling from the Chair. This is going on. Now we have to go to the next question.

శ్రీ ఎం . ఏ . గఫూర్ ః సార్ ఇది హౌస్ చరిత్రలో స్టిగ్మాగా ఉంటుంది . మీ ఇష్టం . ఇప్పుడు .............

( అంతరాయం )

SRI AKBARUDDIN OWAISI : It is a very unhealthy sign Sir.

MR. SPEAKER : The matter is very clear.

శ్రీ పి . కేశవ్ ః గత శాసనసభలో జరిగిన ప్రాక్టీస్ తీయండి .

మిస్టర్ స్పీకర్ ః ఇందులో యాంబిగ్విటీ లేదు . మీరు నిరసన తెలిపి వాకౌట్ చేశారు . ఏ అంశంపైన నిరసన తెలిపారో దానికి సమాధానం చెప్పడానికి Government is well within their limits. మీరు నిరసన తెలిపారు . మీరు కొన్ని ఇష్యూలు చెప్పారు . They have to reply to that. ఆ ప్రాక్టీస్ ఉంది . You have taken 1 ½ hours for one question.

శ్రీ పి కేశవ్ ః మాటలు చెప్పడం కాదు . ఇంప్లిమెంటేషన్ కావాలి సార్ .

SRI AKBARUDDIN OWAISI : You have asked the Hon'ble Minister, "Is there anything to be added?

MR. SPEAKER : Yes, you have registered your protest. The Government has the right to answer. The question itself took 1 ½ hours. ఇంప్లిమెంటేషన్ గురించి చెబుతున్నాను . I am sorry. Now we have to close. We will go to the next question. There is no ambiguity. The Rulings are very clear. Let me not convert this into a Discussion. మీరు ఏ అంశంపైన నిరసన తెలిపి వెళ్లారో దానిపై వారు సమాధానం చెప్పడానికి అవకాశం ఉంటుంది . Kindly resume your seats. We have to complete the question hour.

శ్రీ కన్నా లక్ష్మీ నారాయణ ః ఒక ఇష్యూ జరిగినప్పుడు వాకౌట్ చేసి వెళ్లిన తరువాత మళ్లీ ఓపెన్ చేయడం ఇంతకుముందు ఎప్పుడైనా చూశారా ?

శ్రీ కె . రోశయ్య ః అధ్యక్షా, గౌరవనీయులైన మిత్రులందరికీ ఒక మాట తమద్వారా మనవిచేస్తాను . ఇక్కడ క్వశ్చనవర్ కాకుండా క్వశ్చన్ ప్రాధాన్యత దృష్ట్యా ఆసక్తి ఎక్కువగా ఉంది, చాలాసేపు చాలామంది ప్రశ్నలు వేయడం, మంత్రిణి సమాధానం ఇవ్వడానికి ప్రయత్నం చేయడం , ఆ సమాధానంతో తృప్తి లేక వాకౌట్ చేయడం జరిగినా, వాకౌట్ చేసిన తరువాత మంత్రిణి సమాధానం పూర్తిచేయడానికి సభా నాయకుడుగా ముఖ్యమంత్రిగారు వారు జోక్యంచేసుకుని సమాధానం చెప్పడానికి .............

( అంతరాయం )

ఒక్క నిముషం ఆగండి . అధ్యక్షా, నా విజ్ఞప్తి ఏమిటంటే, ఒక్క నిముషం మాట్లాడిన తరువాత మీరు రియాక్ట్ కండి . ఈ రోజు కొత్త సంప్రదాయం, వాకౌట్ చేసిన తరువాత ప్రభుత్వం దగ్గర నుండి మంత్రిగారు సమాధానం చెప్పడం కొత్త సంప్రదాయం అయితే రికార్డు చూచి తొలగించండి .

ఉ.10.40

( తెలుగుదేశం సభ్యులచే తీవ్ర అంతరాయం )

ఇదివరలో కూడా వారు ప్రభుత్వ పక్షంలో వుండి, కాంగ్రెస్ పార్టీ అపోజిషన్‌లో వుండి వాకౌట్ చేసినపుడు వారు ఎంత సేపు, ఎన్ని గంటల సేపు ఉపన్యాసాలు చేసారో రికార్డులు చూడండి. అటువంటి పరిస్థితులు వున్నపుడు మేమూ చెప్పవలసి వస్తుంది. మహానుభావా, ఇది ' నీవు నేర్పిన విద్యయే నీరజాక్షా ' అన్నట్లుగా, ఇందులో కొత్త ఏముంది ? మీరు చెయ్యకుండా వుండి వుంటే మీకు సంపూర్ణమైన అధికారం వుండేది. మీరు రికార్డులు చూడండి. ముఖ్యమంత్రి గారు కాని, ఎవరైనా కాని, వారు చేసిన ప్రసంగం ఒకసారి చూడండి. గతంలో లేనిది ఇప్పుడు కొత్తగా ప్రవేశపెడితే మీరు దయచేసి దానిని రికార్డుల నుంచి తొలగించండి. లేనట్లయితే దీనిని ఆక్షేపించవలసిన అవసరం లేదు.

శ్రీ వై.రామకృష్ణుడు : అధ్యక్షా, లెజిస్లేటివ్ మినిస్టర్ గారు మాట్లాడుతూ, ఇది కొత్త సాంప్రదాయం కాదని చెప్పారు. ఎప్పుడైనా ఒక క్వశ్చన్‌కు సరియైన ఆన్సర్ చెప్పనపుడు ప్రతిపక్షాలు వాకౌట్ చేసే సందర్భాలు వుంటాయి. అట్లా వాకౌట్ చేసే ముందు ప్రతిపక్ష సభ్యులు ఏమైనా ఎలిగేషన్స్ పెడితే ఆ ఎలిగేషన్స్ మీద ప్రభుత్వానికి ఆన్సర్ చెప్పుకోడానికి అవకాశం వుంటుంది, కాదని అనడం లేదు. తమరు ఒకసారి మినిట్స్ చూడండి, మేము అనేక ప్రశ్నలను అడిగాము. ప్రభుత్వం అందులో ఒక్కదానికీ సరియైన సమాధానం చెప్పలేదు. మేము ఎలిగేషన్స్ పెట్టలేదు. మేము ప్రశ్నలు వేసినపుడు ముఖ్యమంత్రిగారు హౌజ్‌లోనే వుండి, కామ్‌గా కూర్చున్నారు. మేము వాకౌట్ చేసిన వెంటనే వారు లేచి ఉపన్యాసం చేసారు. ఇది ఒక అసెంబ్లీ లాగ కాకుండా, సి.ఎల్.పి. మీటింగ్ లాగ గంటలకు గంటలు మాట్లాడడం ఎంత వరకూ న్యాయమో తమరే చెప్పాలి.

తమరు రూలింగ్ అన్నారు. రూలింగ్‌లో ఏముంటుందో తమరే చూడండి. ఎవరైనా వాకౌట్ చేసేటపుడు ప్రభుత్వం మీద కాని, మంత్రుల మీద కాని ఎలిగేషన్స్ చేసినట్లయితే దానికి సమాధానం చెప్పుకోవచ్చునని వుంది. కాని ఇక్కడ మేము నోటీసు ఇచ్చి కూడా ఎలిగేషన్స్ చేయలేదు. అసలు క్వశ్చన్ ఏమిటంటే, స్మాల్ స్కేల్ యూనిట్స్ రివైవల్ గురించి అడిగాము. మేము పెర్టినెంట్ క్వశ్చన్ వేసాము. ముఖ్యమంత్రి గారు చెప్పిన సమాధానం చూస్తే, ఏదో డిమాండ్స్ మీద ఆన్సర్ ఇచ్చినట్లుగానో, బడ్జెట్ మీద ఆన్సర్ ఇచ్చినట్లుగానో వుంది తప్ప, క్వశ్చన్ అవర్‌లో జవాబు చెప్పినట్లుగా లేదు. తమరు కూడా అట్లా కూర్చుంటే టైమ్ వృధా అవుతుంది. ఇప్పుడు ఈ టైమ్ అంతా ఎవరు వృధా చేసారు ? ముఖ్యమంత్రి గారు వృధా చేసారా, మంత్రిగారు వృధా చేసారా లేక ఎవరు వృధా చేసారు? తమరు ఇట్లా అనుమతించుకుంటూ పోతుంటే తప్పకుండా విలువైన సభా సమయం వృధా అయిపోతుంది.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, విషయం స్పష్టంగా వుంది. మేము అడిగింది, కాంప్రహెన్సివ్ పాలసీ గురించి. ఈ క్వశ్చన్ అవర్ చాలా ప్రధానమైనది ప్రజల సమస్యలకు సంబంధించింది. సభ్యులడిగిన అనేక ప్రశ్నలకు సంబంధించి మంత్రిగారు 2001 కాంప్రహెన్సివ్ పాలసీని రిఫర్ చేసారు. మరి 2001 తరువాత, చాలా యూనిట్లు మూతపడ్డాయి, చాలా విషయాలు జరిగాయి. మరి మేము అడిగిన ప్రశ్నలకు కనుక ముఖ్యమంత్రి గారు ఇక్కడే వున్నారు కాబట్టి, వారు సమాధానం చెప్పి వుంటే మేము వాకౌట్ చేసే పరిస్థితి వచ్చేది కాదు. సభలో సభ్యులు సంతృప్తి చెందని పరిస్థితి వస్తోంది అనుకున్నపుడు సభా నాయకులు జోక్యం చేసుకుని ఈ పరిస్థితిని చక్కదిద్దితే, ప్రభుత్వ వైఖరి ఏమిటో చెప్పినట్లయితే, మేము వాకౌట్ చేసే పరిస్థితి తలెత్తి వుండేది కాదేమో.

గత ప్రభుత్వం తప్పేమీ లేదు, ఇండస్ట్రీలు సిక్ అవలేదని నేను చెప్పడం లేదు. తమరు రూలింగ్ అంటున్నారు. రూలింగ్‌కు సంబంధించి కాంగ్రెస్ సభ్యులు ఇటు వైపు వున్నపుడు, ప్రతిభా భారతి గారు చెయిర్‌లో వున్నపుడు మనం ఎలిగేషన్స్ చేసినపుడు కాని, లేక ఎలిగేషన్స్ చేసినా చేయకపోయినా చాలా విషయాలు మాట్లాడుకున్న సందర్భాలు వున్నాయి. కాని నిబంధనలు ఏమిటంటే, ఏమైనా ఎలిగేషన్స్ వుంటే, వాకౌట్ చేసిన తరువాత సభలో సభ్యులు లేకపోతే మాట్లాడ కూడదు. అవి మనకున్న నిబంధనలు.

తమరు ఇచ్చిన రూలింగ్స్‌కు లోబడి వుంటే నేను కాదని అనను. ముఖ్యమంత్రిగారు రియాక్ట్ అయి వుంటే, మేము వాకౌట్ చేసి వుండే వారమే కాదు. మంత్రిగారు వివరంగా ఆన్సర్ ఇచ్చి వుంటే బాగుండేది. మరి ఇప్పుడు సభా సమయం వృధా కాలేదా ?

MR. SPEAKER : We will leave it here now.

శ్రీ చాడా వెంకట రెడ్డి : అధ్యక్షా, ఈ ప్రశ్నకు సంబంధించి చాలా ఉధృతంగా చర్చ జరిగింది. ముఖ్యమంత్రి గారు సభలో కొద్దిసేపు వుండి బయటకు వెళిపోయారు. తరువాత ఈ ప్రశ్నపై సుదీర్ఘంగా చర్చ జరిగింది. ప్రతిపక్షాలు అన్నీ వాకౌట్ చేస్తున్న తరుణంలో, ఎన్నికలకు సంబంధించిన వాగ్దానం వుందని మేమందరమూ అభిప్రాయ పడ్డాము. ముఖ్యమంత్రి గారు జోక్యం చేసుకుని వుంటే వాకౌట్ చేసే పరిస్థితి వచ్చి వుండేది కాదు. ఏమైనప్పటికీ కూడా అందరూ వెళ్లిన తరువాత ముఖ్యమంత్రి గారు సుదీర్ఘంగా మాట్లాడడం జరిగింది. అయితే వారు ప్రశ్న గురించి కాకుండా అనేక పాలసీలకు సంబంధించిన విషయాలు చెప్పారు. మీరు సభా సమయం వృధా అవుతోందని మాకు చెబుతున్నారు. మరి ప్రభుత్వానికి ఎందుకు చెప్పరు ?

మిస్టర్ స్పీకర్ : ది ఇస్యూ బిఫోర్ ది హౌజ్ ఈజ్, గౌరవ సభ్యులు వాకౌట్ చేసిన తరువాత మాట్లాడడానికి స్కోప్ వుందా లేదా అనేది సబ్జక్ట్. Let me set the records straight.

శ్రీ చాడా వెంకట రెడ్డి : సభా నాయకులకు తప్పకుండా మాట్లాడే హక్కు వుంది, మంత్రి గారికీ ఆ హక్కు వుంది. అయితే సభా నాయకులు మేము ప్రశ్న వేయగానే సమాధానం చెప్పి పవుంటే బాగుండేది. మా ప్రశ్న చాలా స్పెసిఫిక్‌గా వుంది. సభా సమయం వృధా అయి వుండేది కాదని మా అభిప్రాయం.

SRI AKBARUDDIN OWAISI : Sir, after the Opposition Parties walked out from the House, yes sir, the Government and the Leader of the House has all the right to reply and give an answer. But it is a very unhealthy sign. When any question is being raised, it is not for any individual that it would be raised. It is for the welfare of the State and for the people of the State. And if an answer is not satisfactory then only a situation arises when one party would walk out, and here it was not just one party which has walked out but the entire Opposition Parties have walked out. It was you, the Hon'ble Chair who has asked the Hon'ble Minister, "is there anything else to be added on?" The Hon'ble Minister said no sir. She just added two words and sat down. We all thought that this is what the answer which has been given to us and in protest to that, all the Opposition leaders have walked out. After we walking out, the Hon'ble Chief Minister and the Leader of the House speaks for half-an-hour. Sir, it is not a healthy sign. We are here to oppose the wrong and to support the right. If we could also be a part of the discussion, we all leaders could have given very healthy suggestions and advice to the Government as to certain issue. But it was a very unhealthy practice.

MR. SPEAKER: Mr. Owaisi, you have made your point. The question here is while staging a walking out, all the Floor Leaders have made certain comments for which the Government is entitled to reply. Now, that is what is happened. Let us not get into the details. You have every right to express your opinion while staging a walk out. While staging a walk out, you have expressed your displeasure on certain issues for which the Government is entitled to reply. They have replied and this has been a ruling from the Chair which has been going on not from now, but from many times. As far as possible, we will try to see that the issue fits into the main question itself. There has been a deviation here. So, when there is a deviation here, there is a deviation there. Right from the beginning I have been telling that we have to stick to the main question and limit ourselves to the supplementaries. That is when the House can conduct and finish the agenda. But today, since the matter has come up, I would like to finish the whole issue today. Since the matter has come up, the matter got deviated in spite of trying to advice the Members to be restraint. In spite of that, the question got deviated. The Government gave their reply. The Hon'ble Members put in their questions. You are not happy. You have expressed your displeasure. The Government had a right. Now, they have replied to it. So let us leave it here. In future also, I would advise the Members that in Question Hour, we will limit ourselves to the main question.
ఉ.10.50

SRI AKBARUDDIN OWAISI: Sir, please listen to me.

M R. SPEAKER: I am only assisting you.

SRI AKBARUDDIN OWAISI: My only request through you is that the Hon'ble Leader of the House should take all the opposition leaders into confidence in any issue. Unless and until they have bveen taken into confidence I do not think that we can do real justice to the people of the State. Lastly, I want to say that our party really wants to protest. On this we want to lodge our protest. It is an unhealthy sign that all the opposition parties are walking out and the Hon'ble Chief Minister is speaking for half-an-hour.

మిస్టర్ స్పీకర్: ఆ ఇష్యూ మీద చాలా స్పష్టంగా చెప్పాను. You can also be very clear on the overall context of running the House. దాని మీద కూడా గమనించాలి అప్పుడే చెప్పారు. We are losing the time.

డా. జి. విజయ రామారావు : ప్రశ్నోత్తరాల సమయాన్ని క్రమబద్ధీకరించాలనే ప్రయత్నంలో సభ్యులకు అవకాశం ఇవ్వడం లేదు. ఈ రోజు పర్టిక్యులర్‌గా ప్రశ్నోత్తరాల సవయంలో ఎక్కువ హెజిటేట్ చేసింది, నిరసన వ్యక్తం చేసింది మేము. మా నిరసన తరువాత మొదలయింది. మాకు ప్రశ్న అడగడానికి సమయం ఇవ్వలేదు. మా సభ్యులకు అవకాశం ఇవ్వలేదు. మేము 26 మంది సభ్యులం ఉన్నాము.

MR. SPEAKER: On this issue I will come back to you later.

డా. జి. విజయ రామారావు: ఈ ప్రొటెస్ట్ మళ్లీ చేయాలా?

మిస్టర్ స్పీకర్: హౌజ్ టైమ్ ప్రొటెక్ట్ చేయాలి.

డా. జి. విజయ రామారావు: మాకు అనుబంధ ప్రశ్నలు వేయడానికి సమయం ఇవ్వని మీరు, సభ్యులందరూ వాకౌట్ చేసిన తరువాత గంటల తరబడి ఒక అంశం మీద ఇంత సేపూ మాట్లాడితే అది ఎక్కడ క్రమబద్ధీకరించినట్లు అవుతుంది. మీకు సమయం ఎక్కడ ఆదా అయింది.

మిస్టర్ స్పీకర్‌: 10 రిజిస్టర్డ్ పొలిటికల్ పార్టీస్ ఉన్నాయి. There are ten registered political parties. Today six parties have walked out. 6 రాజకీయ పార్టీలు ఈ రోజు నిరసన తెలుపుతూ వాకౌట్ చేశారు. ఒక్కోపార్టీ వారి వారి ఒపీనియన్ చెబుతూ వాకౌట్ చేశారు. వాకౌట్ చేసిన తరువాత మొదటి నుండి చెబుతూనే ఉన్నాను. The Government said they have right to reply to set the records straight. వారికి అవకాశం ఉంటుంది. అదే జరిగింది. మీరు 5 నిమిషాలు, మిగతా వారు 10 నిమిషాలు మాట్లాడవచ్చు. Overall, I put together in this way. The Government has got right to reply and this is the ruling given by me. It has been given by my predecessor and I am following it.

డా. జి. విజయ రామారావు: మేము ప్రతిపక్షాలన్నీ వాకౌట్ చేసిన తరువాత మీరు ఎక్కువ సమయం ప్రభుత్వ పక్షానికి, పాలక పక్షానికి ఇచ్చి మాట్లాడనివ్వడంవల్ల మా గొంతులు నొక్కడంతప్ప మరొకటి కాదు.

MR. SPEAKER: How can I help you? Such remarks are not good for the House. I have made it very clear. Six parties have staged walk out.

( అంతరాయం )

శ్రీ జి. కిషన్ రెడ్డి: మేము చాలా స్పష్టంగా అందరం వాకౌట్ చేశాము. ఖాయిలా పడిన పరిశ్రమల కార్మికులకు పునరావాసం కల్పించాలనీ, వాటిని తెరిపించాలని అన్నాము. దానికి సంబంధించి ముఖ్యమంత్రిగారు మాట్లాడితే అభ్యంతరం లేదు. వారికి అధికారం ఉంది . ఈ రోజు మొత్తం ఇండస్ట్రియల్ పాలసీ గురించి మాట్లాడారు. ఫ్యాబ్ సిటి గురించి మాట్లాడారు. ఫ్యాబ్ సిటీలో మూతపడిన ఐడిబిఐ కార్మికులకు, ఆల్విన్ కార్మికులకు ఉద్యోగాలు ఇస్తున్నారా? రాష్ట్రంలో మూత పడిన కార్మికులకు ఉద్యోగాలు ఇస్తారా? దాని గురించి మాట్లాడితే అభ్యంతరం లేదు. అందరిని బయటకు పంపించి ఖాయిలా పడిన పరిశ్రమలకు బడ్జెట్ పెంచుతున్నామని కానీ, స్పష్టంగా వాటిని తెరుస్తున్నామని కాని చెప్పలేదు.

శ్రీ యు. పురుషోత్తము రెడ్డి: దురదృష్టంకొద్దీ నేను చాలా కాలం నుండి ఈ సభలో జరిగే కార్యకాలపాలు చూస్తున్నాను. కానీ ఇంతవరకూ ఇటువంటివి చూడలేదు. బహుశా, ఇక ముందు కూడా చూడలేనేమో? ఈ సభను ఆపుదామనేది వారి ఉద్దేశ్యం. ఎటువంటిది ఒకసారి వాయిదా తీర్మానం అవుతుందో అర్థం చేసుకోవాలి. ఒకసారి వాయిదా తీర్మానం స్పీకర్ నిరాక రించిన తరువాత ఆ వాయిదా తీర్మానాన్ని...

( అంతరాయం )

నేను మాట్లాడుతూ ఉంటే, మధ్యలో వారంతా అలా మాట్లాడడం ఏమిటి? ఒకసారి వాయిదా తీర్మానాన్ని స్పీకర్ నిరాకరించిన తరువాత ఆ అంశాన్ని లేవనెత్తవచ్చునా? మొదలు అది డిసైడ్ చేయండి. మీరు కూడా దానిని నిరాకరించిన తరువాత మళ్లీ ఎలా చేసే ప్రశ్న రాదు. ఒకసారి దానిని చూడాలి. క్వశ్చన్ అవర్‌లో గంటలు గంటలు మా ఇష్టం వచ్చినట్లు మాట్లాడతాము, మేము వాకౌట్ చేసినా ముఖ్యమంత్రిగారు మాట్లాడవద్దు. మేము లేనప్పుడు మాట్లాడవద్దు. మీరు అందుకు ఒప్పుకోవద్దు అంటే ఇదెక్కడి సాంప్రదాయమండీ? ఈ సమస్య ఎక్కడి నుండి వచ్చింది. ఖాయిలా పడిన పరిశ్రమలను మేము మూసి వేస్తాము, మీరు తెరవండని, వారేమో మూసివేస్తారు, ఈ ముఖ్యమంత్రిగారు వచ్చి తెలవాలని వారు మాట్లాడితే దానికి అర్థం ఉండాలి. ఇవన్నీ ప్రతిపక్షాలు కావు. ఒక్కటే ప్రతిపక్షం. ఇవన్నీ మిత్రపక్షాలు. మా బలంతో గెలిచిన వారు.

( ఈ దశలో సిపిఐ., సిపియం మరియు టిఆర్ఎస్., పార్టీలకు చెందిన గౌ. సభ్యులు తమ స్థానాలలో నిలబడి తీవ్ర అభ్యంతరాలు వ్యక్తపరచసాగారు )

MR. SPEAKER: All the remaining Starred questions are deemed to have been answered. (అనుబంధము -1) Short Notice Questions are postponed. Tea break for ten minutes.

(The House then adjourned at 10.59 A.M for Tea break.)

(The House re-assembled at 11.23 a.m. after Tea Break with Hon'ble the Speaker in the Chair)

## ప్రకటన

## శాసనసభ్యులు శ్రీ తోట నరసింహం అరెస్ట్ మరియు విడుదల గురించి

MR.SPEAKER: I am to announce to the House that Sri Thota Narsimham, M.L.A. was arrested at 16.00 hours on 22.2.2006 in Crime No.19/2006 under Sections 147, 332, 506 read with 149 I.P.C. and Section 3(1)(x) of Prevention of S.C. and S.T. Atrocities Act, 1989 of Gokavaram Police Station and was released on bail.

All papers are deemed to have been laid on the Table of the House.

## సభా సమక్షంలో ఉంచిన పత్రములు

A copy of the Audit Report of the Andhra Pradesh Infrastructure Authority for the year 2004-2005, as required under Section 79 of the Andhra Pradesh Infrastructure Development Enabling Act, 2001.

## సభా కార్యక్రమము

MR.SPEAKER: Now we will take up the next item. పవర్ సిట్యుయేషన్ పైన స్టేట్‌మెంట్ అన్నారు. ఎందుకంటే బి.ఏ.సి.లో స్టేట్‌మెంట్ అనుకొన్నాము. What we will do is on that I will ask the Minister to make a statement. After the Minister gives statement, I will request the members to make few references on that. That will be allowed.

SRI NOMULA NARSIMHAIAH: We don't want to create an issue, Sir.

MR.SPEAKER: That issue is closed. Again do'nt revive it.

శ్రీ నోముల నర్సింహయ్య :- అధ్యక్షా, పురుషోత్తమరెడ్డి గారంటే మాకు గౌరవం ఉంది.

SRI N.KIRAN KUMAR REDDY: Sir, let Purushotham Reddy Garu speak.

MR.SPEAKER: The matter is closed.

శ్రీ నోముల నర్సింహయ్య :- అధ్యక్షా, పురుషోత్తమరెడ్డి గారంటే మాకు గౌరవం ఉంది. వారు సొసైటీ ఎన్నికలను చాలా సార్లు వాయిదా వేసిన తరువాత కూడా మా వారే గెలిచారు. మా వారి వల్లే మీరు గెలిచారు, మీ వారి వల్ల మేము గెలిచామా అన్నది ప్రశ్న కాదు. ప్రజా వ్యతిరేక అంశాలు ఏవైతే ఉన్నాయో, ప్రజా అనుకూల అంశాల కోసం మీరు మేము గెలిచామనేది మర్చేపోవడం అత్యంత బాధాకరం అని తెలియజేస్తున్నాను.

SRI Y.RAMAKRISHNUDU : Speaker Sir, Power is very serious subject. బి.ఎ.సి.లో ఈ అంశంపై డిస్కస్ చేస్తామని మా లీడర్ అడిగారు. ఇక్కడ కూడా అడిగాము. పది రోజులు పూర్తి కావస్తున్నా ఇంకా చర్చకు రాలేదు. వారు తమరికి ఏదో నోటీస్ ఇచ్చారు. స్టేట్‌మెంట్‌తో సరిపోదు. స్టేట్‌మెంట్ పెడితే పెట్టమనండి కానీ, that should be converted in to debate.

MR.SPEAKER : What did I say Ramakrishnudu Garu? What happened was బి.ఎ.సి.లో పవర్ సిట్యుయేషన్ పై చర్చకావాలన్నప్పుడు, దీనిపై స్టేట్‌మెంట్ ఇప్పిస్తామని అన్నాము. I have already told the members that they will be given an opportunity to speak on that. అంతేకాక, కొన్ని ప్రత్యేకమైన జిల్లాల్లో సమస్య చాలా ఇబ్బందికరంగా ఉంది. ఆ జిల్లాల వారితో కూడా మినిస్టర్ గారితో మీటింగ్ ఏర్పాటు చేస్తామని బి.ఎ.సి.లో అన్నారు. కాబట్టి Now Minister will

make a statement. Subsequently Hon'ble Members can definitely make references on that. If he also agrees he will have a meeting with the concerned officials.

శ్రీ యనమల రామకృష్ణుడు :- అధ్యక్షా, ఈ విషయంలో స్వల్ప తేడా ఉంది. 'Members can make a reference' అనేదానికి డిబేట్‌కి తేడా ఉంది. అధ్యక్షా, డిబేట్ క్రింద మార్చాలి హౌజ్‌లో అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చాము. డిబేట్ క్రింద తీసుకువస్తామని అన్నారు. స్టేట్‌మెంట్ ఇస్తే అభ్యంతరం లేదు. That should be converted into debate so that all members can participate. Throughout the State there is a problem in power supply.

శ్రీ కె. రోశయ్య :- అధ్యక్షా, రామకృష్ణుడు గారు ఆ రోజు సభలో లేరు. 14వ తేదీన గవర్నర్ గారి ప్రసంగం అయింది. 15వ తేదీన కండోలెన్స్ మోషన్ వచ్చింది. 14వ తేదిన బి.ఎ.సి.లో చెప్పిన మాట ప్రకారంగా మీకు 16వ తేదీన లెటర్ ఇచ్చాము. బి.ఏ.సి.లో అన్న ప్రకారంగా On 16th a letter was given seeking permission to make a statement. స్పీకర్ గారు ఉన్న పరిస్థితులను సర్దుబాటు చేసి అవకాశం ఇచ్చారు. స్టేట్‌మెంట్ పైన డిస్కస్ చేయడానికి అనుమతి ఇస్తున్నారు. Government never wanted to delay. డిస్కషన్ అక్కర లేకుండా, స్టేట్‌మెంట్ చేయమంటే కూడా చేస్తారు. ఇప్పుడు అక్కరలేదు, అనే భావన మీదైతే తరవాత తీసుకొందాము.

SRI Y.RAMAKRISHNUDU: It is not correct. లెజిస్లేటీవ్ అఫైర్స్ మంత్రి గారు అలా ట్విస్ట్ చేయడం కరక్టు కాదు.

MR.SPEAKER: Let me enlighten you on the happenings before you came. When the members wanted a statement, the Minister requested for permission to make a statement. The Government is ready with the statement. Now you wanted a short discussion. What the Minister says is that for discussion they need to prepare a separate note. If the statement can be discussed, it will be well and good. If there is a necessity for a separate note, then they will need time.

శ్రీ యనమల రామకృష్ణుడు :- అధ్యక్షా, స్టేట్‌మెంట్ అయిన తరువాత డిస్కషన్‌కి అలా చేయాలన్నది మా ఉద్దేశ్యం. మేము రెండు అడ్జర్న్‌మెంట్ మోషన్స్ ఇచ్చి వాటిపై డిస్కషన్స్ కావాలని అన్నాము. లెజిస్లేటీవ్ అఫైర్స్ మంత్రి గారు మీరు వద్దంటే మేము మానేస్తామని అంటున్నారు. మేము డిస్కషన్స్ వద్దని అనడం లేదు . We are demanding. We have given adjournment motion. We want a debate on it.

MR.SPEAKER: Let the Minister make a statement.

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డి (వాయల్పాడు):- అధ్యక్షా, వేరే ఎవరైనా అలా మాట్లాడితే సరే కానీ, గౌరవనీయులైన రామకృష్ణుడు గారు 5 సంవత్సరాల కాలం అధ్యక్షులుగా పనిచేశారు. 7 సంవత్సరాలపాటు లెజిస్లేటీవ్ అఫైర్స్ మంత్రి గా పనిచేశారు. రెండు అడ్జర్న్‌మెంట్ మోషన్స్ ఇచ్చామని అన్నారు. ఇదే సభలో రెండు అడ్జర్న్‌మెంట్ మోషన్స్ ఒకే అంశంపై ఎలా ఇస్తారు. ప్రతిపక్షం వారు హౌజ్ ని ఏ విధంగా స్టాల్ చేస్తున్నారో తెలియజేస్తున్నాను. ఒకే అంశంపై రెండు పర్యాయాలు అడ్జర్న్‌మెంట్ మోషన్ ఎట్లా ఇస్తారని అడుగుతున్నాను.

ఉ11.30

శ్రీ పి.కేశవ్: అధ్యక్షా, శాసన సభ ప్రారంభమైన మొదటి రోజున తెలుగుదేశం పార్టీ ఒక ఎడ్జర్నమెంటు మోషన్ ఇస్తే దాదాపు అన్ని పార్టీలు కూడా అదే అంశం మీద ఎడ్జర్నమెంటు మోషన్సు ఇచ్చాయి. ఆ రోజు స్టేట్‌మెంటు ఇవ్వాలని పట్టుబడితే ఇస్తామని రోశయ్యగారు ఒప్పుకున్నారు ప్రెజరికి. 4,5 రోజుల జరిగిన తరువాత కూడా స్టేట్‌మెంటు రాకపోతే తెలుగుదేశం పార్టీ అదే అంశం మీద అనే అటువంటి విషయం కిరణ్‌కుమార్‌రెడ్డిగారు చెబుతున్నారు. The Chief Whip should know as to what was the Adjournment Motion that was given in the House. There are two different issues on the power

subject. మెంబరు చెప్పడం కాదు. స్పీకర్‌గారు ఆ రోజు రిజక్టు చేస్తూ కూడా ఇది ఇంతకుముందు ఈ అంశం ఇచ్చారని కాబట్టి రిజక్టు చేస్తున్నానని అన లేదు. దాని మీద మాట్లాడడం చాలా బాధాకరం.

శ్రీ మహమ్మద్ ఆలీ షబ్బీర్: అధ్యక్షా, మీకు ధన్యవాదాలు వీక్ తరువాత అయినా స్టేట్‌మెంటు ఇచ్చే అవకాశాన్ని ఇచ్చారు. నేను స్టేట్‌మెంటు కంటే ముందు సభ్యులకు తెలియచేసేది ఏమంటే ప్రభుత్వం ఎప్పుడైనా డిబేట్ కాని డిస్‌కషన్ కాని స్టేట్‌మెంటు మొదటిరోజు నుంచి కూడా మేము సిద్దంగా ఉన్నాము. ఎప్పుడు కూడా వెనుకకుపోయే సమస్యలేదు. మేము స్టేట్‌మెంటు ఇప్పటికే దాదాపు 16వ తేదీ నాడే తమరికి సబ్‌మిట్ చేయడం జరిగింది.

## వివరణ

## వ్యవసాయరంగానికి విద్యుచ్ఛక్తి సరఫరా గురించి

Power supply during the Khariff season has been satisfactory and the maximum energy supplied per day was 160 MU and peak demand met was 7359 MW in the month of October, 2005.

During the Rabi season there has been an unprecedented increase in demand from the 3rd week of January, 2006. The maximum demand has reached 8210 MW on Feb 17th which is the highest in the history of the State and is 12.2% more than the maximum demand reached last year. The energy supplied during 18th Feb 2006 is 167.1 MU which is 11.3% more than 150.01 MU supplied on the same day last year.

During the week from February 13th to 18th, 2006 APTRANSCO is supplying about 163.57 MU per day. This is 10.6% more than the energy supplied during the same period last year, which was 147.9 MU.

During the same period in 2003-04 the energy supplied per day was 138.93 MU. The increase in supply of energy per day during the current year is 17.84%. The peak demand met during the same period in 2003-04 was 6478 MW. The increase during the current year as compared to 2003-04 is 1416 MW which is an 20.99% increase.

The sales to agricultural sector during January to March has increased from 3377 MU in 2002-03 to 3798 MU in 2004-05. During the current year, at current levels of consumption, it is estimated that it will cross 5000 MU.

With increased availability of ground water during the current year, the agricultural consumption has increased on account of continuous operation of the pumps during assigned time block periods and it is expected that the requirement will further increase in the coming days of the current Rabi season.

Based on current trends, it is estimated that the average energy requirement during the second half of the February will be 165 MU which may increase to 175 MU in March 2006.

With increase in demand from the middle of January, 2006, the maximum load was incident on the grid during day time. This was resulting in continuous hydel generation from Srisailam/Nagarjunasagar complex, depleting the reservoir levels rapidly. At current levels of generation, Srisailam reservoir will fall below MDDL by first week of March itself. Since water is needed to be preserved in the Srisailam reservoir till end of May to meet the generation. In view of this the daily generation availability is of the order of 155 MU, whereas the average requirement is 165 MU. The increase in demand is mainly due to agriculture. In order to meet the increasing agriculture demand, it has become necessary to regulate overall demand by resorting to load shedding in Towns and Mandal head quarters. Load relief is being availed at 11 KV feeders for 2 hrs on rotation basis during day time. Such regulation is essential to save the standing crop. Our Government has assured a minimum of 7

hours of supply to agriculture. With increase in demand, the load on the Grid has increased during day time as 7 hours agricultural supply was being given for both groups during the day time in the majority of districts. Since there was a margin at night, agricultural supply timings are regrouped in order to ensure that system stability is maintained without low voltages and reservoir levels also maintained to meet power, drinking water and irrigation needs in the coming months. Agricultural supply timings are grouped in such a way that one group gets 7 hours continuous supply during day time and the other group gets supply in two spells, 4 hours day time and 3 hours in night time or 7 hours during night time. The groups will rotated weekly so that every farmer gets 7 hours continuous supply in the day time every alternate week. Supply in two spells is not a new arrangement, and has been done in every rabi season to meet the load. By this arrangement it is expected that about 300 MW of peak demand will be shifted from day time to night, enabling the system to meet the demand.

Our Government has been advocating that paddy should not be grown under wells and bore wells in rabi season. The agriculture Department, Revenue Department and Power Utilities conducted meetings during the month of November, 2005 with farmers advising crop diversification. However, paddy has been grown under wells and bore wells, estimated at 7.15 lakh acres as on 15th Feb, 2006.

Field officers of APTRANSCO/DISCOMS are closely watching the crop condition on a day-do-day basis. If in any area, the crops are reported to be under stress for inadequate power supply, the crops will be inspected to re-evaluate the requirement of hours of power supply. Adjustments will be made so that additional hours of supply will be made available, as per crop requirement. Low voltage problems whenever reported are being immediately attended to. During the current year, 43000 distribution transformers have been added in rural areas, besides 94 Nos. of 33/11 kv substations in order to improve voltages and supply reliable and quality power. Farmers are assured that no standing crop will be allowed to be in distress due to inadequate power supply.

Substation wise meetings were held by power utilities from 6-2-2006 to 12-2-2006 covering all agricultural load based substations to:

Inform all farmers about revised agriculture timings and to assure farmers that standing crop will not be affected. Address the problems regarding overloading of feeders, distribution transformers and take remedial measures. Propagate use of capacitors, and fixing the same by 31st March, 2006. In order to ensure that DTRs are replaced as quickly as possible, 260 DTR repair centers are established as compared to 85 existing in 2003-04, and sufficient rolling stock of healthy DTRs are made available in all centers for prompt replacement of failed DTRs. DTR failure rate has come down to 7.50% compared to 9.13% during the same period last year. As per standards performance mandated by the regulator, failed DTRs are to be replaced within 48 hours in rural areas. The power utilities are replacing failed DTRs within the stipulated time.

Field Officers of APTRANSCO and DISCOMS as well as Farmers' Associations have informed that rigs are operating at various places in districts for digging of new bore wells, and pumpsets are being erected and hooked directly to lines, drawing power unauthorizedly. This is resulting in overloading of transformers and burning of motors. The system may not sustain beyond a peak demand of 8300 MW and energy of 175 MU per day. Further, indiscriminate drilling adversely affects the groundwater table, as also existing irrigation wells and drinking water sources. Instructions are re-iterated to District Administration to implement WALTA for restricting the unauthorized use of rigs.

During 2005-06, up to end of January, 2006 29705 services were released bringing the total agricultural services existing in the State to 24.04 lakhs. As per the modified policy, 94.58% of agricultural services are having the benefit of free power. Government has given instructions that all the un-authorized agricultural pump-sets for which DDs have been paid, may be regularized, provided that the farmers have installed capacitors of adequate rating and frictionless foot-valves in case of open wells. GoAP has waived the total outstanding agricultural arrears amounting to Rs.1254 crores accumulated up to the end of March, 2004, providing substantial relief to agricultural consumers. Total subsidy provided to agriculture sector is Rs. 2024 crores during 2004-05 and Rs.2062 crs during 2005-06. Government is giving priority to Lift irrigation. There are currently 2404 lift irrigation schemes in the

State. Supply is being released for 268 LI schemes during 2005-06. Dedicated feeders are being provided to 213 HT LI schemes for providing 16 hours of supply.

15 Nos. EHT substations, 124 Nos. 33 KV substations and 56641 distribution transformers are added to the system up to January 2006 during 2005-06. Power Transformer capacity of 1652 MVA is added to the EHT system. Of a total i investment of Rs. 2013 crores by APTRANSCO/DISCOMS during 2005-06, Rs. 1430 crores is being invested in rural areas to ensure quality and reliable power supply to agricultural and rural consumers.

There is no sale of a single unit of power outside the State during both night and day time from 1st February, 2006. In the earlier months, whenever there was low demand conditions within the State, sale of power was resorted to, after fully meeting the needs of the State, in periods when there was surplus power available, as was being done from 2001-02. The power utilities have made all efforts to buy power from other States to meet the unprecedented increased demand. However there is shortage all over the country, and with difficulty the utilities have tied up for purchase of 300 MV of power for 6 hrs during the night for the month of March 2006. This will be an additional financial commitment of Rs. 23.1 crores.

As per the modified free power policy and as per Tariff Order 2005-06, farmers should provide capacitor of adequate rating by March 2006. The installation of capacitors will benefit farmers as it will ensure improved voltages and prevent burning of motors. The capacitors are being made available for sale in Section Offices throughout the State. District Administration/DISCOMS are making all efforts to facilitate installation of capacitors by farmers by 31st March, 2006. Government reiterates its commitment to the agriculture sector and it is assured that standing crops during Rabi 2005-06 will be protected by all means.
ఉ.11.40

శ్రీ కె. సుబ్బారాయుడు (నర్సాపురం): చాలా సంతోషం. అసెంబ్లీ మొదటి రోజునుండి రైతులుపడుతున్న ఇబ్బందులను సభదృష్టికి తీసుకువచ్చి తద్వారా రైతాంగానికి న్యాయంచేయాలనే ఉద్దేశ్యంతో పవర్ సెక్టార్ మీద చర్చజరగాలని ప్రతిపక్షపార్టీలన్నీ ప్రతినిత్యం డిమాండ్‌చేస్తూ ఉంటే గౌరవస్పీకర్‌గారు ఈరోజు అవకాశం ఇచ్చినందుకు ముందుగా నా ధన్యవాదాలు తెలియచేసుకుంటున్నాను. పవర్ సప్లై సరిపోవటంలేదు, కనుక ఏవిధంగా పంటలు కాపాడటానికి చర్యలు తీసుకుంటారని మేము అడిగినప్పుడు గౌరవ మంత్రివర్యులు ఇచ్చిన స్టేట్‌మెంట్‌లో కనీసం ఒక్క ముక్కలో కూడా తెలియచేయకపోవటం మా అందరినీ చాలా నిరాశపరచింది. ఈనాడు ప్రభుత్వం ముఖ్యంగా కెపాసిటర్స్, కెపాసిటర్స్ అనే పదం పదేపదే చెప్పటం, కెపాసిటర్స్ కోసమే ప్రభుత్వం పనిచేస్తోంది, కెపాసిటర్స్ అమ్ముకోవాలనే ఆలోచన ప్రభుత్వానికి ఉన్నట్లు చెప్పటం సరికాదు. కేవలం కెపాసిటర్స్ పెట్టుకుంటేనే పూర్తిగా రైతులకు కావలసిన కరెంట్ వస్తుందనే భావన ఈనాడు కలుగచేశారు. ఇది సరికాదు.
ఉ.11.50

ఇది కూడా అవాస్తవం. ఫైనల్‌గా మంత్రి గారిచ్చిన సమాధానం తెలుగు ప్రతి చివరిలో వ్యవసాయ రంగం పురోభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి వుందని పునరుద్ఘాటిస్తూ 2005-06 రబీలో కోతకు వచ్చిన పంటను అన్ని విధాలుగా రక్షించడం జరుగుతుందని హామీ ఇవ్వడమయిందని చెప్పారు. అధ్యక్షా, కోతకు వచ్చిన పంటకు ప్రభుత్వం ప్రత్యేకంగా హామీ ఇవ్వడం ఏమిటి? రైతే చూసుకుంటాడు. మేము కోరేదేమిటంటే కోతకు వచ్చేవరకుకూడా పంటను రక్షించాలని కోరుతున్నాము. ముఖ్యంగా ఈనాడు మంత్రి గారిచ్చిన స్టేట్‌మెంట్‌లో డిమాండ్ పెరగడం గురించి బాగా స్ట్రెస్ చేసి చెప్పడం జరిగింది. నేను మంత్రిగారికి చెప్పేదేమంటే డిమాండ్ ఈనాడు కొత్తగా పెరగడం లేదు. పైగా పెరిగిన డిమాండు కూడా ఒక్క అగ్రికల్చర్ సెక్టార్ విషయంలో మాత్రమే పెరగలేదని మంత్రి గారు తెలుసుకోవాలని కోరుతున్నాను. డిమాండ్ పెరిగిన మాట వాస్తవం. కాని పెరిగిన డిమాండ్ నూటికి నూరు శాతం అగ్రికల్చర్ మీదే పెరిగిందన్న భావన కలిగే విధంగా మంత్రి గారు చెప్పడం సరియైన పద్ధతి కాదు.ఈ విధంగా చెప్పి శాసన సభను, ప్రజానీకాన్ని తప్పుదోవ పట్టించవద్దని నేను గౌరవ మంత్రి గారికి తెలియజేస్తున్నాను.

ఈనాడు చూసినట్లయితే డిమాండ్  పెరగడానికి గల కారణాలు ఏమిటో నాకున్న అవగాహన మేరకు నేను చెప్పదలచుకున్నాను. ఈనాడు డిమాండ్ పెరుగుదల అనేది అన్ని రంగాల ఇచ్చిన సర్వీసుల వల్ల వచ్చిన  మాట వాస్తవమా కాదా అని నేను గౌరవ మంత్రి గారిని అడుగుతున్నాను. అందులో అగ్రికల్చర్‌సర్వీసులు 89 వేల  247 మాత్రమే వున్న మాట వాస్తవమా కాదా?   మంత్రి గారి స్టేట్‌మెంట్‌లోపది శాతం పైబడి డిమాండ్ పెరిగిందని చెప్పారు.  ఇక్కడ మంత్రి గారికి నేను ఒక విషయం చెప్పదలచుకున్నాను. మీరిచ్చిన 13 లక్షల పై చిలుకు సర్వీసులలో 11 లక్షల 12 వేల సర్వీసులు గృహాలకు ఇచ్చారు. ఈ 11 లక్షల 12 వేల గృహ సర్వీసులకు గాను ఒక్కొక్క సర్వీసుకు రోజుకు రెండు యూనిట్ల చొప్పున లెక్క వేస్తే  2.2 మిలియన్‌యూనిట్లు అదనంగా ప్రతి రోజూ  ఖర్చవుతుంది. అదేవిధంగా ఒక లక్షా 27 వేల  సర్వీసులు ఎల్ టి పరిశ్రమలకు ఇచ్చారు. వీటికి గాను ఒక్కొక్క సర్వీసుకు రోజుకు 30 యూనిట్ల చొప్పున  ఖర్చయితే ఒక రోజుకు  ఐదు  మిలియన్ యూనిట్లు డిమాండ్ పెరిగే అవకాశముంది. అదేవిధంగా హెచ్ టి  పరంగా  492 సర్వీసులు కొత్తగా  ఇస్తే వాటికి గాను రోజుకు  5,277 యూనిట్స్ చొప్పున మొత్తం 2.6 మిలియన్ యూనిట్ల పవర్ అవసరమౌతుంది. అంటే అగ్రికల్చర్ సెక్టార్‌ను మినహాయిస్తే మీరిచ్చిన కొత్త సర్వీసుల మూలంగా 10, 11 శాతం  డిమాండ్ పెరిగింది తప్ప  వ్యవసాయ రంగం మూలంగా  ఒక్క  మిలియన్  యూనిట్ కూడా పెరగలేదని మీ ద్వారా గౌరవ మంత్రి గారికి తెలియజేస్తున్నాను.    ఈ సందర్భంగా నేను ప్రభుత్వానికి తెలియజేసేదేమంటే ప్రభుత్వం వేరే విధానాలను విడనాడి నీతి నిజాయితీతో రైతాంగానికి ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని తెలియజేస్తూ రైతాంగం యొక్క పంటలు ఎండిపోకుండా చేయడం కోసం ఏక కాలంలో పవర్ సప్లై చేసేందుకు చర్యలు తీసుకోవాలని మీ ద్వారా ప్రభుత్వాన్నికోరుతున్నాను.

(మీ హాయాంలో రైతులకు ఏవిధంగా పవర్‌సప్లై ఇచ్చారో గుర్తు చేసుకోండి అన్న మాటలు అధికార పక్షం వైపు నుంచి వినిపించాయి)

మా హయాంలో రైతులు పండించిన ఒక్క పంట కూడా ఎండిపోకుండా వుండేందుకు చర్యలు తీసుకున్నాము. రిజర్వాయర్లలో నీరు లేకపోయినా  ఇతర రాష్ట్రాల నుండి యూనిట్‌కు మూడు రూపాయలు, నాలుగు రూపాయల చొప్పన కొని రైతులకు తొమ్మిది గంటల నుండి 12 గంటల వరకు పవర్‌సప్లై చేసిన విషయాన్ని వరచిపోవద్దని విజ్ఞప్తి చేస్తున్నాను. కాని మీరు రెండవ పంటకు నీరు పెట్టుకోవడానికిగాను రైతులకు  ఏడు గంటల పాటు కరెంట్ ఇవ్వడానికే కళ్లు తేలేసే పరిస్థితి వుంది. ఈ విషయంలో కనీసం ఒకసారి ఆలోచన చేయాలని కోరుతున్నాను.

(కరెంటు కోసం ధర్నాలు చేసిన వాళ్లను కాల్చి చంపారు అన్న మాటలు అధికార పక్షంవైపు నుంచి వినిపించాయి)

ఈనాడు ప్రత్యేకంగా కెపాసిటర్లు పెట్టుకోవాలని పదే పదే చెబుతున్నారు.  ఒక కెపాసిటర్ ధర రు. 125 చొప్పున 5 హెచ్‌పికి రెండు కెపాసిటర్లు పెట్టుకుంటే సరిపోతుందని చెబుతున్నారు.  ట్రాన్స్‌కో సి ఎమ్ డి రేఛల్ ఛటర్జీ గారు  3.2.2006 న గౌరవ ముఖ్యమంత్రి గారి సమక్షంలోనే ఈ విషయం చెప్పడం జరిగింది. అదేవిధంగా సి ఎమ్ డి గారు 1.2.2006 న కూడా తిరుపతిలో మాట్లాడుతూ 20 లక్షల సర్వీసులకు అవసరమైన కెపాసిటర్లు మా దగ్గర రెడీగా వున్నాయి. ఈ కెపాసిటర్లు అమర్చుకుంటే 40, 50 శాతం పవర్ ఆదా అవుతుందని వారు చెప్పడం జరిగింది.

(అధికార పక్షం వైపు నుంచి అభ్యంతరాలు )

ఇది నా స్టేట్‌మెంట్ కాదు.  ఈనాడున్న ట్రాన్స్‌కో సి ఎమ్ డి  గారి స్టేట్‌మెంట్ గురించి చెబుతున్నాను.  అదేవిధంగా గౌరవ ముఖ్యమంత్రి గారు కెపాసిటర్లు పెట్టుకుంటే   కనీసం 15 శాతం పవర్ ఆదా అయ్యే అవకాశముందని 3.2.2006వ తేదీ నాడు వారి ఆఫీసు నుంచి ప్రెస్ రిలీజ్ ఇచ్చిన మాట వాస్తవమా కాదా అని నేను అడుగుతున్నాను. గౌరవ ముఖ్యమంత్రి గారు చెప్పినట్లు కెపాసిటర్లు  అమర్చడం మూలంగా  15 శాతం  పవర్ ఆదా  అయితే  ఆ 15 శాతం చొప్పున సేవింగ్ వల్ల ప్రభుత్వానికి  ఆదా అయ్యే డబ్బు   ఒక సంవత్సరానికి రు. 570 కోట్లు అవుతుంది.   మరి గౌరవ ముఖ్యమంత్రి గారు చెప్పిన విధంగా ఒక్కొక్క

కెపాసిటర్ ధర రు. 125 చొప్పున మొత్తం 20, 24 లక్షల మెటార్లకు వాటిని అమర్చడానికి అయ్యే ఖర్చు రు. 60 కోట్లవుతుంది. కాబట్టి ప్రభుత్వానికి ఒక సంవత్సర కాలంలో రు. 570 కోట్లు ఆదా అవుతున్నప్పుడు మొత్తం వ్యవసాయ మెటార్లకు కెపాసిటర్లను అమర్చడానికి అయ్యే వ్యయం కేవలం రు. 60 కోట్లను ప్రభుత్వమే భరించడానికి ఎందుకు వెనుకాడుతున్నదని నేను మనవి చేస్తున్నాను. అందువల్ల రు. 570 కోట్లు ప్రభుత్వానికి ఆదా అవుతున్నప్పుడు కేవలం రు. 60 కోట్ల విలువైన కెపాసిటర్లను రైతులకు ఉచితంగా ప్రభుత్వమే సరఫరా చేయాలని నేను ఈ సందర్భంగా కోరుతున్నాను.

శ్రీ ఎన్.రఘువీరా రెడ్డిః సుబ్బారాయుడు గారూ, మీ ఉచిత సలహా చాలా బాగుంది.........

శ్రీ కె. సబ్బారాయుడుః ఈ నాడున్న రైతుల పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని రైతులకు కెపాసిటర్లను ఉచితంగా ప్రభుత్వమే సరఫరా చేయాలన్న నా విజ్ఞప్తి మేరకు చర్య తీసుకుంటే మీకు నమస్కారాలు. చర్య తీసుకోకుంటే వెయ్యి నమస్కారాలు. మేము రైతుల సంక్షేమం గురించి మాట్లాడుతున్నాము కాని ప్రభుత్వాన్ని కించపరిచే ఆలోచన మాకు లేదని తెలియజేస్తున్నాను.

శ్రీ పి. శశిధర్ రెడ్డి (మెదక్)ః దయ్యాలు వేదాలు వల్లించినట్లు వుంది.........

శ్రీ కె. సుబ్బారాయుడుః మీరు ఈ రోజున ఫ్రీపవర్ గురించి చెప్పడం జరుగుతున్నది. ఇప్పటి ముఖ్యమంత్రి గతంలో లీడర్ ఆఫ్ ది అపోజిషన్‌గా ఉన్నప్పుడు తెలుగుదేశం ప్రభుత్వం రైతాంగానికి రోజుకు తొమ్మిది గంటల చొప్పునవ పవర్ సప్లై చేస్తున్నప్పుడు తొమ్మిది గంటలు సరిపోదు పన్నెండు గంటలు చేయాలని డిమాండ్ చేసిన విషయం వాస్తవమా కాదా? ఈ నాడురాజశేఖర రెడ్డి గారు అధికారంలోకి వచ్చాక తొమ్మిది గంటల పవర్ సప్లైని కాస్తా ఏడు గంటలకే కుదించేసి రైతులను ప్రధానంగా అంధకారంలోకి తోసేసే పరిస్థితి ఎందుకు వచ్చిందని నేను ప్రభుత్వాన్ని అడుగుతున్నాను.

మ.12.00

ఈరోజు మీరు రెండు గంటల కరెంటు తగ్గించడం వల్ల అసలు ఉచిత విద్యుత్ అనే మాటకే అర్థం లేకుండా పోయింది. తొమ్మిది గంటలలో మేము ఇచ్చిన కరెంటు ఎంత, ఏడు గంటలలో మీరు ఇస్తున్న కరెంటు ఎంతో చెప్పండి. ఆనాడు మా ప్రభుత్వం వేల కోట్ల రూపాయలను ఇన్వెస్ట్ చేస్తే మీరు ఈనాడు ఎంత ఇన్వెస్ట్ చేశారో చెప్పండి. తొమ్మిది గంటల నుంచి ఏడు గంటలకు తగ్గించడం వల్ల మీకు ఎంత కరెంటు ఆదా అయిందో చెప్పాలని మంత్రిగారిని కోరుతున్నాను. మాకున్నటువంటి అవగాహన మేరకు ఈనాడున్న 24 లక్షల అగ్రికల్చరల్ సర్వీసులకు రెండు గంటల పవర్ సప్లై తగ్గించడం మూలంగా 3219 మిలియన్ యూనిట్ల పవర్ మీకు ఆదా అయింది. అంటే తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఇచ్చిన పవర్ కన్నా ఈనాడు కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్న కరెంటు 3219 మిలియన్ యూనిట్లు తగ్గిన మాట వాస్తవమా? కాదా చెప్పాలని కోరుతున్నాను.

(అధికార పార్టీ సభ్యుల నుంచి అంతరాయం )

దయచేసి విషయాలను తెలుసుకోండి మీరు. ఆవిధంగా రైతులకు ఇచ్చే కరెంటు ను తగ్గించడం మూలంగా ప్రభుత్వానికి రూ. 869కోట్లు డబ్బు రూపంలో ఆదా అయింది. ఉచిత విద్యుత్ రూపంలో మీరు రైతాంగానికి ఇస్తున్నది కేవలం రూ. 350 కోట్లు, అయితే ప్రభుత్వానికి వచ్చిన ఆదాయం మాత్రం రూ. 869 కోట్లనే విషయాన్ని మీద్వారా రైతాంగానికి తెలియజేస్తున్నాను. ఇక ఉచిత కరెంట్ అనే దానికి ఎక్కడ అర్థం వుందో తెలియజేయాలి. 2003-04 సంవత్సరం కన్నా ఈనాడు దేశ వ్యాప్తంగా వర్షాలు బాగా పడ్డాయి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా బాగానే పడ్డాయి, అలాగే అమెరికాలో కూడా వర్షాలు పడ్డాయి. తద్వారా మన జలాశ యాల్లోకి బాగా నీరు రావడం జరిగింది. దాని మూలంగా గతం కంటె ఈ సంవత్సరం నాలుగు వేల మిలియన్ యూనిట్ల విద్యు

త్‌ను అదనంగా హైడల్ జనరేషన్ ద్వారా ఉత్పతి చేసుకోవడం జరిగింది. హైడల్ జనరేషన్‌లో యూనిట్‌కు 25 పైసల నుంచి 30 పైసలు మాత్రమే ఖర్చు అవుతుందనే విషయాన్ని, అదే గనుక బొగ్గుతో ఉత్పత్తి చేసే థర్మల్ పవర్‌లోనైతే యూనిట్ కు రూ. 1.75 పైసల నుంచి రూ. 1.90 పైసలు ఖర్చు అవుతుందనే విషయాన్ని గౌరవ సభ్యులందరూ గమనించాలని కోరుతున్నాను. ఈనాడు నాలుగువేల మిలియన్ యూనిట్లను హైడల్ జనరేషన్‌లో రావడం మూలంగా, తక్కువ ఖర్చుతో అంటే యూనిట్‌కు 25పైసలు నుంచి 30 పైసలతో పవర్ జనరేషన్ కావడం వల్ల రూ. 560 కోట్లు ఆదా అయింది. అధికంగా నీరు రావడం, హైడల్ జనరేషన్ అదనంగా రావడం మూలంగా, అదే విధంగా మీరు రెండు గంటలు తగ్గించడం మూలంగా రూ. 1409 కోట్లు డైరెక్టుగా ప్రభుత్వానికి ఆదా అయిన విషయం వాస్తవమా, కాదా చెప్పాలని గౌరవ మంత్రివర్యులను కోరుతున్నాను. రూ. 1400 కోట్లకు పైబడి మీకు ఆదా అయినా రైతాంగానికి పూర్తి స్థాయిలో కరెంటు ఇవ్వడానికి ప్రభుత్వం ఎందుకు వెర్రి చూపులు చూస్తోందో చెప్పాలని కోరుతున్నాను. అధ్యక్షా, ఇంకొక విషయాన్ని తెలియజేయాలనుకుంటున్నాను. ఆంధ్ర రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడెల్లా పవర్ సెక్టారును నిర్లక్ష్యం చేయడం దురదృష్టకరం . ప్రభుత్వాన్ని కించపరచాలనే ఉద్దేశ్యం మాకు లేదు. ఈనాడు వ్యవసాయం చేయాలంటే కరెంటు కావాలి, వ్యాపారం చేయాలన్నా, ఇండస్ట్రీ పెట్టాలన్నా కరెంటు కావాలి, మంచినీరు త్రాగాలంటే కరెంటు కావాలి, మన ఇంట్లో మనం ఉండాలన్నా కూడా కరెంటు కావాలి, మరి ఇంత ప్రాధాన్యత సంతరించుకున్న కరెంటు విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరైన విధానం కాదని మనవి చేస్తున్నాను. ఈ సెక్టారును నిర్లక్ష్యం చేయకుండా అటెన్షన్ పే చేయమని మాత్రమే కోరుతున్నాం . 1982-83 నాటికి మనకు 2236 మెగావాట్ల పవర్ జనరేషన్ సామర్థ్యం మాత్రమే వుంది. ఎన్. టి. రామారావుగారు వచ్చిన తర్వాత 1989-90 లో దాన్ని 4500 మెగావాట్లకు పెంచడం జరిగింది. అంటే ఎన్.టి. రామారావుగారు దాన్ని డబుల్ చేశారు. ఆ తర్వాత ఐదేళ్లు కాంగ్రెస్ పార్టీ అధికారంలో వుంది, 1993-94 నాటికి చూసుకుంటే పవర్ జనరేషన్ సామర్థ్యం 5626 మెగావాట్లకు వచ్చింది, అంటే కేవలం 1100 మెగావాట్లు మాత్రమే కాంగ్రెస్ హయాంలో పెంచారు. ముఖ్యంగా గౌరవ చంద్రబాబు నాయుడు గారి హయాంలో 5600 మెగా వాట్ల పవర్‌ను అదనంగా యాడ్ చేసిన విషయం వాస్తవమా కాదా చెప్పాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. మేము ఆనాడు 5600 మెగావాట్ల పవర్‌ను అదనంగా యాడ్ చేసి మీకు అప్పజెప్పినా రైతులకు ఏడు గంటలు ఇవ్వడానికి వెల్లకిలా పడుతున్నారు . మేము ఆనాడు అదనంగా ఉత్పత్తి చేసి వుండకపోతే రాష్ట్రమంతా అంధకారంలో ఉండేది. మీరు ఈనాడు పవర్ సెక్టారును నిర్లక్ష్యం చేయవద్దని కోరుతున్నాం .

ఈనాడు గ్యాస్ విషయంలో కూడా ప్రభుత్వం సరైన చర్యలు తీసుకోవడం లేదు . త్వరితగతిన గ్యాస్ యూనిట్లు వచ్చేలా చర్యలు తీసుకోకపోతే భవిష్యత్తులో ఇంకా ఇబ్బందులు వస్తాయి. ఈనాడు రాష్ట్రంలో ఉన్నది మీప్రభుత్వమే, అలాగే కేంద్రంలో ఉన్నది కూడా మీ ప్రభుత్వమే. మనం పేపర్లలో, టివి లలో చూస్తున్నాం, ఆంధ్రలో గోదావరి బేసిన్‌లో కావలసినన్ని గ్యాస్ నిక్షేపాలున్నాయనే విషయం తెలుస్తోంది. కాని వాటిని వెలికి తీయడానికి ప్రభుత్వపరంగా ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం దురదృష్టకరం . త్వరితగతిన ఆ కార్యక్రమాలు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం .

తెలుగు దేశం ప్రభుత్వ హయాంలో ట్రాన్స్‌ఫార్మర్స్ విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకున్నాం . కాని ఈనాడు ట్రాన్స్‌ఫార్మర్స్ లేక రైతులు అనేక కష్టాలు పడుతున్నారు. లో ఓల్టేజీ సమస్య వల్ల మోటర్లు కాలిపోతున్నాయి. దీన్ని నివారించడానికి ప్రభుత్వం సరైన చర్యలు తీసుకోవడం లేదు. మా హయాంలో రెండు లక్షలకు పైబడి ట్రాన్స్‌ఫార్మర్స్ ఏర్పాటు చేశాం . మా హయాంలో 33 కెవి సబ్‌స్టేషన్స్ 1200 లకు పైబడి నిర్మాణం చేశాం . మా హయాంలోనే రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా 400 కెవి సబ్‌స్టేషన్స్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. అలాగే 220 కెవి సబ్‌స్టేషన్లను ఎక్కువగా ఏర్పాటు చేశాం . ట్రాన్స్‌మిషన్, డిస్ట్రిబ్యూషన్లను ఇంప్రూవ్ చేశాం . ఎందుకు చేశాం, రైతాంగం గురించే చేశాం, రైతుకు నాణ్యమైన కరెంటును ఎక్కువ సేపు ఇవ్వాలనే ఉద్దేశ్యంతో చేశాం, తెలుగుదేశం హయాంలో ఒక్క మోటరు కూడా కాలిపోకుండా, ఒక్క ఎకరం కూడా ఎండిపోకుండా పంటలు కాపాడిన విషయాన్ని తెలుసుకోవాలి. కాని ఈనాటి పరిస్థితి తద్విరుద్ధంగా వుంది. పేపర్లలో చూడండి – తడారు

తున్న పొలాలు (ప్రజాశక్తి) – ఇంత హైడల్ పవర్ జనరేషన్ రాష్ట్రంలో వుండి కూడా ఎందుకు ఈ ఇబ్బందులు? అలాగే 'రాలుతున్న రైతులు ' అని పేపర్లలో వచ్చింది. ఏదో ఆకులు రాలుతున్నాయనో గాని, పండ్లు రాలుతున్నాయనో అనుకున్నాం గాని ఆకుల్లాగా రైతులు రాలిపోతున్నారని మేము అనుకోలేదు. . ఈ విధంగా రైతులు చనిపోతుంటే ఈ ప్రభుత్వానికి చీమ కుట్టినట్లయినా లేదు. రాలుతున్న రైతుల గురించి ప్రభుత్వం ఏమి చేస్తుందని? అడుగుతున్నాను. కె.వి. సుబ్బారెడ్డి – చిత్తూరు, నర్సయ్య –కరీంనగర్, ఈవిధంగా ఎంతో మంది రైతులు చనిపోతున్నారు మీరు అర్థ రాత్రి కరెంటు ఇవ్వడం మూలంగా . దీని మీద ఏమి చర్యలు తీసుకుంటున్నారు? ఈరోజు – సబ్‌స్టేషన్ల ముట్టడి, అధికారుల నిర్బంధం – ఏ పేపర్ చూసినా, ఏ టివి చూసినా ఇవే కనబడుతున్నాయి . రాష్ట్రంలో పవర్ సప్లై ఏవిధంగా వుందో చెప్పడానికి ఇవన్నీ నిదర్శనాలు .
మ. 12.10

మిస్టర్ స్పీకర్ః ఇది స్టేట్‌మెంట్ కాబట్టి యు ఆర్ సీకింగ్ క్లారిఫికేషన్. ప్లీజ్ కంక్లూడ్. మీరు కరెంట్ క్రైసిస్ పైన మాట్లాడండి.

శ్రీ కె.సుబ్బారాయుడుః పేర్లు, అడ్రసులతో సహా చెప్పమంటే చెబుతాను. 25 మంది రైతాంగం కరెంటు విధానం వల్ల అశువులుబాశారు. నేను మాట్లాడిన దానిలో ఫలానాది డీవియేషన్ ఉందని చెప్పండి. మేము తొమ్మిది గంటలు డేటైమ్ పవర్ సప్లై చేయగలిగాము. మీరు ఏడు గంటలు పవర్ సప్లై అంటున్నారు. తొమ్మిది గంటల నుండి ఏడు గంటలు చేసి వసూలు చేయడానికి , ఉచితం ఇవ్వడానికి ఏమిటి తేడా? రు.800 కోట్లకు రు.300 కోట్లు ఇచ్చి ఏమి ఇచ్చేది? ఏమిటండీ సిగ్గులేకుండాను. ఏమిటండీ ఉచితం మీది? సిగ్గుండాలి చెప్పడానికి.........

(అంతరాయం)

శ్రీ ఎన్.కిరణ్‌కుమార్ రెడ్డిః అధ్యక్షా, సుబ్బారాయుడుగారు పవర్ మినిస్టరుగా ఉన్నప్పుడు ఆ విధంగా ఫ్లక్చువేషన్సు ఉన్నాయి. ఇప్పుడు కరెంట్ స్టేబుల్‌గా ఉంది. దయచేసి స్టేబుల్‌గా మాట్లాడమని కోరుతున్నాము. ఇలా ఫ్లక్చువేషన్సు అవసరం లేదు.

శ్రీ. కె.సుబ్బారాయుడుః ఇంత నిండు సభలో కిరణ్‌కుమార్ రెడ్డిగారు ఇలా మాట్లాడితే ఎలా? వారిని, అగ్రికల్చర్ మినిస్టర్‌గారిని జిల్లాకు వెళితే కదలనివ్వలేదు. ఆ విధంగా చెప్పడం దురదుష్టకరం . మా హయాంలో 5600 మెగావాట్స్ పవర్‌ను అదనంగా జనరేట్ చేయగలిగాము. భారతదేశంలోనే ఈనాడు ఆంధ్ర రాష్ట్రానికి ఒక ప్రత్యేక స్థానాన్ని కల్పించడం జరిగింది. ఏ రాష్ట్రంలో లేని విధంగా ఈ రోజు పవర్ సెక్టార్‌లో ఒక మోడల్ సెక్టారుగా ముఖ్యమంత్రి చంద్రబాబుగారి హయాంలో తీసుకురాగలిగాము. అన్ని రకాల సిస్టమ్స్ ఇంప్లిమెంట్ చేయడం వల్ల ఎఫెక్టివ్ అండ్ క్వాలిటీ పవర్ సెక్టారును చేయగలిగాము. రైతాంగానికి, ఇండస్ట్రీస్‌కు, ఎంత మారుమూల సెలయేర్ల మధ్యలో ఉన్నా క్వాలిటీ పవర్‌ను సప్లై చేయగలిగాము. ట్రాన్స్‌మిషన్ సిస్టమ్స్, డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్స్ అన్నీ కూడా చక్కని విధానంలో పెట్టి పవర్ జనరేషన్సు పెంచి మీకు అప్పచెప్పడం జరిగింది.

(అంతరాయం)

ఈ రోజు శ్రీశైలంలో, సీలేరులో వాటర్ ఉంది. మనకున్న పవర్ జనరేట్ చేసే అన్ని జలాశయాలలో నీరుంది. మేము తొమ్మిది గంటలు ఏకకాలంలో ఇచ్చాము. మీరు ఏడు గంటలు ఏడుసార్లు రాత్రి పగలు ఇవ్వడం సరైంది కాదు. ఆ రోజు ముఖ్యమంత్రిగారు అపోజిషన్ పార్టీలో ఉండగా చెప్పారు. ఉచిత విద్యుత్ జనాకర్షణ పథకం కాదు. దాని వల్ల ఉత్పత్తులు గణనీయంగా పెరుగుతాయి. దీనికి ఎన్ని కోట్లు అయినా ఖర్చు చేస్తాము. రైతులు పేద, ధనిక అనే తేడా లేకుండా ఇస్తాము. అందరికీ ఉచిత బల్బు ఇస్తాము. రెండు వేల సంవత్సరం ముందు నాటికి విద్యుత్ ఛార్జీలను రోల్‌బాక్ చేస్తాము. కాంగ్రెసు పార్టీ

ఏర్పడిన తరువాత పెండింగ్‌లో ఉన్న విద్యుత్ కనెక్షన్లు ఇస్తాము. ముప్పై రోజులలో కొత్త కెపాసిటర్లు పెడతాము. సర్‌చార్జీలు రద్దు చేస్తాము. విద్యుత్ బకాయిలు చెల్లించకండి. పిపిఏలు సమీక్షిస్తాము. రెండవ పంట వరి వేసుకోవద్దనడం తెలుగుదేశం పార్టీ విధానమా? ఆరు నెలల తరువాత చెప్పండని రోశయ్యగారు అన్నారు. ఇప్పటికి రెండు ఏళ్లు అయింది. జలాశయాలలో నీరు ఉంది. పవర్ జనరేషన్లు, గ్యాస్ జనరేషన్లు బాగా ఉన్నాయి. థర్మల్ ఉత్పత్తి పెంచాలి. క్వాలిటీ పవర్ ఉత్పత్తి చేయడానికి అవకాశాలున్నాయి. రైతాంగానికి చచ్చిపోయే దుస్థితి వచ్చింది. టైమ్లీ పవర్ సప్లై చేసి అన్ని రకాలుగా పంటలు కాపాడే విధంగా ఖచ్చితమైన చర్యలు తీసుకోవాలి. రు.2లకు, రు.3లకు బయట రాష్ట్రాల నుండి పవర్ తెచ్చి పంటలను కాపాడగలిగాము. ఈ రోజు మన దగ్గర కరెంటు ఉంది. ట్రాక్టర్లు, మోటార్లు కాలిపోతే ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాను. పవర్ సప్లైలో ఉన్న లోపాలను సరిదిద్ది మంచి పవర్‌ను రైతాంగానికి అందించే విధంగా ఖచ్చితమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్: ఈ సబ్జక్టును ఇంపార్టెన్సును బట్టి బడ్జెట్ మధ్యలో టేకప్ చేయడం జరిగింది. మై రెక్వెస్ట్ టు ఆల్ ది మెంబర్స్, ఆ లైన్‌లో మీ క్లారిఫికేషన్లు ఏమైనా ఉంటే చెప్పండి.

శ్రీమతి ఎమ్. పద్మా దేవేందర్ రెడ్డి (రామాయంపేట): కరెంటు మీద టైమ్ ఇవ్వకపోతే ఎలా అధ్యక్షా? మీరు టిఆర్ఎస్ వారికి టైమ్ ఇవ్వడం లేదు.

మిస్టర్ స్పీకర్: అది మీ వ్యక్తిగత సమస్య. ఇంపార్టెన్సును బట్టి స్టేట్‌మెంట్ ఇవ్వడం జరిగింది. క్లారిఫికేషన్లు కొరకు అవకాశం ఇచ్చాను.

శ్రీమతి ఎం. పద్మా దేవేందర్ రెడ్డి: ప్రతి శాసనసభ సమావేశాలలో మనం ముఖ్యంగా చర్చించే అంశాలలో కరెంటు కూడా ఒకటి. దీని మీద ఎన్ని సార్లు చర్చ జరిగినా నిర్మాణాత్మకమైన నిర్ణయాలు ఎప్పుడూ తీసుకోలేదు. తెలంగాణా రైతుల కడగండ్లను తీర్చలేకపోయాము. గౌరవ ముఖ్యమంత్రిగారు అపోజిషన్ పార్టీలో ఉన్నప్పుడు ఎద్దు ఏడ్చిన, వ్యవసాయం, రైతు ఏడ్చిన రాజ్యం ముందుకు సాగదని చాలాసార్లు అనే వారు. అధికారంలోకి వచ్చిన తరువాత ఆ శాస్త్రం తప్పేమో లేక తప్పు విన్నామేమోననిపిస్తుంది. ఎందుకంటే గత ప్రభుత్వం ఆ ప్రక్కన కూర్చోవటానికి కారణం ఇదొకటి. ఈ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి కారణం ఇదొకటి. 9 గంటల కరెంటు తెలంగాణా రైతాంగానికి ఇస్తామని గౌరవ ముఖ్యమంత్రిగారు చాలాసార్లు చెప్పడం జరిగింది. దానికి వ్యతిరేకంగా జరుగుతుంది.

(శ్రీ బి. వేదవ్యాస్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

తెలంగాణా రైతాంగం వరి వేసుకుంటే ఉరి వేసుకునే పరిస్థితి వచ్చింది. తన కన్నబిడ్డలను ఉరి పోసి చంపే పరిస్థితి వచ్చింది. తన కన్నబిడ్డలాంటి పైరు చేను ఎండి పోతుంటే , ఉరితాడు పేనుకుందామంటే ఆ సమయంలోనే కరెంటు ఉండడం లేదు. కరెంటు ఉంటే ఎండిపోయే పంటకు నీరు పారించుకుందామంటే అది లేదు. ఉరితాడు వేసుకోవడానికి మనస్సు మార్చుకునే పరిస్థితి లేదు. తెలంగాణా రైతాంగానికి ఉరితాడు వేసుకొని చనిపోయే పరిస్థితి వచ్చింది. ఇటువంటి పరిస్థితులు ప్రభుత్వానికి కనిపించుట లేదా? రాష్ట్రంలో అన్ని ప్రాంతాలను ఒకేలా చూడకూడదు. ప్రాంతాల వారీ డీవియేషన్ ఉంది. ప్రాంతాల వారీగా విభజించి చూడాలి. తెలంగాణా ప్రాంతం బోరు బావుల మీద ఆధారపడి ఉంది. చాలా కాలం పంపుసెట్లు బోరుబావుల కోసం తమ జీవితాలను తాకట్టు పెట్టి రైతులు అమర్చుకుంటున్నారు. రైతుల జీవితాలు కూల్చడానికి తప్ప చేలలో గింజలు రాల్చడానికి ఉపయోగపడడం లేదు. ప్రభుత్వ వ్యవసాయాధికారులను లెక్కకట్టమనండి. ఏ ప్రాంతానికి ఎంత కరెంటు అవసరం ఉందో, ఏ

జిల్లాను యూనిట్‌గా తీసుకోవలసిన అవసరం ఉంది. జిల్లాల వారీగా ఆంధ్ర ప్రాంతానికి వ్యవసాయానికి నీళ్లు అందిస్తున్నామో ప్రభుత్వానికి బాధ్యత ఉంది. ఒక ప్రాంతానికి విస్తీర్ణం రూపంలో ఎంత ఇరిగేట్ చేయబడుతుందో ఇంకో ప్రాంతానికి కూడా విస్తీర్ణం ఎన్ని రకాల వరకు నీరు అందించగలుగుతున్నాము. ప్రస్తుతానికి దేవుని దయ వల్ల వర్షాలు బాగాపడ్డాయి. నీరు ఉన్నా దానికి సరిపోయే కరెంటు ఎందుకు అందించలేకపోయాము. కరెంటు లేక తెలంగాణా రైతాంగం చాలా ఘోరంగా ఇబ్బంది పడుతున్నారు. కొన్ని రోజులైతే తెలంగాణాలో ఎద్దు ఏడ్చుడు ఉండదు, రైతులు ఉండరు.
మ. 12.20

అట్లాండి పరిస్థితి వస్తుంది. చాలా దారుణమైన దుస్థితిని రైతులు ఎదుర్కొంటున్నారు. గత ప్రభుత్వం చేసిన పి.పి.ఎలను ఎందుకు సమీక్షించడం లేదని అడుగుతున్నాను. పి.పి.ఎలను సమీక్షించవలసిన అవసరం ఉంది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 22 నెలలు అయ్యింది. ఇంతవరకు ఎందుకు సమీక్షించలేదు. మహారాష్ట్రలో డబోల కంపెనీ వాళ్లు ....

(అంతరాయం)

అధ్యక్షా, మాట్లాడనివ్వండి. మాకు ప్రజాస్వామ్యం లేదా? నేనేమి అన్‌పార్లమెంటరీగా మాట్లాడడం లేదు కదా! కొత్త వాళ్లం కదా, మాట్లాడే అవకాశం ఇవ్వాలి. డీవియేట్ చెయ్యద్దండి.

అధ్యక్షా, డబోలో కంపెనీ వాళ్లని, మహారాష్ట్ర పి.పి.ఎలను సమీక్షించడానికి సుప్రీం కోర్టు అనుకూలమైన తీర్పును ఇవ్వడం జరిగింది. మన దగ్గర ఎందుకు జరగడం లేదని అడుగుతున్నాను. నేను క్వశ్చన్స్ రూపంలో అడుగుతాను. అదే విధంగా 24 కేసులు, ప్రైవేట్ ప్రాజక్టులకు అనుకూలంగా స్టే తెచ్చుకున్నారు, హైకోర్టులో పెండింగ్ ఉంది. ఏ.పి.ఇ.ఆర్.సికి అధికారం ఉంది. ఏ.పి.ఇ.ఆర్.సికి అధికారం లేకుండా చేసి, దానిని నిర్వీర్యం చేసి హైకోర్టులో స్టే తెచ్చుకుంటే ప్రభుత్వం కళ్లుమూసుకొని ఎందుకు ఉంది? పి.పి.ఎలను ఎందుకు సమీక్షించడం లేదు? వందల కోట్లాది రూపాయలు వాళ్లకు అప్పనంగా ఇస్తున్నాము. ఎందుకు ఈ విధంగా చేస్తున్నాము? తెలంగాణాలో విజిలెన్స్ దాడుల పేరుతో కరెంటు బిల్లలు కట్టడం లేదని వాళ్ల పరువును బజారున పడేస్తున్నారు. కెరెంటు బిల్లులు వసూలు చేస్తే ఆఫ్టాల్ ముప్పై కోట్లు రావచ్చు. వీళ్లకు మాత్రం అప్పనంగా ఇస్తున్నాము. పి.పి.ఎలను సమీక్షించకుండా అగ్రిమెంట్ రూపంగా కోట్లాది రూపాయల ధనార్జన మనం తెచ్చిపెడుతున్నాము. ప్రభుత్వం ఎందుకు ఆలోచించడం లేదని అడుగుతున్నాను. అదే విధంగా జెన్కోను బలోపేతం చేయవలసిన అవసరం ఉంది.

(ఇంటరప్షన్స్)

అధ్యక్షా, ఇది ఎట్లా ఉందంటే వెనక నుండి ఏనుగు పోయిన సరే ముందు నుండి పీనుగు పోవద్దు అన్నట్లు ఉంది. దయచేసి మధ్యలో మాట్లాడవద్దని చెప్పండి. సభ్యులందరూ సహకరించాలి.

అధ్యక్షా, ప్రభుత్వ రంగంలో పవర్ ప్రాజెక్టులను తీసుకురావలసిన అవసరం ఉంది.

(ఇంటరప్షన్స్)

అధ్యక్షా, మనం ప్రైవేట్ ప్రాజెక్టులను ఎన్నో కోట్ల రూపాయలతో ఏర్పాటు చేసాము. బి.పి.ఎల్, హిందూజాని స్పెషల్‌గా కొన్ని కోట్ల రూపాయలతో పెట్టడం జరిగంది. కెటిపిపి, విటిపిపిలను జెన్కోలో రెండు కోట్ల రూపాయల చిన్న అమౌంట్‌తో ఏర్పాటు చేసాము. ఆ విధంగా కొత్త ప్రాజెక్టులను జెన్కో రూపంలో ఎందుకు ఏర్పాటు చేయడం లేదు. చర్యలు ఎందుకు చేపట్టడం లేదు? యూనిట్ కాస్ట్ తక్కువ ఉన్న పవర్ ప్రాజెక్టులను మనం ఎందుకు నిర్వీర్యం చేస్తున్నాము? వి.టి.పి.పిలో 1060 మె.వాకు

ఎక్స్‌ప్యాండ్ చేస్తున్నాము. కెటిపిపి పనులకు 20 వేల మె.వాలకు ఎక్స్‌ప్యాండ్ చేస్తామని ఎందుకు పక్కన పెట్టేసారు, ఎందుకు ఎక్స్‌ప్యాండ్ చేయడం లేదు? కె.టి.పి.పికి బొగ్గు ఉంది, నీళ్లు ఉన్నాయి దానికి కావలసిన అన్ని సౌకర్యాలు ఉన్నాయి. దాని ద్వారా ఉత్పత్తి అయ్యే కరెంటు మనకు ఉపయోగపడుతుంది కదా! రాయలసీమలో బొగ్గు ఉండదు, ఇక్కడ నుండి ట్రాన్స్‌పోర్ట్ చేసుకోవాలి, అక్కడ మనం పవర్ ప్రాజెక్టులు పెడుతున్నాము, వాటిని ఎక్స్‌ప్యాండ్ చేస్తున్నాము. తెలంగాణా ఏమి పాపం చేసింది? అన్ని సౌకర్యాలు ఉండి కూడా నిర్వీర్యం చేస్తున్నారు, because of Telangana. తెలంగాణా అనే పేరుతో నిర్వీర్యం చేస్తున్నారని సామాన్య మానవుడికి అర్థం అవుతుంది. అందరూ ఒకటి గమనించాలి. వి.టి.పి.పి ద్వారా కొనేది 1.20 పైసలు, ఆర్.టి.పి.పి ద్వారా 134 పైసలు, 91 పైసలకు కె.టి.పి.పి నుండి పవర్ తెచ్చుకోవచ్చు. దానిని ఎందుకు ఎక్స్‌ప్యాండ్ చెయ్యడం లేదని అడుగుతున్నాను. ఇది నిజంగా దురదృష్టకరం. రామగుండం థర్మల్ పవర్ స్టేషన్‌ని ఆధునికీకరించాలి. వాటిని పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేస్తున్నారు. పవర్ మీద 304, షార్ట్ డిస్కషన్‌ఉంటుందని ఎక్స్‌పెక్ట్ చేసాము. కాని స్టేట్‌మెంట్‌తో సరిపెట్టారు. తెలంగాణా రైతాంగం విషయానికి వస్తున్నాను. కనీసం పన్నెండు గంటల కరెంట్ రైతులకు ఇవ్వాలని అధికారంలోకి వచ్చినప్పుడు చెప్పారు. కనీసం 9 గంటల కరెంట్ అయినా తెలంగాణా రైతాంగానికి ఇవ్వాలని, 16,17 లక్షల కనెక్షన్స్ తెలంగాణా రైతాంగాం బోరుబావుల మీద వేసుకున్నారు. అట్లాంటి వాళ్లకు మనం కరెంట్ సప్లై చెయ్యలేకపోయేసరికి, వాళ్లు ఉరి వేసుకునే పరిస్థితి వచ్చింది. కాబట్టి జిల్లాను యూనిట్‌గా తీసుకోండి, మండలాలను యూనిట్‌గా తీసుకోండి, మండలాలలో సబ్‌స్టేషన్ సైజ్‌గా కమిటీలు వెయ్యండి, 9 గంటలు కరెంట్ వారికి ఇవ్వాలని అడుగుతున్నాను. 7 గంటలే ఇవ్వండని ఎ.ఇలకు చెబుతున్నారు, లేకపోతే సస్పెండ్ చేస్తామని గౌరవ ముఖ్యమంత్రి గారు చాలాసార్లు చెప్పడం జరిగింది. ఎక్కడ నుండి తెస్తారు వాళ్లు కరెంటును? తొమ్మిది గంటలు, ఏడు గంటలు అని చూడకుండా అవసరమైన చోట, పంటలు ఎండిపోకుండా, రైతాంగానికి నీళ్లు ఇవ్వాలి. ప్రాంతాల వారీగా చూడొద్దు. ఒక ప్రాంతానికి నీళ్లు తక్కువ అవసరం ఉంటాయి, మరొక ప్రాంతానికి నీళ్లు ఎక్కువ అవసరం ఉంటాయి, కాబట్టి ప్రాంతాల వారీగా చూడొద్దని తెలియజేస్తున్నాను. యూనిట్ కాస్ట్‌గా తీసుకుంటే, ఎలాంటి అవస్థ రాదు. నీళ్లు ఉండి కూడా కరెంట్ ఇవ్వలేకపోతున్నామంటే చాలా దురదృష్టకరం. అక్కడున్న పరిస్థితులను బట్టి, నీళ్లు ఎండిపోకుండా కరెంట్ ఇచ్చే ఏర్పాటు చెయ్యాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నా. కనీసం 9 గంటలు పవర్ ఇవ్వాలి. నాలుగు గంటలు మధ్యాహ్నం, మూడు గంటలు రాత్రి పవర్ ఇవ్వాలని ఈమధ్య ఒక నిర్ణయం తీసుకున్నారు. పారిన దగ్గరే పారుతుంది. ఎంత ఇబ్బంది. పుస్తెలు తాకట్టు పెట్టి తెలంగాణాలో చాలా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. అటు అది నష్టం, ఇటు ఇది నష్టం కరెంట్ లేక ఇబ్బందులు. నైట్, కరెంట్ బావి దగ్గరకు పోతే పాముల బెడద కూడా ఉంది. ఇంకొకటి కూంబింగ్, నక్సలైట్లు. రాత్రి పూట బావి దగ్గరకు వెళ్తే రైతో తెలియదు, ఎవరో తెలియదు. ఈ విధమైన సమస్యలు వస్తున్నాయి. కనీసం పిల్లలు చదువుకుందామంటే, కరెంట్ ఉండడం లేదు. ఎందుకు అధ్యక్షా, ఇన్ని అవస్థలు? ఏడు సంవత్సరాలు కరువు ఉంది. పంటలు వేసుకుందామంటే ఈ విధమైన ఇబ్బందులు. ఫుట్ వాల్వ్స్, కెపాసిటర్స్ రైతులే భరించాలని ఈ మధ్య ప్రభుత్వం ఇంకొక నిర్ణయం తీసుకుంది. ఎంత అన్యాయం? ఇక ప్రభుత్వం ఎందుకు? ప్రభుత్వ బాధ్యత ఏమిటి? రైతులకు పంటలు పండించుకోడానికి సౌకర్యం కలిగించాలి తప్ప అన్ని రైతుల మీదే భారం వేస్తుంటే, వాళ్లకి చాలా ఇబ్బందికరంగా ఉంటుంది.

మ 12.30

ఇంకా ప్రభుత్వం ఎందుకు? ప్రభుత్వ బాధ్యత ఎందుకు? ఒక రైతుకు అవసరమైన నీళ్లు, కరెంటు కనీస సౌకర్యాలు కల్పించాలి తప్ప అన్నీ మనం రైతుల మీద భారం వేస్తే చాలా ఇబ్బందికరంగా ఉంటుంది. కాబట్టి దయచేసి ఆలోచన చేయండి. ఉచిత విద్యుత్తు ఇస్తామన్నారు. ఇవ్వ లేదు. కనీసం ఫుట్‌వాల్వ్స్, కెపాసిటర్స్ అమర్చుకునే విధానం లేకపోతే ఎలా? బిల్లులో కనీసం నెలకు 20 శాతం కట్టుకునే విధంగా ఆలోచించమని ప్రభుత్వాన్ని నేను డిమాండ్ చేస్తున్నాను.

చైర్మన్:– కన్‌క్లూడ్ చేయండి.

శ్రీమతి ఎమ్. పద్మా దేవేందర్ రెడ్డి:- మినిస్టర్ గారు తమ స్టేట్‌మెంట్‌లో చాలా ట్రాన్స్‌ఫార్మర్స్ ఇచ్చామని అన్ని విధాల పవర్ సప్లయ్ చేశామని చెబుతున్నారు. దయచేసి ఒక్కసారి ఊళ్లకు రండి. విలేజెస్‌కు వచ్చి చూస్తే పరిస్థితి అర్థం అవుతుంది.

(అంతరాయం)

మా ఊళ్లకు రండి సర్. మంత్రి గారి నియోజక వర్గానికి ఆనుకుని ఉంది. మంత్రి గారు వారు కాన్‌స్టిట్యుయన్సీకి వెళ్లాలంటే మా ఊరి మీదుగానే వెళ్లాలి. రైతులను తీసుకు వచ్చి అడ్డంగా కూర్చోబెడతాను. అప్పుడు మంత్రి గారు ఎలా వెళతారో వారికే తెలుస్తుంది.

ఓవర్ లోడ్ బాగా అవుతోంది. మా నియోజక వర్గంలో దాదాపు 150 ట్రాన్స్‌ఫార్మర్స్ అవసరం ఉంది. (సీనియర్ మెంబర్స్ ఇలా రన్నింగ్ కామెంటరీ చేస్తే ఎలా సర్) ఓవర్‌లోడ్ వల్ల ట్రాన్స్‌ఫార్మర్స్ కాలిపోతున్నాయని చెప్పాము. 150 ట్రాన్స్‌ఫార్మర్స్ అవసరం అయితే 28 కూడా ఇవ్వలేదు. రెగ్యులరైజ్ చేస్తామని అయిదు వేలు, ఆరు వేలు కట్టించుకున్నారు. ఓవర్ లోడ్ అయి కాలిపోతే కనీసం ట్రాన్స్‌ఫార్మర్ సప్లయ్ చేయలేకపోతున్నారు. ఒక సబ్‌స్టేషన్ కాలిపోయినా, ఒక మోటార్ కాలిపోయినా, ఒక ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోయినా ఒక్క రోజులో రిపేర్ చేసి ఇస్తామని రిపేరింగ్ సెంటర్స్ పెట్టారు.

ఛైర్మన్:- కన్‌క్లూడ్ చేయండి.

శ్రీమతి ఎమ్. పద్మా దేవేందర్ రెడ్డి:- మా నియోజక వర్గ సమస్యలు చెబుతున్నాను. సర్. రిపేరింగ్ సెంటర్స్‌లో రోలింగ్ స్టాక్ పెట్టాలి. ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోతే ఇమీడియట్‌గా రిపేర్ చేయలేని పరిస్థితి ఉంటే ఎమర్జన్సీలో ట్రాన్స్‌ఫార్మర్ సప్లయ్ చేయవలసిన అవసరం ఉంటుంది. ఒకసారి మెదక్ జిల్లాకు వచ్చి చూడండి. మెదక్ జిల్లాలో రోలింగ్ స్టాక్ ఎంత ఉంది? ఎక్కడ ఉంది? ఎన్ని ట్రాన్స్‌ఫార్మర్స్ రిపేరింగ్‌కు వచ్చాయి? ఎన్ని ట్రాన్స్‌ఫార్మర్లు ఇస్తున్నాము అని ఒకసారి జిల్లా సమీక్షలు పెట్టండి. అతి దారుణమైన పరిస్థితి. మోటార్లు కాలిపోయినా, సబ్‌స్టేషన్స్ కాలిపోయినా 5, 6 రోజులు పడుతోంది. ఈ లోపు పంటలు ఎండిపోతున్నాయి. అటువంటి దారుణ పరిస్థితి ఉంది. ఇవన్ని చూస్తూ ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారు? ఎన్నో నెలలు అవసరం లేదు. రెండు, మూడు నెలలు అవసరం ఉంటుంది. 9 గంటలు సరిగా సప్లయ్ చేయకుండా కోత పెడుతున్నారు. అలా కోత పెట్టి పరిస్థితి ఖరాబు చేయవద్దని డిమాండ్ చేస్తున్నాము. సమీక్షలు జరిపి ఏ.డిలకు పవర్స్ ఇవ్వాలి. ఎస్.ఇ లకు పవర్స్ ఇచ్చారు. ఎక్కడ 9 గంటలు అవసరం ఉంటుందో అక్కడ అతను చూస్తాడు. దాదాపు ఒక జిల్లాలో 45 మండల్స్ ఉంటే వాటిలో 1000, 1100 గ్రామాలు ఉంటాయి. అతను ఏగ్రామానికని వెళతాడు. ఎప్పుడు చూస్తారు? ఎప్పుడు కరెంటు ఇస్తారు? ఎ.ఇ లకు, ఎడి లకు పవర్స్ ఇస్తే అప్పుడు మనం చేసుకోవడానికి అవకాశం ఉంటుంది. రైతు కమిటీల ద్వారా సబ్ స్టేషన్‌వైజ్ కమిటీలు వేస్తే వారికి ఉపయోగపడే విధంగా ఉంటుది. ఆ విధంగా చేయమని డిమాండ్ చేస్తున్నాను.

ఛైర్మన్:- కన్‌క్లూడ్ చేయండి.

శ్రీమతి ఎమ్. పద్మా దేవేందర్ రెడ్డి:- కొంచెమే ఉంది. ముగిస్తాను. ఈ ట్రాన్స్‌ఫార్మర్స్ లేవు. ఎసి సిసి స్విచెస్ లేవు. మెటీరియల్ లేదు. బ్రేక్‌డౌన్ అవుతుంది. ఇలాంటి చిన్న చిన్న సమస్యలు ఎంతోమంది రైతులు ఎదుర్కుంటున్నారు. వెల్దుర్తిలో కరెంటు పోతే ఒక ఐటెమ్ వచ్చింది. ''రాత్రి కరెంటు-రైతు బలి'' అని. చాలా సమస్యలు వస్తున్నాయి. పోల్ లేదు. వైరు లేదు. స్విచ్‌లు లేకపోతే ప్రజలు షాకుకు గురవుతున్నారు. మనుషులు, పశువులు చనిపోయిన సందర్భాలున్నాయి. కనీసం మెటీరియల్ కూడా సప్లై చేయలేని పరిస్థితులలో ఉన్నారు. పోల్స్ లేక కట్టెలు పట్టుకొని కండెక్టర్స్ తీసుకొని వెళ్లవలసిన పరిస్థితి. ఇవన్నీ గమనించవలసిన అవసరం ఉంది. మా తెలంగాణా రాష్ట్ర సమితి పరంగా, తెలంగాణా రైతులకు నిరవధికంగా తొమ్మిది గంటలు

కరెంటు సప్లై చేయవలసిందిగా కోరుతున్నాను. ఒకవేళ అలా చేయకపోతే ప్రభుత్వం చాలా అనర్థాలకు గురి కావలసి ఉంటుంది అని మనవి చేస్తున్నాను. నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, మంత్రి గారి స్టేట్‌మెంట్ చాలా సుదీర్ఘంగా ఉంది కాని మేము వాయిదా తీర్మానంలో ఇచ్చిన అంశాలకు సంబంధించి వివరణ గాని దానిలో ఉన్న అంశాలను పరిష్కరించే రీతిలో గాని ఏ మాత్రం ఈ స్టేట్‌మెంట్ లేదు. దానిలో స్పష్టత ఉంటే మేము మాట్లాడవలసిన అవసరం ఉండేది కాదు. కొండను త్రవ్వి ఎలుకను పట్టినట్లుగా ఉంది అనేది సామెత. కాని, కొండను త్రవ్వినా ఎలుకను కూడా పట్టుకోలేకపోయారు. ట్రాన్స్‌ఫార్మర్స్ ఓవర్‌లోడ్ అయి ఉన్నాయి. బేసిక్‌గా సబ్‌స్టేషన్స్ ఓవర్‌లోడ్ అయి ఉన్నాయి. కనీసం వాటిని వాయిదా తీర్మానం ఇచ్చిన తరువాత జిల్లాల వారీగా వివరాలు తెప్పించుకొని రెవ్యూ చేసి ఉంటే బాగుండేది. ఆ విధంగా రెవ్యూ చేసి వాటిని సరిదిద్ది ఉంటే బాగుండేది. అది జరగడం లేదు. అది జరిగి ఉంటే బాగుండేది. ఓవర్‌లోడ్ అయితే, కొత్త ట్రాన్స్‌ఫార్మర్స్ ఇస్తున్నామంటున్నారు. అసలు పొలం ఎండిపోయిందంటే ఎందుకు ఆలోచించరు? వ్యవసాయానికి సంబంధించిన ట్రాన్స్‌ఫార్మర్స్,విద్యుత్ మెటీరియల్, మోటార్ల బెడద ఉన్నదో లేదో తెలియదు. కాని, ప్రత్యేకంగా ఇప్పుడు వారు చెబుతున్న 29 లక్షల ట్రాన్స్‌ఫార్మర్సేనా? పూర్తి తెలంగాణా ప్రాంతానికి సంబంధించి మరీ ఎక్కువ. నల్గొండ, వరగంల్, మహబూబ్‌నగర్ జిల్లాలలో మరీ ఎక్కువ. తెలంగాణాలో ఎక్కువ ట్రాన్స్‌ఫార్మర్స్ కాలిపోవడం వల్ల పొలాలు ఎండిపోతున్నాయి. కాలిపోని ట్రాన్స్‌ఫార్మర్స్ పది, ఇరవై శాతం మాత్రమే. మోటార్లు కాలిపోతే రెండు రోజులు పడుతుంది. సబ్‌స్టేషన్స్ కూడా కాలిపోతున్నాయి. ఈ రకంగా కాలిపోవడం వల్ల రైతుల పొలాలలో పంట ఎండిపోతుంది. అందుచేత ట్రాన్స్‌ఫార్మర్స్ విషయంలో, సబ్‌స్టేషన్స్ విషయంలో అదనంగా కరెంట్ ఇవ్వడానికి ఆలోచించి చేయవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. అటు వైపు నుండి వారి రెవ్యూ లేదు. పోయి, పోయి విద్యుత్ శాఖ మా షబ్బీర్ అలీ గారికి ఇచ్చారు. దానికి సంబంధించి పైన అధికారులు లెక్కలు పెట్టుకుంటున్నారు. మార్వాడి వ్యాపారం లాగ అయితే ఎట్లా? సంక్షేమం రాష్ట్రంలో ఉన్నది. కాన్స్‌టిట్యూషనల్ రైట్ ఉంది. రాజ్యాంగానికి సంబంధించి, రైతులకు సంబంధించి, సంక్షేమానికి సంబంధించిన అన్ని వర్గాల ప్రజలకు వారి శ్రమను ఇస్తున్న వారు సంపద ఇస్తున్నవారు రైతులే! హక్కు రైతుకే ఉంది. వారి పైనే వ్యాపారం చేసే ధోరణి ఉంది. ట్రాన్స్‌ఫార్మర్స్ కాలిపోవడానికి ప్రధాన కారణం ఓవర్‌లోడింగ్ దాని తరువాత సిబ్బంది కొంత. ఎ.ఇలు, హెల్పర్స్, సిబ్బంది ఎవరూ లేరు. ఇది ప్రధానమైన సమస్యగా ఉంది. కాలిపోయిన తరువాత 24 గంటల్లో ఇస్తామని అన్నారు. కాని, 72 గంటలు కాదు కదా రెట్టింపు గంటలైనా రాదు. దాని వల్ల పొలాలు ఎండిపోతున్నాయి. దీనికి సిబ్బంది నిర్లక్ష్యమే కారణం. కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్స్ అక్కడ పెడితే, ఎత్తితే రెండు వందలు, దించితే రెండు వందలు అడుగుతున్నారు. ఇది భరించరాని అవినీతి. అసలే పొలాలు ఎండిపోయి, రైతులు బాధపడుతున్నారు. కొత్తవి కావాలి అంటే మరో ధోరణి. మీడియా పాయింట్ వారు ఒక దగ్గర పట్టుకున్నారు. ఒకరి దగ్గర డబ్బై అయిదు వేలు తీసుకుంటుంటే , ఒక మహానుభావుడిని పట్టుకున్నారు. అసలు దాని ఖరీదు అరవై అయిదు వేలు. రైతు ఎంత దారుణానికి, ఎంత బాధకు గురవుతున్నాడో చూడండి. వీటిని అన్నింటినీ ఆలోచించాలి. ఇది సరైనది కాదు. విద్యుత్ కొరతను నివారించలేరు. కెపాసిటర్స్ అంటున్నారు. ముఖ్యమంత్రి గారు బయటకి వెళ్లారు. వారికి కూడా మీ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను. కెపాసిటర్స్ పెడితే ఓవర్‌లోడ్ తగ్గిపోతుంది. బాక్స్‌లో ఉన్న అధికారులకు కూడా బుర్ర నిండా అదే ఉంది. మా విద్యుత్ అధికారులను మేము తీసుకెళ్లి పరిశీలన చేసాము. కెపాసిటర్లు వారు తీసుకొచ్చి అమరిస్తే మారేది ఒక్క హ్యాంపర్ తగ్గుతుంది. అదే వేరే మోటార్స్ అయితే, ఐ.ఎస్.ఐ స్టాండర్డ్ మోటారు అయితే రెండు హ్యాంపర్స్ తక్కువ.
మ.12.40

మూడు దాకా కూడా తగ్గుతుంది. కెపాసిటర్స్‌కు సంబంధించి మంత్రిగారికి తెలియదు. వారు మమ్ములను మిస్‌లీడ్ చేస్తున్నారు. మహా అయితే రెండు నెలలు వుంటుంది కెపాసిటర్. లోకల్ మెకానిక్స్‌కు సంబంధించి , కెపాసిటర్‌లో కొంత విద్యుత్తు ప్రిజర్వ్ అయి వున్నందువల్ల షాక్ వస్తుంది. అందునల్ల మొట్టమొదట లోకల్ మెకానిక్ వూడబీకి పారేస్తాడు. ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోతే ఖచ్చితంగా కెపాసిటర్ చూపించి బిల్ కట్టండని అంటున్నారు. కెపాసిటర్ పెట్టడం వల్ల విద్యుత్ ఆదా కాదు. లోకల్

మెకానిక్స్‌తో వున్న యిబ్బంది, క్షేత్ర స్థాయిలోని యిబ్బంది అర్థం చేసుకోకుండా కెపాసిటర్స్ పెట్టమనడం ఎందుకు? ఉచిత విద్యుత్తును తీసివేయడానికి కాదు అని అంటున్నారు. కెపాసిటర్స్ పెట్టదలచుకుంటే ట్రాన్స్‌ఫార్మర్స్ దగ్గర మీరే పెట్టండి. రైతులను కొనమని అనడం అన్యాయం . మీరు కొంటే అది కాలిపోయినా రు. 5,000 మీకు లెక్క కాదు. మీ మెయిన్‌టెనెన్స్ వుంటుంది. మనకు విద్యుత్ ఆదా అవుతుంది. ఆ సలహా చెప్పరు. వ్యాపారం చేసేవారు మీ విద్యుత్ అధికారులు. ఆ విషయం చూడండి. అందువల్ల ఆదా అవుతుంది. ఆదా చేస్తామని ప్రభుత్వానికి కబుర్లు చెబుతున్నారు. ఒకసారి హైదరాబాదులో విద్యుత్ మోటార్లు అమ్మే బజారుకు మీ మంత్రిగారిని వేరే రకంగా పొమ్మనండి. సర్, వంద మోటార్లు అమ్ముడు పోతే అందులో 80 అసెంబుల్డ్‌వే వుంటున్నాయి. అందరినీ ఐయస్ఐ మోటార్లు కొనమనడం ఎందుకండీ? ఐయస్ఐ వాటికి , మామూలు మోటార్లకు రు. 7 వేలు, రు. 8 వేలు తేడా వుంటుంది. సేల్స్ ట్యాక్స్, యింకా రకరకాల ట్యాక్సులు వేస్తున్నారు. కమర్షియల్ ట్యాక్స్ మంత్రిగారికి ఒకసారి ఈమాట చెప్పాను. ' ఈ రకంగా మీరు రు. 7, 8 వేలు ట్యాక్స్‌లు వేస్తూ వుంటే , రైతులు అసెంబుల్డ్ మోటార్స్ కొంటే కొన్ని ఫెయిల్యూర్స్ వస్తున్నాయి. కాలిపోతున్నాయి. ఆ పన్ను రద్దు చేసి మోటార్లు యిప్పించండి. ఖచ్చితంగా రైతు ఆ మోటార్లే వాడుకుంటాడు. అందువల్ల విద్యుత్ ఆదా అవుతుంది' అని చెప్పాను. కానీ మీ పని మీరు చేయరు. రైతు ఐయస్ఐ మోటర్ తెచ్చిపెట్టడం ఎక్కడ సాధ్యం అవుతుంది? మనది రైతు రాజ్యం అన్నారు. రైతులను ముందుకు తీసుకుపోతాము, వెనక్కు తీసుకురాము అన్నారు. ఎక్కడ సాధ్యం అవుతుంది? మంత్రిగారు స్టేట్‌మెంట్‌లో ' పర్యాయపంట' అన్నారు. మంత్రిగారిని రమ్మనండి, పోదాము. వ్యవసాయమంత్రి రఘువీరారెడ్డిని అడగండి. వరి వేస్తే ఎకరానికి 40 బస్తాల ధాన్యం వస్తుంది. వేరే పంట వేస్తే 40 బస్తాలు ఫలసాయం వస్తుందని మీ వ్యవసాయాధికారులు గ్యారంటీ యిస్తే రైతు ఆ పర్యాయపంటలు వేస్తాడు. మీరు గ్యారంటీగా నిలబడతారా? ఆవిధంగా గ్యారంటీ యిచ్చి, మాటపై నిలబడి ఒక్క ఎకరానికి 40 బస్తాలు యిప్పిస్తే, వచ్చే శాసనసభ సమావేశాలకు నేను యిక్కడికి రాను. రైతులను మోసం చేసే మాటలు, వెక్కిరించే మాటలు మాట్లాడితే , రైతు రాజ్యంలోనే రైతుకు అన్యాయం చేసిన వారు అవుతారు. మరొక విషయం సర్. ఇంతకుముందే పాపం వారి అధికారులు సింగిల్ ఫేజ్ మోటర్స్ తెచ్చిపెట్టారు. వాటికి కొన్ని లక్షల రూపాయలు ఖర్చయినాయి. ఎందుకు యిచ్చారో తెలియదు, వారే యిచ్చారు. సింగిల్ ఫేజ్ ట్రాన్స్‌ఫార్మర్స్ పెట్టి యిప్పుడు వూడబీకారు. ఇప్పుడు 21 కెవి ట్రాన్స్‌ఫార్మర్స్ తెస్తున్నారు. అన్నిటికీ రైతు బాధ్యుడు అవుతున్నాడు. ఎందుకు తెస్తున్నారంటే ' మేత 'వస్తుందని తెస్తున్నారని మేము అంటున్నాము. మేత కోసం బ్రతకాలి. కెపాసిటర్స్‌ను మీరు అమర్చండి. ట్రాన్స్‌ఫార్మర్ దగ్గర పెట్టండి. దానివల్ల మీకు సేఫ్టీ వుంటుంది. మీరు అనుకునే విద్యుత్ ఆదా అవుతుంది. సుబ్బారాయుడు కూడా కెపాసిట ర్స్ పెట్టి రసీదులు పెట్టాడు. బిల్ పెట్టండని అన్నాడు. బిల్ తెస్తే సర్ ఛార్జ్ వస్తుందని రైతులకు చెప్పారు. ఇంతకుముందు పరిస్థితికే మీరు పోతారు. మీ అధికారులు మిమ్ములను మిస్‌లీడ్ చేస్తున్నారు. సబ్‌స్టేషన్స్ వైజ్ పెడితే ప్రయోజనం కలుగుతుంది. అది మీరు ప్రారంభించండి. వీరి పరిస్థితి వర్ణనాతీతం . ట్రాన్స్‌ఫారంలలో ఆయిల్ వుండదు. ట్రాన్స్‌ఫారమ్స్‌కు మినిమం రిపెయిర్స్ కూడా వుండవు. అక్కడ తీసుకునే వారు వుండరు. ఫ్యూజ్ వైర్ వుండదు. ఇంతకంటే ఎక్కువగా చెప్పుకుంటే ప్రభుత్వానికి సిగ్గుచేటు సర్. మొత్తం అమ్ముకునే పరిస్థితి ఎ టు జెడ్ రైతు కొనుక్కునే పరిస్థితి వచ్చింది. రైతు రాజ్యం అన్నారు. ఇవన్నీ ఆలోచించకుండా యివన్నీ పూర్తి చేస్తామనడం అత్యంత బాధాకరమైన విషయం . ఆలోచించకపోతే నష్టం వుందని చెబుతున్నాము. పంటలను రక్షిస్తామని అంటున్నారు. యంఆర్‌వో, యండివో, అగ్రికల్చర్ ఆఫీసర్, మండలంలోని యంపిపి, జడ్‌పిటిసి సభ్యులతో కమిటీ వేయండి. ఎక్కడయితే పంటలు నష్టపోతున్నాయో, ఆపంటలు నష్టపోకుండా రక్షించే బాధ్యత తీసుకోండి. ఎంఎల్‌ఏలతో కాన్‌స్టిట్యుయెన్సీవైజ్ కమిటీలు వున్నాయి. ఆ కమిటీలకు ఎడితో సహా రావడానికి వీలుంది. ఆ కమిటీల ద్వారా రెవ్యూ చేయమనండి. కరెంట్‌ను రోజుకు తొమ్మిది గంటలు నిరవధికంగా యిస్తామని చాలా కబుర్లు చెప్పారు. మేము పంట రక్షించండి అంటున్నాము. వారం రోజులుగా నీరు లేకపోతే పంట పనికిరాదు. పంట రక్షణకు చర్యలు తీసుకోండి. అందువల్ల మనకు ప్రయోజనం చేకూరుతుంది. విపరీతంగా విద్యుత్ బ్రేక్‌డౌన్ అవుతోంది. విద్యుత్ మోటార్లు కాలిపోతున్నాయి. రైతులతో ఆడుకుంటున్నారు విద్యుత్ అధికారులు. మంత్రిగారికి విద్యుత్తు మీద పూర్తి పట్టు రాలేదు. వందలాది మోటార్లు కాలిపోవడానికి బాధ్యులు ఎవరో చూడండి. రైతు నాశనం అవుతున్నాడు. పంట పండించే ఖర్చు పెరుగుతోంది, ఇది ఆలోచించండి. ఏది ఏమయినా మీరు ఎన్నికల్లో వాగ్దానం

చేశారు. ఆ వాగ్దానం ప్రకారం రాజ్యానికి వచ్చారు. రోజుకు తొమ్మిది గంటలు అంతరాయం లేకుండా కరెంట్ యివ్వండి. కొన్ని ప్రాంతాలలో వరుసగా యివ్వడం వల్ల నీరు తగ్గుతోందని అంటున్నారు. యంఆర్వో, ఎవో, వీరందరితో కమిటీ వేయండని అంటున్నాము. వారి యిష్టాన్ని బట్టి వరుసగా తొమ్మిది గంటలు లేదా వారు చెప్పిన సలహామేరకు పని చేయండి. ప్రజాస్వామ్యయుతంగా ఆమేరకు చేయవలసిన అవసరం వుంది.

లిఫ్ట్‌ల విషయంలో నాకు, జానారెడ్డికి కొంత సంబంధం వుంది. మొత్తం లక్ష ఎకరాలు కాగా 20 వేల ఎకరాలకు మించి లిఫ్టుల ద్వారా నీరు పారదు. కరెంట్ వుండదు, మోటర్ నడవదు. ఇప్పుడు 16 గంటలకు లైన్స్ వేశారు. యస్ఇ గారు ఫ్యూజ్ వైర్ మంచిది పెట్టారు. రేచల్ ఛటర్జీగారు పెట్టారో, ఎవరు పెట్టారో అడగండి. 16 గంటలు అంటూ 8 గంటలు చేశారు. మిర్యాలగూడా ఎంఎల్ఏ రంగారెడ్డి గారు చెబుతున్నారు. కరెంట్ వినియోగం పెరిగినందువల్ల ఎక్కడో ఒక చోట తగ్గిస్తాము అంటే ఎలా? తల వెంట్రుకలు తీస్తే మనిషి బరువు తగ్గుతాడా? ఇది ఆలోచనా రాహిత్యం కాదా? లైన్ వేస్తారు, అన్నీ వేస్తారు. లిఫ్ట్‌లో కరెంట్ తగ్గిస్తారు. ఈ విధంగా ఆలోచించవలసిన అవసరం ఎందుకు ఏర్పడింది? ఇప్పుడున్న పరిస్థితుల్లో వీరు చెబుతున్నారు పంట ఎండనివ్వము అని. ఎప్పటిలోగా బిల్ తెస్తారో చెప్పండి. మేము చెప్పిన అధికారులతో, ప్రజా ప్రతినిధులతో కమిటీలు వేస్తే కొంతవరకు ముందుకు పోతుంది. ఎంఎల్ఏలను రెవ్యూ చేయమనండి. అందువల్ల కొంత ప్రయోజనం వుంటుంది. పంటలు ఎండనీయకుండా ఈ పని చేయండి. నల్గొండ జిల్లాలో ట్రాన్స్‌ఫార్మర్లు చాలావరకు కాలిపోతున్నట్లు జిల్లా మంత్రి జానారెడ్డి, కన్నా లక్ష్మీనారాయణ ఒప్పుకున్నారు. పది సంవత్సరాల తరువాత రైతు పంట పండించే ప్రయత్నం చేస్తున్నాడు.

చైర్మన్: త్వరగా ముగించండి.

శ్రీ నోముల నర్సింహయ్య: ఈ విషయం ఆలోచించకపోతే ఎలా? ఇదంతా ఎవరిది? జాతి సంపద. రైతు పండించే పంట జాతి సంపద. జియస్‌డిపి ఏడున్నర శాతం పెరిగిందని రోశయ్య అంటున్నారు. జియస్‌డిపిలో మెజారిటీ సంపద వ్యవసాయం నుండి వచ్చింది. వ్యవసాయం నుండి వచ్చే సంపద మధ్యలో రాకుండా పోతే మీకు బాధ కాదా? జాతి సంపదకు నష్టం కాదా? రైతు వ్యక్తిగతంగా నష్టపోడా? ఎప్పటివరకు చేస్తారో చెప్పండి. వారు – టిడిపి వారు – విద్యుత్ విషయంలో అన్ని రకాలుగా ఘోరాలు చేశారు. మరి మీరు ఏమి చేస్తున్నారు? ఏమి చేయాలని అనుకుంటున్నారు? కెపాసిటర్స్ పేరుతో ట్రాన్స్‌ఫార్మర్స్ పెట్టండి అంటే రైతులు కొనలేము అంటున్నాను . మెకానిక్స్ ఒక నెలలోనే తీసివేస్తారు అంటున్నాను. స్టాండర్డ్ మోటర్స్ కొనాలంటే వాటిపై వేసే పన్నులు తగ్గించండి అంటున్నాను. విద్యుత్ ఆదా చేయకుండా ' గాలికి పోయే పేలపిండి కృష్ణార్పణం ' అన్నట్లుగా విద్యుత్ అధికారుల మాటలు విని సత్యదూరమైనటువంటి, క్షేత్ర స్థాయిలో చేయడానికి వీలులేని పనులు చేస్తున్నారు. ఆ విధంగా చేయకుండా రైతులతో కూడిన కమిటీ సలహా వినండి. ఆ రకంగా పని చేయండి. ఎండిపోతున్న పంటను రక్షించండి. ప్రపంచ బ్యాంక్ వాగ్దానాలకు, చర్యలకు మీరు ఆ ట్రాప్‌లో పడకండి.

మ.12.50

ఇప్పుడు మ్యూజియంలో ఉన్న బొమ్మల్ని చూడటం లేదా? అధికారం కోల్పోయి. ప్రజల మీద భారం వేసిన వారి పరిస్థితి ఇప్పుడు ఏమిటో ఆలోచించండి. రైతుల్ని రక్షించమంటున్నాము. రైతుల్ని రక్షించకపోతే ఖచ్చితంగా రైతులు భక్షిస్తారు. అధికారం నుండి ఎంత పెద్ద వాళ్లనైనా పక్కన పెడతారు. అది మీకు జరగొద్దని మా బాధ. ఇప్పుడే ఆ పరిస్థితి తెచ్చుకోవద్దని మా బాధ. ఆ వైపు నుండి ఆలోచించమని ప్రభుత్వానికి తెలియచేస్తూ, ఖచ్చితంగా మేము పెట్టిన డిమాండ్లను పరిగణనలోకి తీసుకోండి.

కమిటీని వేయమనండి.  కమిటీ సూచనల మేరకు,  తొమ్మిది గంటల పాటు కరెంట్ ఇవ్వండి, కెపాసిటర్లను ప్రభుత్వాన్నే ఇవ్వమనండి, ట్రాన్స్‌ఫార్మర్ల దగ్గర పెట్టమనండి  వాటిని , మోటార్లు వద్ద పెట్టొద్దని స్పష్టంగా చెపుతూ , మంత్రిగారు వీటన్నింటిపై స్పందించవలసిన అవసరం ఉందంటూ, ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ చాడా  వెంకట రెడ్డి : అధ్యక్షా, మంత్రిగారు ఆరు పేజీల స్టేట్‌మెంట్ ఇవ్వడం జరిగింది.  సరే,  దీని మీద చాలా సుదీర్ఘంగా చర్చించవలసిన అవసరం ఉన్నప్పటికీ, క్లారిఫికేషన్స్ అడగాలన్నా  కొంత చర్చ అవసరం ఉందని చెప్పేసి అభిప్రాయపడుతున్నాను.  మంత్రిగారి స్టేట్‌మెంట్‌లో పేర్కొన్న విధంగా  గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు సంబంధించి ఫిబ్రవరి 17వ తేదీనాటికి 8210 మె.వా.కు దాని యొక్క ఆవశ్యకత పెరిగిందని చెప్పారు.   నేను తమరి ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను--8210 మె.వా.లో జెన్కో నుండి ఎంత మీరు ప్రొక్యూర్ చేయగలిగారు?  అట్లాగే ప్రయివేట్ కంపెనీల నుండి ఉత్పత్తి అయిన విద్యుత్‌లో  మీరు  ఎంత  ఉపయోగించుకుంటున్నారు?  అలాగే, ఇప్పుడు జెన్కో ఎంత ఉత్పత్తి చేస్తున్నది? ప్రయివేటు కంపెనీల నుండి మీరు ఎంత విద్యుత్ కొనుగోలు చేస్తున్నారు?   అలాగే, మంత్రిగారి స్టేట్‌మెంట్‌లో  చాలా స్పష్టంగా చెపుతున్నారు.  రైతులు పెద్ద మొత్తంలో పంటలు వేసుకున్నారు, అందువల్ల చాలా విద్యుత్ అవసరం అవుతున్నదని.  అందువల్ల రైతుల అవసరాలకు సరిపోయే పద్ధతిలో సరఫరా చేయడానికి కొన్ని ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని చెప్పేసి స్టేట్‌మెంట్‌లో చెప్పడం జరిగింది.  వాస్తవమే.  నాలుగైదు సంవత్సరాల తర్వాత ఈ సంవత్సరం వర్షాలు బాగా పడ్డాయి.   అంటే బాగా ఆకలి అయిన తరువాత అన్నం దొరికితే ఎట్లా ఉంటుందో పరిస్థితి ఇప్పుడు రైతుల పరిస్థితి అలా ఉంది.  నాలుగైదు సంవత్సరాల వరస కరవు తరువాత ఈ ఏడాది వర్షాలు పడ్డాయి.    కాబట్టి పంటలు అధిక విస్తీర్ణంలో వేసుకున్నారు.  కాబట్టి, వేసుకున్న పంటల్ని కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది.   వేసుకున్న పంటల్ని కాపాడటానికి తప్పకుండా ఏడు గంటలపాటు విద్యుత్ సరఫరా చేస్తామని చెప్పినప్పటికీ, జనవరి ఆఖరిలో, ఫిబ్రవరి మొదటి వారంలో కొంత అంతరాయం ఏర్పడింది.  దాంతో రైతాంగం గగ్గోలు పెట్టింది.  రాష్ట్రమంతటా పెద్ద ఆందోళనలు చేశారు.  నేను నా నియోజకవర్గానికి వెళ్లితే రైతాంగం మమ్మల్ని పట్టుకుని ఏమిటీ ఈ కరెంట్ పరిస్థితి అని నిలదీయడం జరిగింది. ఎవరూ ఊహించని విధంగా రైతులు సబ్ స్టేషన్లను, ప్రభుత్వ కార్యాలయాల్ని ముట్టడించడం జరిగింది. రైతులు కన్నెర్ర చేసే పరిస్థితి వస్తోంది.  అయితే ప్రభుత్వం కూడా కొంతమేరకు స్పందించి, కరెంట్  సరఫరాను మెరుగుపరిచిన మాట వాస్తవమే. అయితే ఇప్పుడు కొన్ని ప్రాంతాల్లో ఏడు గంటల పాటు నిరంతరాయంగా ఇస్తుంటే, మరికొన్ని ప్రాంతాల్లో  మూడు, నాలుగు గంటలు మాత్రమే సరఫరా చేస్తున్నారు.  అయితే ఇది కూడా సరిపోవడం లేదంటూ రైతులు ఆందోళన చెందుతున్నారు.  మీరు  మొదట్లో  వ్యవసాయానికి 12 గంటల చొప్పున విద్యుత్ సరఫరా చేస్తామని చెప్పారు.  12 గంటలు కాదు కనీసం 9 గంటలైనా నిరంతరాయంగా సరఫరా చేస్తే బాగుంటుంది అని ప్రతి రైతు నుండి వినిపిస్తున్న మాట.  దానిని ప్రభుత్వం పట్టించుకుంటుందా లేదా అనే విషయాన్ని ప్రభుత్వ విజ్ఞతకే వదిలివేస్తున్నాను. ఆటంకాలు లేకుండా  విద్యుత్ సరఫరా చేస్తామని స్టేట్‌మెంట్‌లో ఉంది.  అయితే ఇప్పటికీ ఇంటరప్షన్స్ వస్తున్నాయి.  దాని వల్ల రైతు ఆవేదనకు గురవుతున్నాడు.  కరెంట్ రాగానే ఆన్ చేయడం, తిరిగి పోగానే ఆఫ్ చేయడం జరుగుతోంది.  ఆ విధంగా ఇప్పటికే వ్యవసాయానికి కరెంట్ కోత మొదలైంది.  నగరాల్లో కూడా కరెంట్ కోత మొదలైంది.  నేను ఈ సందర్భంగా ప్రధానంగా చెప్పేది, కరెంట్ ట్రాన్స్‌ఫార్మర్లు విపరీతంగా కాలిపోతున్నాయి.  చాలా మంది గౌ.సభ్యులు కూడా తమ ఆవేదన వ్యక్తం చేశారు. ఓవర్‌లోడ్ అయి ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతున్నాయి.  100 హెచ్‌పి ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లు మీద 200 హెచ్‌పిల లోడ్ ఉంటోంది.  దాని వల్ల మోటార్లు కాలిపోతున్నాయి.  రైతులు చాలా నష్టపోతున్నారు.  కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్లకు సంబంధించి మంత్రిగారి స్టేట్‌మెంట్‌లో 24 గంటల్లోనే వాటిని రీప్లేస్ చేస్తామని చెప్పారు.  అది పచ్చి అబద్ధం అని నేను చెప్పదలచుకున్నాను.  24 గంటలు కాదు కదా, 48, 72 గంటలు, వారం రోజులు అయినా మార్చే పరిస్థితి లేదు.  కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్లు మార్చుకోవాలంటే సిబ్బందికి 5, 3, 2 వేల రూ.ల లంచాలు ఇచ్చుకోవలసిన దౌర్భాగ్య పరిస్థితి వచ్చింది.  కావాలంటే  నేను ఋజువు చేస్తాను.  నేను అనేక సందర్భాల్లో ఇదే సభలో చెప్పాను క్రింది స్థాయిలో  సిబ్బంది తగినంత లేరని.  గ్రామానికి కనీసం ఒక అసిస్టెంట్ లైన్‌మ్యాన్ గాని, లైన్‌మ్యాన్ గాని, హెల్పర్ గాని  లేని పరిస్థితి ఉంది.  దాంతో గ్రామాల్లో విద్యుత్ సరఫరా ఎలా ఉందో చూసుకునే సిబ్బంది లేని

దౌర్భాగ్య పరిస్థితి నెలకొని ఉంది. ఫీజు పోతే రైతులే స్వయంగా ట్రాన్స్‌ఫార్మర్ల మీదకు, స్థంబాల మీదకు ఎక్కి వేసుకునే పరిస్థితి ఏర్పడింది. దానివల్ల తెలియకుండా కరెంట్ ఆన్ అయి, మనుష్యులు చనిపోయే పరిస్థితి కూడా తలెత్తుతున్నది. అంతేకాకుండా మ్యాచింగ్ మెటీరియల్ లేనందు వల్ల, ఆయిల్ లేనందు వల్ల, మిగతా మెటీరియల్ లేనందు వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఈ సందర్భంగా తమరి ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకుని వస్తున్నాను. అంతేకాకుండా క్రింది స్థాయి విద్యుత్ సిబ్బందిలో మానసికంగా మార్పు తీసుకుని రావలసిన అవసరం ఉంది. క్రింది స్థాయిలో సిబ్బంది సరిగా పనిచేయడం లేదు. అంతేకాకుండా క్రింది స్థాయిలో చాలా ఖాళీలు ఉన్నాయి. పెద్ద ఎత్తున గ్రామాల్లో వ్యవసాయానికి సంబంధించి కరెంట్ వినియోగం పెరిగిపోయిందని ప్రభుత్వం గుర్తించినపుడు, దానికి సరిపడ సిబ్బందిని కూడా పెంచవలసిన అవసరాన్ని ప్రభుత్వం గుర్తించకపోవడం చాలా బాధాకరంగా ఉంది. పాత సిబ్బందితోనే పనిచేయించుకోవాలనే ఆలోచనతోనే ప్రభుత్వం ఉన్నట్లుగా ఉంది. ఇప్పుడు ఉన్న పరిస్థితుల్లో విద్యుత్ రంగాన్ని మోడ్రనైజ్ చేయడం గాని, మాడిఫై చేయడం గాని చేయాలి. అదే విధంగా ఊరికి ఒకరినైనా నియమించి రీఆర్గనైజ్ చేసే పద్ధతిలో ఇప్పటికైనా ఆలోచిస్తే బాగుంటుందని చెప్పేసి తమరి ద్వారా ప్రభుత్వానికి సూచిస్తున్నాను. అలాగే తమరి ద్వారా ప్రభుత్వాన్ని ప్రత్యేకంగా కోరుకునేది ఏమిటంటే, ఇవ్వాళ ఉన్న పరిస్థితుల్లో కెపాసిటర్లు, ఫుట్‌వాల్స్ గురించి ఒక విషయం చెప్పక తప్పదు. ఆనాడు మీరు ఉచిత విద్యుత్ ఇస్తామని చెప్పినప్పుడు కూడా చెప్పడం జరిగింది. కెపాసిటర్ల విషయంలో రైతులు మానసిక ఆవేదనకు గురవుతున్నారు ఏమిటి ఈ పరిస్థితి అని చెప్పేసి. కెపాసిటర్లను, ఫుట్‌వాల్స్‌ను రైతులు స్వయంగా పెట్టుకునే పరిస్థితిలో లేరు. వాళ్లు వాటిని పెట్టుకోవడానికి స్వచ్ఛందంగా ముందుకు వస్తే మంచిదే. ఇందాక నోముల నర్సింహయ్యగారు చాలా వివరంగా చెప్పారు. నేను ఆ వివరాల్లోకి పోవలసిన అవసరం లేదు.

మ .1.00

దీనిని మంత్రులు పరిశీలించి, 15 శాతం ఆదా అవుతుందని చెప్పిన దానిని, శాసనసభ్యులకు మంత్రిగారు ఎక్స్‌పరిమెంట్ చేసి చూపించండి . ముందు మమ్ములను కన్విన్స్ చేస్తే మేము రైతాంగానికి చెబుతాము . ప్రయోగాత్మకమైన విషయాలు అవగాహన లేకుండా రైతాంగానికి చెప్పి, కొత్త ప్రయోగం చేసి రైతులను ఇబ్బంది పాలు చేసే విధానం మంచిది కాదు . ముందు మమ్ములను కన్విన్స్ చేసే విధంగా ఆలోచన చేయండి . రైతులను ఇబ్బందులకు గురిచేసే విధానం మంచిది కాదని తెలియజేస్తున్నాను . మార్చి నెలలో 6 గంటలు రాత్రి సమయంలో కరంటు సరఫరా చేయడానికి 300 ఎం . వి కొనుగోలు చేయడానికి ఒప్పందం చేస్తున్నాము , దానికి రు . 23 కోట్లు ఖర్చవుతుందని చెబుతున్నారు . ఇప్పటివరకు, ఫిబ్రవరి నెలాఖరు వరకు లోడ్ రాలేదు కాబట్టి మనం ఇంతవరకు ఏ ఏ రాష్ట్రాలకు ఎంత పవర్ అమ్మాము ? దానివలన వచ్చిన ఆదాయం ఎంత ? అనే విషయం తెలియజేస్తే సబబుగా ఉంటుంది . ఆఖరుగా ఈ రోజు, ప్రభుత్వం ఈ స్టేట్‌మెంట్‌లో పేర్కొన్న క్రమంలో సరిగా అమలుచేసే పద్ధతిలో ఏ ఫీడర్‌కు ఎన్ని గంటలు అని చెప్పకుండా అమలుచేసిన దానికి తీవ్రమైన వ్యతిరేకత వచ్చింది . ఆ విషయం ముఖ్యమంత్రిగారికి చెప్పాము . ఇది రైతులలో చాలా పెద్ద ఎత్తున ఆందోళన కలిగిన విషయం, దీనిమీద పెద్ద చర్చ జరగాలని అనుకున్నాము . ఏది ఏమైనా చాలా తక్కువ సమయంలో దీనిపైన చర్చ జరపాల్సిన అవసరం వచ్చింది . ప్రత్యేకంగా మీద్వారా ప్రభుత్వాన్ని కోరేది విద్యుత్ పైన సిబ్బందిని నియమించకపోతే రానున్న కాలంలో సరైన పద్ధతిలో సరఫరా చేసే అవకాశం ఉండదు . లూజ్ లైన్లు సరిచేసి, విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు, అమర్చకపోతే , ఓవర్‌లోడ్ సరిచేయకపోతే , సింగిల్ ఫేజ్ ట్రాన్స్‌ఫార్మర్స్ పెట్టి రైతులను మరింత ఇబ్బందులకు గురిచేసే విధానం సరైనది కాదని చెబుతూ సెలవు తీసుకుంటున్నాను .

SRI AKBARUDDIN OWAISI : Panel Speaker Sir, the Hon'ble Minister for Power had detailed the steps being taken by the Government to APTRNASCO and the DISCOMS to ensure proper power supply in the State, more particularly, for the agriculture sector. My question is that was it not anticipated that we are going to have a shortfall of power? If it was anticipated, we would like to know as to the measures taken by the Government? If not, why was it not anticipated? Is it not the failure of the Government? Also, the Minister claims that the power utilities are ensuring seven hours power supply to farm pump sets in the State. My colleagues from other Opposition Parties have already recounted the difficulties being faced by the farmers who are not getting adequate power supply as promised by the Government. The Minister says that power supply reach 167 Million Units on February 17, the highest figure so far. He has also pointed out that the demand would reach 175 Million units during March. The Minister says that farmers are being supplied by turns. One group gets it for seven hours at day time and the other group either in two spells or four hours during day time and three hours in the night time or seven hours at a stretch during night time. But the ground realities are otherwise. There are complaints that the Government is not maintaining the timing and the farmers are afraid of losing their rabi crops. Our farmers are suffering huge losses due to the frequent burning of meters. There are 24 lakh farmers who badly require power to save their rabi crop. Mostly, paddy crops sown over 7.15 acres.

Speaker Sir, there are voltage fluctuations. I would like to read a news item that appeared in The Hindu, dated 1-2-2006. In the Collectors' Conference, the Hon'ble Chief Minister has said that we have no intentions to stop the benefit on one pretext or the other to the farmers. The farmer himself should realize the responsibility. In fact, these devices, that means the capacitors would benefit immensely by storing better sucking effect with minimum use of power. There would be quality of power supply that would end in low voltage and burning of pump sets.

The Statement says that the Government is admitting that there is low voltage and burning of pump sets also. Sir, the Government have estimated the demand from farm sector to be 5 MU during January-March this year. The Minister says, TRANSCO will purchase 300 Megawatts power from other States for six hours every day during March to tide over the shortage. I would like to know from the Hon'ble Minister that after this purchase, will it be sufficient or again you are going to have a shortfall? Will this be enough or again we will have to purchase? If there is a need for more purchase, is there any possibility? Is the Government working out on those possibilities of producing more power?

Speaker Sir, when the TDP was in power, the Congress used to demand 12 hours power supply for farm sector. The Congress Members have created ruckus in this august House on several occasions in the previous Assembly contending that the farmers were not getting assured power supply of 9 hours. Even now, the situation remains the same. The only change is that the TDP and the Congress Parties have switched their rolls.

Speaker Sir, on behalf of our party, we demand that the Government ensures power supply to farm sector to save the rabi crop. At the same time, we demand that the power supply for other sectors such as domestic, commercial and industrial consumer should also be maintained without any scheduled or unscheduled power cuts. Public exams for X Class, Junior and Senior Intermediate as well as annual exams in the schools are slated for next month. It is the duty of the Government to ensure power supply for domestic consumers so that students are able to concentrate on their studies and they do not suffer on account of any power cut. Speaker Sir, a news item has appeared in today's news paper that there would be two hours power cut in the twin cities of Hyderabad and Secunderabad. We would like to know as to whether it is true.

Also Sir, the cut off date for fixing of capacitors is 31st March. In one Statement that appeared in a news paper dated 2nd February, Smt. Rachel Chatterjee has given a Statement. I would just like to quote two or three lines. "While 22 lakh capacitors were to be installed, 2.1 lakh have been installed so far. Out of 22 lakh, only two lakh have been installed. 20 lakhs has to be installed. Can they be

completed in just 1 ½ month's time ? Practically, it is not possible. I request that additional time should be given.

Lastly, the most important clarification which I want to know from the Hon'ble Minister is that it appeared in one of the newspapers. I do not know as to whether it is right or wrong. But the Government needs to answer this. The news item appeared in the newspaper "The Hindu, dated 4-2-2006 stating that the power situation in the State will worsen by March. It also said, sources said that the shortage could have been avoided but for the Government's insistence on maintaining storage of 854 ft. in Srisailam with a view to provide water to 4 lakh hectates of rabi crop in Rayalaseema region. For the first time, it has happened. It is permitted to release only 4,000 cusecs of water a day against the plea of APTANSCO officials about the discharge of 16,000 cusecs for the power generation. This should be clarified. Is this right that when we are facing losses, what the Government is doing for the power to be adequate to be supplied to farmers and also for the domestic sectors. The Minister should also clarify when he rose about the power cut to be imposed in the twin cities. Thank you very much for giving me this opportunity.
ఉ.1.10

•శ్రీ పి . శశిధర రెడ్డి ః స్పీకర్ సర్, మానవ మనుగడకు గాలి, నీరు, భోజనం తరువాత నాలుగవ స్థానం ఆక్రమించుకుంటున్నది విద్యుత్తు . ఈ ప్రభుత్వం పూర్తిగా రైతు సంక్షేమ ప్రభుత్వం . దాని దృష్ట్యా ఉచిత కరంటు ఇస్తూ బకాయిలు మాఫీచేస్తూ, దాదాపు రు 3442 లు ఖర్చు చేయడం చాలా హర్షనీయమైన విషయం . అయితే రబీ సీజన్‌కు సంబంధించి ఒక సూచన చేస్తున్నాను . ఏప్రిల్ చివరి వరకు 7 గంటలు నిరంతరాయంగా కరంటు ఇచ్చేది మరొక రెండు గంటలు ఎక్కువ పెంచాలని మీద్వారా పవర్ మంత్రిగానికి కోరుతున్నాను . ముఖ్యంగా ఈ పవర్ చాలా పవర్‌ఫుల్, Power is more powerful than power. Power dethrown them from power because they have not handled power better. Therefore, they have lost their power. మీ ద్వారా ముఖ్యమంత్రిగానిరి కోరేది ఏమిటంటే, Please release more power to Power Minister to give nine hours' power. ముఖ్యంగా ఈ ట్రాన్స్‌పార్మర్లు కూడా బాగా ఓవర్‌లోడ్ అయినందున కాలిపోతున్నాయి . ఈ విషయంలో నిజంగా కాలిపోతున్నాయో, లేక రాజకీయం చేయడం కొరకు కాలిపోతున్నాయో అన విషయంలో మంత్రిగారు సమగ్రమైన ఆలోచన చేస్తూ, సబ్ స్టేషన్ల వారీ, మండలాల వారీ కమిటీలు వేయాలి . ఇందులో ప్రధానంగా ఎం . ఆర్ . వో, ఎం . డి . వో, స్థానికంగా ఉన్న జడ్ . పి . టి. సి తో పాటు M.P.P. రెవ్యూచేసే అధికారం ఆర్‌డివోగారికి ఇవ్వాలి . ముఖ్యంగా రాయలసీమ, తెలంగాణ ప్రాంతాలలోని రైతులం అందరం కరంటుమీద, ముఖ్యంగా బోర్లమీద ఆధారపడ్డాము . మా ప్రాంతంలో అయితే పూర్తిగా కరంటు మీదనే ఆధారపడి వున్నాము కాబట్టి దయచేసి లో వోల్టేజి విషయంలో మూడు నాలుగు వారాలకు ఒకసారి, ముఖ్యంగా జోగిపేట సబ్ డివిజన్లో ప్రతి రెండు మూడు రోజులకు ఒకసారి ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతుంటే, అక్కడ ఉన్న అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు ఉన్నారు . ఎస్ . ఇ గారి దృష్టికి తీసుకుని వెళ్లాము . ప్రధానంగా సూచన చేసేది ఎన్ని సంవత్సరాలయినా మా వద్ద విద్యుత్ జనరేషన్ చేయడంలేదు . దాని విషయంలో ప్రభుత్వం మంత్రిగారు, దీనిని ఉత్పత్తిచేసే విధంగా పవర్ మంత్రిగారు, పవర్ చాలా అవసరం, మా ప్రాంతం వ్యవసాయం పూర్తిగా విద్యుత్ మీద ఆధారపడిన వ్యవసాయం కాబట్టి జనరేషన్ మీద ప్రత్యేక శ్రద్ధ వహించాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను .

ముఖ్యంగా ఈ వ్యవసాయానికి కాకుండా డొమెస్టిక్‌కు సంబంధించిన పవర్ కట్ ఫిబ్రవరి, మార్చి నెలల్లో విద్యార్థులకు పరీక్షలు ఉంటాయి . అన్ని ప్రాంతాలలో కనీసం రాత్రిపూట కరంటు కట్ కాకుండా అందేవిధంగా మంత్రిగారిని కోరుతూ నాకిచ్చిన అవకాశానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను .

---

• An asterisk before the name indicates confirmation by the Member

*శ్రీ ఎన్ . కిరణ్‌కుమార్ రెడ్డి ః అధ్యక్షా, వ్యవసాయ పంపుసెట్లు 24 లక్షల 4 వేల 70 ఉన్నాయి . వాటిలో ప్రభుత్వం 94 .58 శాతం ఉచితంగా ఇస్తుంది . 22 లక్షల 74 వేలు ఉచితంగా పంపుసెట్లకు చార్జీలు లేకుండా ఇస్తుంది . వాటిలో ఒకసారి రీజియన్ వైజ్ తెలంగాణా రీజియన్‌లో 14 లక్షల 18 వేల 772 పంపుసెట్లు, ఆంధ్ర రీజీయన్‌లో 4 లక్షల 54 వేల 944 పంపుసెట్లు , రాయలసీమ రీజియన్లో 5 లక్షల 30 వేల 354 అంటే దాదాపు 94, 944 ఉన్నాయి . అగ్రికల్చర్ గ్రాస్ సబ్సిడీ 2004-05 లో రు.. 2024 కోట్లు ఇస్తే ఈ సంవత్సరానికి అంటే 2005-06 లో రు . 2062 కోట్లు గ్రాస్ సబ్సిడీ తో కలిసి ఇచ్చారు . తెలంగాణా ప్రాంతానికి దాదాపు రు . 1235 కోట్లు కేవలం తెలంగాణా రైతాంగానికి ఉచితంగా కరంటుకు ఇస్తున్నారు . 59 శాతం రాష్ట్రంలో ఉన్న మోటార్లకు తెలంగాణా ప్రాంతంలో వున్నాయి . వాటికి ఉచితంగా , దానితోపాటు రెండు ముఖ్యమైన విషయాలు ఉన్నాయి . వర్షాలు బాగా వచ్చినా, ఫిబ్రవరి నుండి ఏప్రిల్ వరకు ఖచ్చితంగా వ్యవసాయానికి నీరు ఎక్కువ అవసరం ఉంటుంది . 7 గంటలు ఇచ్చినా పొలాలు ఎండిపోయే పరిస్థితి ఉంది . అందువలన సబ్ స్టేషన్లలో మీటింగులు పెట్టి పెంచడానికి అవకాశం ఉందా ? ఏ విధంగా చేస్తారు ? ఎవరికి ఈ సమాచారం ఇవ్వాలి . రెండవది ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతున్నాయి . రొటేషన్ క్రింద సబ్ స్టేషన్లలో పెడుతున్న వాటిని ఎక్కువ చేయాలి . ప్రభుత్వం 48 గంటలలో ట్రావన్స్‌ఫార్మర్ కాలిన దానిని మారుస్తారని చేసిన దానిని రొటేషన్‌లో పెట్టాల్సిన అవసరం ఉంది . దీనితోపాటు ఒక సమాచారం సుబ్బారాయుడు గారు మాట్లాడుతూ, ఉచితంగా 24 లక్షల పంపుసెట్లకు కరంటు ఇస్తామని మేము అంటే , ఉచితంగా కరంటు ఇచ్చినపుడు కరంటు తీగలమీద చాకలివారు గుడ్డలు ఆరవేసుకోడానికి పనికివస్తుంది అని ఆ రోజు ముఖ్యమంత్రిగారు, ఇప్పుడు ఉన్న అపోజిషన్ లీడర్ చెప్పారు . అటువంటి దానిని 21 మాసాలు చాలా విజయవంతంగా ఉచితంగా కరంటు ఇచ్చినదానికి ప్రభుత్వానికి అభినందనలు తెలియజేయాలి . ఒకవైపు అభినందనలు తెలియజేస్తూ, మరొకవైపు రెండు మాసాలు ఖచ్చితంగా శ్రద్ధ పెట్టాలి . రైతులను కాపాడే ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం ఖచ్చితంగా శ్రద్ధ పెట్టి రెండుమాసాలు కాపాడాలని కోరుతున్నాను .

శ్రీ జి . కిషన్ రెడ్డి ః అధ్యక్షా, చాలా వివరంగా మంత్రిగారు సమాధానం ఇచ్చారు . అందులో వివరాలు ఇచ్చారు . ఇందులో అనేక మంది రైతులు, రైతాంగం కోరుకున్న విషయాలపై ప్రభుత్వం మొండిగా వ్యతిరేకిస్తున్నట్లు కనిపిస్తుంది . ఈ కెపాసిటర్స్ విషయంలో ఫుట్‌వాల్స్ విషయంలో గానీ ఈ రోజు చాలా మొండిగా వ్యవహరించింది . ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరేది ఒకటే . ఈ కెపాసిటర్స్ పెంచడం ద్వారా విద్యుత్ ఆదా అవుతుందని ప్రభుత్వం చెబుతున్నది . ఆదా అవుతున్న దానిని లెక్కించుకుని ప్రభుత్వం ఖచ్చితంగా దానిని రైతాంగానికి కెపాసిటర్స్ ఏర్పాటుచేసి అందించాల్సిన అవసరం ఉంది . దీనికి రెండవ ఆలోచన చేయకూడదు, రైతులను ఇబ్బంది పెట్టకూడదు .

మ.1.20

ఆ కారణంగా కరీంనగర్ జిల్లా సిరిసిల్లలో రైతులు కెపాసిటర్లు పెట్టుకుంటే అవి కాలిపోయాయి. ఈ విధంగా ఇప్పటికే కరెంట్ మోటార్లు కాలిపోతుంటే, ఆ మోటార్లను రిపేర్ చేసుకోలేని పరిస్థితులలో రైతాంగం ఇబ్బందులు పడుతూ వుంటే, ఇప్పుడు కెపాసిటర్లు పెట్టుకోండి, ఆ కెపాసిటర్లు నెలకో, 2 నెలలకో కాలిపోతే, వాటిని మీరే, మీ ఖర్చుతో రిపేర్ చేయించుకోమని ప్రభుత్వం చెప్పడమంటే, రైతాంగం మీద అదనపు భారం పడుతుందని ప్రభుత్వానికి మీ ద్వారా తెలియజేస్తున్నాను. ప్రభుత్వానికి మిగులు విద్యుత్ వుంది కాబట్టి, కెపాసిటర్లు పెట్టడం వల్ల ప్రభుత్వానికి విద్యుత్ ఆదా అవుతుంది కాబట్టి కెపాసిటర్ల ఖర్చును ప్రభుత్వమే భరించాలని కోరుతున్నాను.

అదే విధంగా మంత్రిగారు మరొక విషయం గురించి చెప్పారు. వరి ఖచ్చితంగా వేసుకోవలసిన అవసరం వుంది. రబీ సీజన్‌లో ఖచ్చితంగా పెట్టుకోవలసిన అవసరం వుందని చెప్పడం జరిగింది. గత సీజన్‌లో రైతులు వేసుకున్న వరి పంటకు మాత్రమే

* An asterisk before the name indicates confirmation by the Member

గిట్టుబాటు ధర లభించింది. మిగతా పంటలకు గిట్టుబాటు ధరలు లభించని కారణంగా రైతులు తమ పంటలను మార్కెట్ యార్డులలో కాల్చుకున్న పరిస్థితి వుంది. గిట్టుబాటు ధరలు లేక రైతాంగం నష్టపోయిన పరిస్థితి వుంది. వరికి మాత్రమే గత సంవత్సరం గిట్టుబాటు ధర లభించింది. దేనికైతే గిట్టుబాటు ధర లభిస్తుందో, ఆ పంట వేసుకోకుండా వాణిజ్య పంటలు వేసుకోమని వారిని బలవంతం చేయడం మంచిది కాదని ప్రభుత్వం ఆలోచన చేయాలి. వరి పంటలు వేసుకోకూడదని చెప్పే బదులు ముందుగా ఏ ఏ పంటలు వేసుకుంటే తక్కువ ఖర్చవుతుంది, తక్కువ నీరు వినియోగమవుతుంది, రైతులకు లాభదాయకంగా వుంటుందనేది ప్రభుత్వం ముందుగా ఆలోచన చేసి నిర్ణయం తీసుకోవాలి కాని, ముందుగానే నియమాలు పెట్టినందువల్ల రైతాంగం నష్టపోతారనే విషయాన్ని ప్రభుత్వం గుర్తించాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఈ సంవత్సరం ఏ విధంగా ఆలోచన చేస్తున్నారో, వచ్చే సంవత్సరం కమర్షియల్ క్రాప్స్‌కు గిట్టుబాటు ధర కల్పించే విషయంలో ప్రభుత్వం ఏ విధంగా ఆలోచన చేస్తున్నదో తెలియజేయాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

విద్యుత్ విషయంలో ఎన్.టి.పి.సి. నుంచి కాని, ఇతర రాష్ట్రాల నుంచి కాని విద్యుత్‌ను అవసరమైతే కొనుగోలు చేసి రైతాంగానికి కావలసిన స్థాయిలో అందజేయాలి కాని, రైతులకు 3 గంటల పాటు ఇస్తాము, 4 గంటల పాటు ఇస్తాము, రాత్రిపూట ఇస్తాము, ఉదయం పూట మాత్రమే ఇస్తామని వేధింపులకు గురి చేయడం సబబు కాదని ప్రభుత్వానికి తమరి ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

గ్రామీణ ప్రాంతాలలో ట్రాన్స్‌ఫార్మర్లకు అసలు మెయిన్టెనెన్స్ అసలు లేదు. రైతులకు తమ ట్రాన్స్‌ఫార్మర్ ఎప్పుడు ట్రిప్ అయిపోతుందో తెలియదు. గ్రామీణ ప్రాంతాలలో ట్రాన్స్‌ఫార్మర్ల మీద నియంత్రణ లేక రైతులు చాలా నష్టపోతున్నారు. ఎలక్ట్రిసిటీ అధికారులు బిల్స్ కలెక్షనప్పుడు మాత్రమే వస్తున్నారు తప్ప మిగతా సందర్భాలలో రైతులే సబ్ స్టేషన్లకు వెళ్లాల్సి వస్తోంది. విద్యుత్ సిబ్బంది ట్రాన్స్‌ఫార్మర్ల మెయిన్టెనెన్స్ గురించి గ్రామీణ ప్రాంతాలకు వెళ్లే పరిస్థితి లేదు.

అట్లాగే, అనేక ప్రాంతాలలో రక్షిత మంచి నీటి పథకాలకు 3 ఫేజ్ కరెంట్ వాడుతున్నారు. ఇప్పుడు అర్ధ రాత్రి సమయాలలో కరెంట్ ఇవ్వడంతో, గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు మంచి నీటిని అర్ధరాత్రి సమయాలలోనే పట్టుకోవలసిన పరిస్థితి వస్తోంది కాబట్టి గ్రామీణ ప్రాంతాలలో పగటి సమయాలలో మాత్రమే విద్యుత్‌ను ఇచ్చే ఆలోచన చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అట్లాగే గ్రామీణ ప్రాంతాలలో మొక్క జొన్న, పొగాకు వంటి పంటలకు నీరు వస్తున్నపుడే సమాంతరంగా వ్యవసాయ కార్మికులు పని చేయవలసిన అవసరం ఏర్పడుతోంది కాబట్టి అర్ధరాత్రి సమయాలలో మీరు విద్యుత్ ఇస్తున్నందువల్ల వారు తమ పొలాలలో అర్ధరాత్రి సమయాలలో, చీకట్లో పని చేయవలసి వస్తున్నందువల్ల కూడా గ్రామీణ ప్రాంతాలలో పగటి సమయాలలో 9 గంటల పాటు నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని ప్రభుత్వానికి తమరి ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

ఫలానా పంట తప్పనిసరిగా వేయాలనే నియమాన్ని తీసివేయాలని, కెపాసిటర్లను ప్రభుత్వ ఖర్చుతో ప్రభుత్వమే ఏర్పాటు చేయాలని, గ్రామీణ ప్రాంతాలలో పగటిపూట విద్యుత్ సరఫరాను 9 గంటల పాటు నిరాటంకంగా చేయాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతూ నేను సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జె.రత్నాకర రావు (బుగ్గారం)ః అధ్యక్షా, కరెంటు గురించి చాలా మంది గౌరవ సభ్యులు చర్చించారు. ఈ మధ్య కొంత కరెంటు కొరత ఏర్పడ్డ విషయం వాస్తవం. వాస్తవంగా వున్న పరిస్థితులు ఇక్కడున్న అధికారులకు కూడా తెలియకపోవచ్చు. మా కరీంనగర్ జిల్లాలో కరెంట్ మోటార్లు గత సంవత్సరం కన్నా ఇప్పుడు 40 శాతం పెరిగాయి. గతంలో కరువు వచ్చినపుడు మా

ప్రాంతంలో ప్రొక్లైయినర్లతో బావులను త్రవ్వి మోటార్లు ఏర్పాటు చేసుకున్నారు. ఇష్టం వచ్చినట్లుగా మోటార్లు ఏర్పాటు చేసుకుని, విద్యుత్ కనెక్షన్లు తీసుకోవడం వల్ల ట్రాన్స్‌ఫార్మర్ల మీద లోడ్ ఎక్కువై కాలిపోవడం జరుగుతోంది. మా ప్రాంతంలో బావులు వున్నాయి. అక్కడ కంటిన్యువస్‌గా 7 గంటల పాటు నీరు రాదు కాబట్టి ఉదయం 4 గంటలు, సాయంత్రం 3 గంటలు కరెంటు ఇచ్చినా సరిపోతుంది. మా దగ్గర గ్రామాలలో వున్న మగవారు చాలా మంది ఉపాధి కోసం దుబాయ్ వెళ్లిపోయారు, మిగిలిన వారు ఎక్కువగా పసుపు వంటి వాణిజ్య పంటలను వేసుకుంటున్నారు కాబట్టి వారికి 7 గంటల పాటు విద్యుత్ సరఫరా చేసినట్లయితే సరిపోతుంది. మా దగ్గర ట్రాన్స్‌ఫార్మర్లకు కొరత లేదు. చాలా వున్నాయి. గతంలో కూడా శాసన సభలో ఈ విషయం గురించి మాట్లాడాను. ఏ గ్రామానికి వెళ్లినా ట్రాన్స్‌ఫార్మర్లు ఎక్కువగా కనిపిస్తాయి. అయితే దుర్వినియోగం విపరీతంగా జరుగుతోంది. ఎవరూ పట్టించుకున్న పాపాన పోవడం లేదు. అక్కడ రైతాంగం చాలా బాధ పడుతున్న విషయం వాస్తవం. కాబట్టి రాబోయే కాలంలో మెరుగైన విద్యుత్ సరఫరాను చేసి, అక్కడ పంటలను ఎండిపోకుండా కాపాడి, రైతాంగాన్ని ఆదుకోవాలని కోరుతున్నాను.

శ్రీ చిట్టూరి రవీంద్ర (బూరుగుపూడి) : అధ్యక్షా, మంత్రిగారి స్టేట్‌మెంట్‌లో ఎత్తిపోతల పథకాలకు 16 గంటల పాటు విద్యుత్ సరఫరా చేస్తామని చెప్పినందుకు ముందుగా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. తెలంగాణా ప్రాంత వాసులు బోర్ బావుల మీద ఆధారపడినట్లుగానే మా బూరుగుపూడి నియోజక వర్గంలో ప్రజలు ఎత్తిపోతల పథకాల మీద, బోర్ మోటార్ల మీద ఆధారపడి వ్యవసాయం చేస్తున్నారు. ఎత్తిపోతల పథకాలకు ఉచిత విద్యుత్‌ను ఇస్తామని ప్రభుత్వం ఎప్పుడూ అననప్పటికీ, ఇది రైతుల రాజ్యం, రైతులకు కావలసిన సహాయ సహకారాలను ఎప్పుడూ అందిస్తామని చెప్పి ప్రప్రథమంగా ఎత్తి పోతల పథకాలకు 16 గంటల పాటు విద్యుత్‌ను ఇచ్చిన ఘనత మన ముఖ్యమంత్రి డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డిగారి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కింది.

అదే సందర్భంలో ఒక మాటను మనవి చేయదలచాను. గతంలో ఎత్తిపోతల పథకానికి 9 గంటల పాటు విద్యుత్‌ను ఇస్తున్నప్పటికీ సరిపోవడం లేదు, 12 గంటల పాటు కావాలని అఖిల పక్షంగా రైతులందరూ కలిసి గత ప్రభుత్వాన్ని కోరినపుడు 12 గంటల పాటు కరెంట్ ఇవ్వకపోగా, వున్న 12 గంటలూ కూడా ఇవ్వకుండా, దానిని 7 గంటలకు కుదించిన ఘనత గత ప్రభుత్వానికే దక్కింది. ఇప్పుడు 16 గంటల పాటు ఎత్తిపోతల పథకాలకు ఇస్తామని అంటున్నారు. అన్ని ఎత్తిపోతల పథకాలకూ ఇవ్వాలని కోరుతున్నాను.

ఇంకొక టెక్నికల్ పాయింట్ ఏమిటంటే, ట్రాన్స్‌ఫార్మర్ల దగ్గర కెపాసిటర్లు పెట్టాలని నాకంటే ముందర మాట్లాడిన సభ్యులు కొందరు చెప్పారు. ట్రాన్స్‌ఫార్మర్ల దగ్గర కెపాసిటర్లను ఏ విధంగా ఏర్పాటు చేస్తారో అసలు ఆలోచించారా ? కెపాసిటర్లను ఎక్కడైతే స్టార్టర్లు వుంటాయో అక్కడ పెట్టాలి తప్ప ఇంకొక చోట పెట్ట కూడదు.
మ.1.30

ఈ కెపాసిటర్స్ పెట్టడం వల్ల వారి బోరు బావుల మోటార్స్ ఫెయిల్ కాకుండా షార్ట్‌సర్క్యూట్ కాకుండా ఉంటాయి. వారి కోసమే ఈ కెపాసిటర్స్‌ని పెట్టాలంటున్నారు. వాటి వల్ల రైతులకు ఉచితంగా విద్యుత్ వస్తున్నప్పుడు ఏ విధమైన ఇబ్బందీ ఉండదు. కెపాసిటర్స్ చాలా తక్కువ ఖరీదు ఉంటాయి. దాని వల్ల లోడ్ ఫ్లక్చుయేషన్స్ లేకుండా వారి మోటార్స్‌కి ఉచితంగా పవర్ రావడానికి వీలుంటుంది. కెపాసిటర్స్ పెట్టాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం మంచిదని తెలియచేస్తున్నాను. చివరగా, ఇప్పుడు ఇస్తున్న విద్యుత్‌ని రెండు షిఫ్ట్‌లలో ఇస్తున్నారు.

'ఎ' షిఫ్ట్, 'బి' షిఫ్ట్ ఇచ్చినప్పుడు కంటిన్యూగా 'ఎ' షిఫ్ట్‌లో మాత్రమే పవర్ ఇస్తున్నారు. 'బి' షిఫ్ట్‌లో గ్యాప్ ఇస్తున్నారు. మధ్య రాత్రి ఇవ్వడం లేదు. అందువల్ల పాముకాట్లకు వారు గురయ్యే ప్రమాదం ఉంది. దానికి దడిసి పొలాలలో వెళ్లడానికి రైతులు ఇబ్బందిపడుతున్నారు. తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరేదేమంటే, 'ఎ' షిఫ్ట్‌లో ఇచ్చినప్పుడు ఉదయం 4 గంటల నుండి ఉ. 11 గంటల వరకూ, 'బి' షిఫ్ట్‌లో ఉ.11 గంటల నుండి సా.6 గంటల వరకూ ఇస్తే, పవర్ కంటిన్యూగా ఉన్నట్లు ఉంటుంది. ప్రతీ మండల స్థాయిలో కమిటీలను ఏర్పాటు చేసి అక్కడుండే పరిస్థితులనుబట్టి ఇందాకే రత్నాకరరావుగారు మాట్లాడినట్లుగా బావి నీరుకి కంటిన్యూగా పవర్ ఇచ్చినా ఉపయోగం లేదన్నారు. ఎక్కడయితే, ఏ విధంగా కావాలో ఆ విధంగా డిస్‌క్రిషన్‌ని బట్టి అక్కడున్న వారికి ఇస్తే, కంటిన్యూగా కావాలంటే కంటిన్యూగా ఇవ్వడం లేకుంటే ఇంటరప్షన్ కావాలంటే ఇంటరప్షన్ తీసుకోవడానికి వీలుగా ఉంటుంది. కాబట్టి మండల స్థాయిలో ఆ విధంగా కమిటీలు వేయాలని తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

విద్యార్థులకు ఇది పరీక్షల సమయం. పవర్ కట్ వల్ల ఉదయమే చదువుకుందామనుకుంటే పవర్ లేదని వారంటున్నారు. ఆ ఇంటరప్షన్ కూడా లేకుండా చూడాలని మంత్రిగారిని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

•శ్రీ మందాడి సత్యనారాయణ రెడ్డి (హన్మకొండ) : ఇప్పుడు కరెంటుకి సంబంధించి మంత్రిగారు ఇచ్చిన స్టేట్‌మెంట్‌కి సంబంధించి రెండు మూడు సూచనలు ఇవ్వదలచాను. అందులో కోతకు వచ్చిన పంటలను అన్ని విధాలా రక్షించబడడం జరుగుతుందని ప్రభుత్వం ఆదేశించింది. ఒకవైపు ఆదేశాలు ఇచ్చారు. పంటలనేవి ఒక్కో చోట ఒక్కో దశలో ఉన్నాయి. కొన్ని చోట్ల చేను ఈని పాలు పోసుకునే దశలో ఉన్నాయి. రాష్ట్రంలో నాలుగు ప్రాంతాల్లో ఒకటేసారి పంటలు వేయరు. కాబట్టి రాష్ట్రంలో ఈనాడు ఉన్న స్టాండింగ్ క్రాప్స్‌కి అన్నింటినీ కాపాడతామని హామీ ఇవ్వాలని కోరుతున్నాను. రెండవ పంట కరెంటు మోటార్ క్రింద వ్యవసాయం చేస్తున్న రైతు రాయలసీమలో ఉన్నా, ఉత్తరాంధ్రలో ఉన్నా, తెలంగాణాలో ఉన్నా వాడు దిక్కుమాలిన రైతు. వాడికి ఇంత కాలం ఏ నదీ జలాలో, కాలువ నీరో రాలేదు కాబట్టి వారు కరెంటు మీద విధి లేని పరిస్థితిలో ఆధారపడ్డారు. ఈ రైతాంగాన్ని కాపాడడం కోసం ఈ కరెంటుని ఉచితంగా ఇచ్చారు. సంతోషం. ఇప్పుడు ఇచ్చే సమయం సరిపోవడం లేదు. ఇందులో 16 గంటలకు ఎత్తిపోతల పథకాలకు ఇస్తామని వ్రాశారు. చాలా సంతోషం. ఇవ్వవద్దని అనడం లేదు. ఎత్తిపోతల పథకాలు లేని చోట్ల ఇప్పుడున్న పరిస్థతిలో వరినాట్లు పెట్టుకున్న ప్రారంభంలో ఆరు, ఏడు గంటలు ఇచ్చినా సరిపోయిందికానీ, ఇప్పుడు ఎండలు ఉన్నాయి. నీరు అవసరం కాబట్టి ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రభుత్వం 9 గంటలు ఇవ్వడానికి సిద్ధంగా ఉండాలి.

అవసరమయితే వ్యవసాయేతర సర్వీసులను తగ్గించి వారికి తగ్గించి కోత విధించి వ్యవసాయానికి 9 గంటలు ఇవ్వాలి. నీరు లేనప్పుడు పంటలు ఉండవు. లేనట్లయితే పంటలు ఎండిపోతాయి. 9 గంటలూ ఇవ్వాలి. ఒక వారం 7 గంటలు, ఒక వారంలో 4 గంటలు పగలు, 3 గంటలు రాత్రి కరెంటు ఇస్తున్నారు. ముఖ్యమంత్రిగారు సభలో ఉన్నారు. ఇప్పుడే ఒక నిర్ణయం తీసుకొని కనీసం 6 గంటలు రైతులందరికి డే టైమ్‌లో ఇచ్చి, షిఫ్ట్ వారీగా ఉదయం 6 గంటల వరకు , సాయంత్రం 6 గంటల వరకూ రెండు షిఫ్ట్‌ల చొప్పున ఫీడర్స్ మార్చి ఇస్తే రైతులకు ఉపయోగపడుతుంది.

రాత్రి పూట కొంత వరి పొలాలకు నీరు పారుతాయని వారంటున్నారు. ప్రాజెక్ట్ కాలువల క్రింద ఉండే పొలాలకు నీరు మళ్లించినట్లయితే, మొదట మడికి నీరు పెడితే. తెల్లవారే సరికి క్రిందమడికి ప పోతుంది . ఇప్పుడు కరెంటు మోటార్‌తో నడిచే నీరు కాబ ట్టి ఒక మడికి పారాక ఇంకొక మడికి రైతు కాలువ మార్చుకునే పరిస్థితి ఏర్పడింది. రాత్రిపూట పాములు, తేళ్లు, జర్రులు ఉంటాయి. కూబింగ్ అవుతూ ఉంటుంది, నక్సలైట్లు అనుకొని రైతులను పోలీసువారు కొడుతున్నారు. మా వరంగల్ జిల్లాలో అదే విధంగా జరిగింది. కాబట్టి రాత్రి పూట కన్నా ఉదయం సమయంలో 6 గంటలు వంతుల వారీగా ఇచ్చి, రాత్రి పూట 3 గంటలు ఇస్తే బాగుంటుందని తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

---

• An asterisk before the name indicates confirmation by the Member

ఈ సందర్భంగా కిరణ్‌కుమార్ రెడ్డిగారికి ధన్యవాదాలు తెలియచేసుకుంటున్నాను. ఎందుకంటే, ఉచితంగా కరెంటు ఇచ్చినందువల్ల తెలంగాణా రైతులకు ఎక్కువ లాభంఅనీ, షుమారు రు.1,000 కోట్ల లాభంఅని వారు చెప్పారు. అందుకుగాను వారికి ధన్యవాదాలు తెలియచేసుకుంటున్నాను. కరెంటు సబ్సిడీలు అడుక్కోవలసిన దౌర్భాగ్య స్థితికి నెట్టింది ఎవరని అడుగుతున్నాను? మాకు నీరు ఇస్తే ఏమి? ప్రాజెక్టులు తెలంగాణాలో వస్తే, మేము బలిసి బావులు, బోర్లు త్రవ్వుకుంటామా? నేను ఈ ప్రభుత్వాన్ని అనడం లేదు. ఆ ప్రభుత్వమని కాదు. 50 సంవత్సరాల నుండి అంతే. తెలంగాణాకి కరెంటు ఉచితంగా ఇవ్వడం వల్ల ఎంతో లాభం అవుతుందని అన్నారు. కృష్ణా, గోదావరి జలాలలో మా వాటా ఎంతఅనేది చెప్పలేదు. ఆ రోజు కడియం శ్రీహరిగారు, చంద్రబాబునాయుడుగారు, ఇప్పుడు వీరు చెప్పలేదు. దయచేసి మా వాటా ఎంతనేది చెప్పాలని కోరుతున్నాను. మాకు ప్రాజెక్ట్ వస్తే ఈ కరెంటు దౌర్భాగ్యం పోయేది. సబ్సిడీ ఎక్కువ ఇచ్చినా సంతోషం లేదు. కాబట్టి మాకు సత్వరమే ప్రాజెక్ట్ కావాలని కోరుతున్నాను.

శ్రీ ఇ. దయాకరరావు (వర్థన్నపేట): అధ్యక్షా, ఇప్పటికయినా నాకు అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియచేసుకుంటున్నాను. పాదయాత్రల ద్వారా చాలా విషయాలు తెలిసాయి. ముఖ్యమంత్రి, విద్యుత్ శాఖామాత్యులు ఇక్కడ ఉన్నందుకు చాలా సంతోషం. దయచేసి వారిని ప్రిస్టేజ్‌కి పోకుండా ఉండాలని కోరుతున్నాను. రైతులందరూ, వారి సభ్యులు, కొంత పొగిడినా, కొంత విమర్శ కూడా చేశారు. కిరణ్‌కుమార్ రెడ్డిగారు కంటిన్యూగా డప్పు కొడుతూ ఉంటారు. చాలా మంది ప్రజాప్రతినిధులు, అన్ని పార్టీల వారు రైతులు చాలా ఇబ్బందిపడుతున్నారని తమ దృష్టికి తీసుకురావడం జరిగింది. నేను తమ ద్వారా కోరేదేమంటే, గత ప్రభుత్వం 9 గంటలు రబీ, ఖరీఫ్ సీజన్‌లో ఇచ్చిన సంగతి తెలుసు. ఈ రోజు ఎన్నికల మ్యానిఫెస్టోలో ఎన్నికల హామీలో 12 గంటలు కరెంటు ఇస్తామనే మాట ఇచ్చారు. ఆ మాటలను నిలబెట్టుకోకున్నా రైతులను ఏ విధంగా ఆదుకుంటారో దయచేసి గౌరవ మంత్రిగారు చెప్పాలని ఈ సంధర్భంగా కోరుతున్నాను

మ. 1.40

అధ్యక్షా, మేము పాదయాత్ర చేస్తూ మంత్రి షబ్బీర్‌అలీ గారి నియోజకవర్గంకి వెళ్లాము. ఒక ముసలతను వచ్చి 7 గంటలపాటు కూడా విద్యుత్ సరఫరా కావడం లేదని, గతంలో 9 గంటలపాటు విద్యుత్ సరఫరా జరిగిందని అదే మాదిరిగా 9 గంటలపాటు ఇవ్వమని విజ్ఞప్తి చేశారు. కనీసం ఒక గంటైనా పెంచమని మా మంత్రి గార్ని అడిగితే ఆయన ఏమన్నారంటే, ఒక గంట పాటు విద్యుత్ సరఫరా పెంచితే నా పదవి ఊడుతుందని చెప్పినట్లు ఆయన మాతో అన్నారు. ఆ వ్యక్తి మంత్రి గారికి కూడా బాగా తెలుసుట. పార్టీలకు అతీతంగా మీరు రైతులను ఆదుకొనేట్లు చర్యలు తీసుకోండి. దేవుడు కనికరించడం వల్ల వర్షాలు వచ్చి బావులు, చెరువులు, బోర్లు నిండాయి. వర్షాలు రాకముందు మీరు రెచ్చకొట్టారు. మంత్రి రఘువీరారెడ్డి గారైతే 'వరి పంట పెట్టుకొంటే కన్న తల్లి నుండి రక్తం గుంజినట్లే' అని ఉదహరించారు. వరి పంటలు వేసుకోవద్దని రైతులకు చెప్పారు. ముఖ్యమంత్రిగారు బ్యాంకర్స్ సమావేశంలో వాణిజ్య పంటలకు ఒక్క లోన్ కూడా ఇవ్వవద్దని అన్నారు. తెలంగాణా ప్రాంతానికి చెందిన రైతులు ఏమి వేసుకొని బ్రతకాలో చెప్పాలని కోరుతున్నాను. గతంలొ పవర్ లేకపోయినా, సంస్కరణలు చేసి విద్యుత్ రంగాన్ని బాగుచేసి ట్రాన్స్‌ఫారమ్స్ ఇచ్చాము. రెడ్యానాయక్ గారు మీ నియోజకవర్గంలో ఎన్ని ట్రాన్స్‌ఫారంలు, సబ్ స్టేషన్స్ ఇచ్చామో మీరు మర్చేపోయారా. ఈ విషయంలో కాదంటే నేను ఛాలెంజ్ చేస్తున్నాను. వెళ్లి చూసి వద్దాము. మా ప్రభుత్వం అధికారంలో ఉండగా, బయట రాష్ట్రాల నుండి విద్యుత్‌ని కొనుగోలు చేసి 9 గంటల పాటు కరెంటు ఇచ్చి రైతాంగాన్ని ఆదుకొన్నాము. కావాలంటే మీరు హౌస్ అడ్జర్న్ చేయండి. ఇప్పుడే మీ నియోజకవర్గానికి, మంత్రి షబ్బీర్ అలీ గారి నియోజక వర్గానికి వెళ్లి పరిస్థితిని తెలుసుకొందాము.

మీరు కరెంటు బిల్స్‌ని మాఫీ చేస్తామని అన్నారు. దీని వల్ల రూ.250 కోట్లు భారం పడుతోందని చెప్పారు. బాగానే ఉంది. మీరు మరి రెండు గంటలపాటు కోత విధించారు. దీని వల్ల రూ.820 కోట్లు మిగులుతున్నాయి. మీరు రూ.250 కోట్ల భారం

తీసుకొని మాఫీ చేశామని చెప్పి, మరో ప్రక్క నుండి విద్యుత్ కోత విధించి రూ. 500 కోట్ల వరకు దోచుకొంటున్నారు. ఈ విషయమై మంత్రి గారు చెప్పాలి. మీరు మాఫీ చేశామని చెప్పడం అంతా బోగస్ అని తెలియజేస్తున్నాను. బడ్జెటులో ఎలక్ట్రిసిటీకి ఎంత కేటాయించారు. మీరు విద్యుత్ బిల్స్ మాఫీ చేశామని చెప్పి మరి బడ్జెటును ఎందుకు తగ్గించారని అడుగుతున్నాను.

ఒక బల్బ్ ఉంటే విద్యుత్ ఉచితం అని చెప్పారు. మంత్రి గారి నియోజక వర్గం వెళ్లినప్పుడు, రెండు సంవత్సరాల క్రితం నాటి పోస్టర్లను చూశాము. అందులో షబ్బీర్అలీ గారు, రాజీవ్గాంధీ గారు, ఇందిరాగాంధీ గారు, ముఖ్యమంత్రి గారు, కేశవరావు గారి ఫోటోలు ఉన్నాయి. పేదలకు ఒక ప్రక్క మాఫీ చేస్తున్నామని, 12 గంటల పాటు ఉచితంగా కరెంటు ఇస్తామని చెప్పారు. మీరు ఎవరికైనా ఉచితంగా ఇచ్చారా. ప్రతి చోట, ఎస్సి. ఎస్.టి. లకు రూ.250 కోట్లు మాఫీ చేస్తామని చెప్పి, బలవంతంగా బిల్స్ వసూలు చేస్తున్నారు. బిల్ కట్టని వారిపై కేసులు పెడుతున్నారు. పేద వారిపై కేసులు పెట్టి జైళ్లకు పంపిస్తున్నారు. ఈ రోజు దేవుడు కరుణించడం వల్ల కరెంటు ఉత్పత్తి పెరిగింది. సరిపడేంత కరెంటు ఉంది. ఎన్నికల మ్యానిఫెస్టోలో చెప్పినట్లు ఉచితంగా రైతులకు కరెంటు ఇస్తే మీకేమౌతుందని అడుగుతున్నాను. మీరు 9గంటల పాటు కూడా ఇవ్వకుండా, కేవలం 7 గంటలు మాత్రమే ఇస్తున్నారు. 9గంటలపాటు నిరంతరాయంగా కరెంటు ఇచ్చి రైతాంగాన్ని ఆదుకోవాలని కోరుతున్నాను. కిరణ్కుమార్ రెడ్డి గారు 12 గంటలు ఇవ్వాలని కోరుతున్నారు. అంత ఇవ్వలేకపోయినా, కనీసం 9 గంటలైనా ఇవ్వండి.

మా జిల్లాలోని నర్శింగులపేట మండలానికి మంత్రి గారు వచ్చారు. అక్కడ ఒక సబ్ స్టేషన్ని ప్రారంభించారు. ఆ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ, 'మేము కరెంటుని 7 గంటల పాటు ఉచితముగా ఇస్తున్నామంటే, చంద్రబాబునాయుడు గారు అన్నారు '7 గంటలపాటు ఉచితముగా కరెంటు ఇస్తే కరెంటు తీగలపై కరెంటు ఉండదు, బట్టలారేసుకోడానికి తప్ప అవెందుకూ పనికిరావని అన్నారు'. కానీ మేము ఇస్తున్నామని మంత్రి గారు చెప్పారు. వీరు వెళ్లిన తరువాత మూడు రోజులు కరెంటు లేదు. అప్పుడు ఆ కరెంటు తీగలపై అన్ని పార్టీల వారు బట్టలు ఆరేసుకొన్నారు. కావాలంటే మీ జిల్లా కాంగ్రెస్ వారి నుండి సమాచారం తెప్పించుకోండని తెలియజేస్తున్నాను. అన్ని పేపర్స్లో కూడా వచ్చాయి. మీరు ట్రాన్స్ఫారంలు ఇవ్వడం లేదు. ఇచ్చే పరిస్థితుల్లో కూడా లేరు. రత్నాకరరావు గారు మాట్లాడుతూ ట్రాన్స్ఫారంలు ఉన్నాయని అంటున్నారు. ఉంటే సంతోషం. వాటిని ఇవ్వాలంటే ఎంత ఖర్చు అవుతుందో ఆలోచించండి. మా ప్రభుత్వ హయాంలో 24 గంటల్లో ట్రాన్స్ఫారంలు ఇవ్వకపోతే ఎ.ఇ.ని సస్పెండ్ చేసే వారం. ఈ రోజు ట్రాన్స్ఫారంలు కాలిపోతే, పట్టించుకొనే వారే లేరు. ట్రాన్స్ఫారంలను ఇవ్వడం లేదని తెలియజేస్తున్నాను. సబ్ స్టేషన్స్వైజ్ గా మంత్రి గార్ని మీటింగ్ పెట్టుకోమని చెపుతున్నాము. మంత్రి గారు రెవ్యూ చేస్తే తెలుస్తుంది. మరో రెండు మాసాలపాటైనా పంటలు పాడైపోకుండా చూడాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను. మీరు చెప్పినట్లు 12 గంటలపాటు విద్యుత్ సరఫరా చేయమని మేము డిమాండ్ చేయాలి, కానీ కనీసం 9 గంటలపాటైనా విద్యుత్ సరఫరా చేయమని కోరుతున్నాము. కాలిపోయిన ట్రాన్స్ఫారంలను 24 గంటల్లో ఇచ్చేట్లు జిల్లా మంత్రులు రోజు రోజు రెవ్యూ చేసుకొని కార్యక్రమాలు చేయాలని కోరుతున్నాను.

CHAIRMAN: The House is adjourned to meet at 8.30 a.m., tomorrow.

(Then the House was adjourned at 1.49 p.m., to meet at 8.30 a.m., tomorrow, i.e., Friday, the 24th February, 2006)